ఆంధ్రసచిత్రవార
పత్రిక

24-6-66



AR

35 పైసలు

ఆత్మా ఆర్ట్స్


చిలకా గోరింకా

సంగీతం రాజేశ్వరరావు

విఖ్యాత దర్శకుడు ప్రత్యగాత్మ


తెలుగు తెరకు సరికొత్త వెలుగు
కృష్ణంరాజు

చిలుక పచ్చని రెక్కలు విరిగి పోవచ్చు
అందం మాసిపోవచ్చు
అంతమాత్రంలో తనను గోరింక
ప్రేమించడం మానివేస్తుందని
భయపడితే అది ప్రేమా?
ప్రేమ అనుమానాలకు ఆందోళనలకు
భయాలకు అతీతమైనది
అది అవ్యాజమైన అనిర్వచనీయమైన
అనుబంధం




ముచ్చటైన
ఉంగరాల జుత్తు రహస్యం
కాస్టారాల్
మంచి సువాసనగల ఆముదం
ది కలకత్తా కెమికల్ కం. లి.
కలకత్తా-29.
Castorol
CASTOR OIL


AMRUTANJAN
Gripe Mixture
అమృతాంజన్
లిమిటెడ్ వారి
గ్రైప్ మిక్స్చర్
తయారీ :
అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు-4


మా ముఖంలోకి సువాసన ఉట్టిపడుతుంది
మా ముఖంలోకి సువాసన ఉట్టిపడుతుంది
POLSON'S
FRENCH
COFFEE
COFFEE & CHICORY
MIXTURE
అత్యుత్తమ కాఫీకి సువాసన స్వతస్సిద్ధం-
స్వామ్యవాదంకాదు. ఇది సాంప్రదాయక
సువాసనగల కాఫీ అని మీకు తెలుసు.
రుచిమైన సుగుణం గల కాఫీ. ఇది
నిష్కళంకమైన కాఫీకి గొప్పపేరు.
ఒక కప్పు నిష్కళంకమైన కాఫీని తయారు
చేయుటకు కొంచెం వేళ తీసుకోండి-
సాంప్రదాయక విధానంగా-పోల్సన్ విధా
అది లేనిదే గృహం నడవ
ప్రీతయిన బహుమానాలకోసం
బహుమాన కూపన్‌లను కూడబెట్టం.
పోల్సన్ లిమిటెడ్
బొంబాయి ◻ ఆనంద్ ◻ పాట్నా
పోల్సన్స్ కాఫీ
aa/233b/PL.తె.

ఉత్తరాలు

కథలు

తల్లిని ఎండలాంటి విషాద భరితమైన కథనే మీ పత్రికాముఖంగా ఒకనాడు అందజేసిన పి. ఎస్. నారాయణగారు వినోద భరితమైన 'సింహాద్రి టెర్లిన్ షర్టు' లాంటి కథను ఈనాడు అందజేసి వినోదం, విషాదం రెంటినీ పోషింపగల రచయిత అని నిరూపించుకున్నారు భజరంగం, సుబ్బరాజు, సింహాద్రి పాత్రలు చక్కని హాస్యాన్ని ఒనగూర్చాయి.

కస్తూరికూరి యాదగిరిరావు (హైదరాబాదు)

* * *

మన్మథ, కరుణ జీవితాలు ఆవిధంగా బలికావటం చాలా విచారంగావుంది. ప్రసన్న అంత మూర్ఖంగా ప్రవర్తించటం ఏమీ బాగాలేదు. చదువు, సంస్కారంగల యువకుడు చాలా అసహజంగా ప్రవర్తించాడు.

శ్రీమతి లలితా కోటీశ్వరరావు (బాపట్ల)

సి ని మా

అక్కినేని నాగేశ్వరరావుగారు నేను మద్రాసునందు నటించనని ఎప్పుడన్నాను, నాపై ప్రజలలో దుష్ప్రచారములు జరిగినవనియు, వ్యక్తపరచి మరల సమాధానము అడిగారు నిజమే

కాని పత్రికల ప్రతినిధులు ప్రతినటునిదగ్గరకు పోయి వారి ఉద్దేశములను తరచుగా అడుగుచుండుట సమంజసమేకదా? కాని కొన్ని పత్రికలు అక్కినేని నాగేశ్వరరావుగారు మద్రాసునందు తిరిగి నటించడానికి సమ్మతించారనియు, అందువలన మద్రాసునకు ఒకపర్వదినమని గర్వముగా చెప్పకొనవలయునని తెలియజేశాయి నాగేశ్వరరావుగారు పత్రికా ప్రతినిధులకు నేను మద్రాసునందు నటించనని యింతకముందు చెప్పుటచే కాబోలు పత్రికలు నాగేశ్వరరావుగారు తిరిగి మద్రాసులో నటించుచున్నాడని తెలియపరచాయి. ఈకారణము వలన ప్రజలలో దుష్ప్రచారములు కలిగినవని చెప్పుటకు ఏమంత గొప్పకారణం లేదు పత్రికలు నాగేశ్వరరావుగారిపై ఆవిధముగా ప్రకటించునపుడు ఏమయ్యా! నేను ఎందులకు మద్రాసునందు నటించను? నేను తరచుగ అప్పుడప్పుడు మద్రాసునందు నటించుచునే వున్నానుకదా? నేను మద్రాసునందు నటించనని ఎప్పుడు చెప్పినాను? అని నాగేశ్వరరావుగారు పత్రికలవారిని అడుగలేక పోయారు పాపం కాని ప్రజలలో దుష్ప్రచారములు కలిగినపుడు నాగేశ్వరరావుగారు మేల్కొన్నారు. నాగేశ్వరరావుగారి విషయములను ప్రకటించునపుడు నాగేశ్వరరావుగారు ఏమన్నారు? అనవసరముగ పత్రికలవారిని ఎందులకు ఆటంకపరచి అడుగకూడదు? ఇంతవరకు ఎందుకు ఆలస్యం చేశారు? ఈ ప్రశ్నలకు అక్కినేని నాగేశ్వరరావుగారే స్వయముగా విమర్శించి ప్రజలకు తెలుపకోరుచున్నాను ఈవిషయంపై పాఠకులకు కాని యితరులకుకాని విమర్శించుటకు తగినకారణం లేదు.

ఇ. పాలమన్ (జమ్మలమడుగు)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 24–6–'66
పరాభవనామ సం॥ ఆషాఢ మాసం శు॥ షష్ఠి
సంపుటము : 58 సంచిక : 43

స్థాపితము :
1908

*

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

క్రొత్త రేట్ల ననుసరించి 14–1–1966 మొదలు ఆంధ్రసచిత్ర వారపత్రిక చందా వివరాలు.

భారతదేశం

	పోస్టుద్వారా రూ. పై.
సంవత్సర చందా	19.25
6 మాసముల చందా	9.62
3 మాసముల చందా	4.80

ఇతర దేశాలకు
ఓడమీద (Sea Mail)

సంవత్సర చందా	26 00
అర్ధసంవత్సర చందా	13.00

వచ్చే వారమే!

పెద్దకథ

బంధితులు

రచన

ఆదివిష్ణు

మనలో మాట

కొంతకాలంగా ఆంధ్రసచిత్ర వారపత్రికద్వారా పాఠకులకి సినిమా వార్తలు అందిస్తున్న శ్రీ చీపుళ్ల ధర్మారావుగారు (ధర్మాజీ) మే 28 వ తేదీ విశాఖపట్నంలో స్వర్గస్థులయ్యారని వారి తండ్రిగారు శ్రీ చీపుళ్ల అప్పల నరసయ్య పాత్రుడుగారు రాశారని తెలుపటానికి చింతిస్తున్నాము.

*   *   *

'ఆలోచించే యంత్రాలు' వ్యాస శీర్షిక ఈ వారంతో అయిపోతుంది. ఆధునిక ప్రపంచంలో అతి ముఖ్యమయిన మార్పులని తీసుకురాగలిగే ఈ యంత్రాలని గురించి డాక్టర్ నళినీమోహన్‌రావుగారు రాసిన ఈ వ్యాసాలు పాఠకులలో ఒక విధమయిన సంచలనం లేవదీయగలవని ఆశిస్తున్నాము!

*   *   *

పై వారం 'నిరీక్షణ' సీరియల్ అయిపోతుంది. తర్వాత పరీక్షల ఫలితాలు వెలువడే ఈ సమయానికి అనుకూలంగా ఉండే చిన్న శీర్షిక ఒకటి మొదలు పెడ్తాము. వివరాలు పై సంచికలో!

*   *   *

రూపాయి విలువ తగ్గింపు గురించి ఎన్నో వాదవివాదాలు జరుగుతున్నాయి. ఈ విషయానికి సంబంధించిన లేఖనే శ్రీ శ్రీకృష్ణ పంపారు....


విషయానుక్రమణిక

ముఖచిత్రం : 'అగ్గిబరాటా'లో రాజశ్రీ, వాణిశ్రీ.

కథలు :
ఏరు ఎదురుమళ్లింది — 11
పడగనీడ — 28

సీరియల్ కథలు :
ఆమ్రపాలి — 8
ముద్దమందార — 14
నిరీక్షణ — 38

శీర్షికలు, వ్యాసాలు, సినిమా.
ఉత్తరాలు — 4, ఉమెన్ కార్నర్ — 6, న్యూఢిల్లీలేఖ — 7, ఆలోచించే యంత్రాలు — 22, వారఫలం — 36, సినిమా — 54.


రూపాయి విలువ తగ్గింపు వల్ల ఏర్పడ్డ ధరల పెరుగుదలను అరికట్టడానికి భారత ప్రభుత్వ యత్నం
విలువ తగ్గింపు అనంతరం ధరలు
రూపాయి విలువ తగ్గింపు అనంతరం
సామాన్య ప్రజ
ముఖాన్ని దాచుకోడానికి ముసుగు
విలువ తగ్గింపు
దివాలా
ఇద్దరికీ ఒకటే శయ్య
హర్యానా
పంజాబీ సుబా

న్యూఢిల్లీ లేఖ **శ్రీకృష్ణ**

ప్రణాళికలు ప్రజలకోసమా, పార్టీల కోసమా?

“1958 తో తెగింపుకాలానికి వారి అదృష్టం కొద్దీ 1000 కోట్ల రూపాయల పెట్టుబడి బాగా కుదిరింది అసలే, పెట్టుబడి తప్ప ఉత్పత్తి లెక్క చెయ్యని భారతదేశంలోని వర్గాలు కొందరు ‘వెయ్యి కోట్ల ప్రణాళిక’ అనే మాటకి మంచి ప్రచారం చేశారు” అని డా జాన్ లూయిస్ తమ క్వయట్ క్రయిసెస్ ఇన్ ఇండియా’ అనే పుస్తకంలో రాశారు మూడవ పంచవర్ష ప్రణాళిక వల్లనే ఈ దేశంలో ‘క్రయిసెస్’ అంటే క్లిష్ట పరిస్థితి ఏర్పడిందని ఆయన సిద్ధాంతం శ్రీ శాస్త్రి మరణానంతరం ‘తెగింపు వదులు’ మళ్లీ విజృంభిస్తున్నారని చెప్పటానికే పై వాక్యాలు ఉదహరించాను నేటి రాజకీయ రంగంలో ఒకకొత్త సిండికేట్ ఏర్పడింది శ్రీయుతులు అశోకమెహతా, సుబ్రహ్మణ్యం, పీతాంబర పంత్‌లు దీని సభ్యులు ఆర్థికమంత్రి శ్రీ శచీన్ చౌధురి వీరి ధాటికి ఎక్కడ తట్టుకోగలరు? అయినా, ఆయన నిర్మొహమాటంగా ప్లానింగ్ కమిషన్ వారితో ఆర్థిక బలాన్ని మించిన ప్రణాళిక తయారుచేసి అమలులోకి తీసుకు వస్తే మూడవ ప్రణాళికని మించి పోయే ప్రమాద పరిస్థితి ఏర్పడుతుంది చెప్పారు వీరి హెచ్చరిక శ్రీ మెహతా తలకి ఎక్కినట్లు కని పించదు అందుకే ఆయన (శ్రీ మెహతా) ఇప్పుడు శ్రీ సుబ్రహ్మణ్యం ప్రధానమంత్రుల చుట్టూ తిరుగుతున్నారు భారతదేశ ఆర్థిక పరిస్థితి ‘చుట్టు ముట్టబడిన కోట’’ పరిస్థితిలాగ ఉందని ఆయన అన్నారు ఈ పదజాలాన్ని చూసి ఆయన తనకి తనే మురిసిపోతున్నారు ఆర్థిక పరిస్థితిని చుట్టుముట్టింది ప్లానింగ్ కమిషనే అని కొందరు చెబుతున్నారు అభివృద్ధితో బాటు ఆర్థికబలం కూడా ఎక్కువ అవుతుందని శ్రీ మెహతా వాదిస్తారు

ఈ వాదనలు కాక ప్రపంచబ్యాంకుతో మరొక వాదన జరుగుతోంది ‘ఎంత సహాయం ఇస్తా’రని ప్లానింగ్ కమిషన్ అడుగుతోంది ‘మీ ప్రణాళిక పరిమాణాలు ముందు చెప్ప’మని బాంకు ప్రణాళికా సంఘాన్ని అడుగుతోంది

ప్రణాళికలని ఎన్నికలకి అనుగుణంగా ప్రచారం చెయ్యటం అనేది శ్రీ మెహతా నేర్పిన అలవాటు శ్రీ మెహతా ఏ నియోజకవర్గం నుంచి పోటీచేస్తారు? కాని శ్రీమతి గాంధి శ్రీయుతులు శచీన్ చౌధురి, కామరాజు మామూలు రాజకీయ నాయకులు కదా! వారికి ఇందులోని కష్టనష్టాలు తెలియనివి కావు కదా! శ్రీ రాజగోపాలాచారిగారు కొత్తసన్యాసం విధింపుని ఏవిధంగా వాడుకోటానికి ప్రయత్నిస్తారో వారికి తెలియనిది కాదు కదా! అసలు ఆర్థికంగా క్రమశిక్షణని ప్రోత్సహించే కట్టుదిట్టాలు ఈ ప్రభుత్వంవారు ఎప్పుడయినా చేశారా?

ముందుతరాల వారికోసం కష్టాలు భరించవలసిందే నని శ్రీ మెహతా ఆదేశిస్తున్నారు ఈ ఆదేశాన్ని వోటర్లు ఎంతదాకా పాటిస్తారో చూడాలి ప్రస్తుతం కాబినెట్‌లో ఆర్థికమంత్రి పరిస్థితి బాగాలేక పోయినా కాంగ్రెసు హైకమాండ్ వారికి అయిన్ని బలపరిచే బాధ్యత ఉంది శ్రీ అశోకమెహతా నిజానికి కాంగ్రెసు సభ్యుడు కాడు

మనకి లభించే మొత్తంకన్నా ప్రణాళిక మొత్తం రు 3000కోట్లు పెద్దది ఈమూడువేల కోట్లలో రు 1000 కోట్లు విదేశాల నుంచి వస్తుందని అంచనా

ఆర్థికశాఖవారు నాల్గవ ప్రణాళికకు కావలసిన విదేశీద్రవ్య సహాయం 4800 కోట్ల రూపాయలనీ, దిగుమతి సుంకాలవల్ల రు 200 కోట్లు వస్తాయనీ మిగతా 2000 కోట్ల రూపాయలూ అదనపు పన్నుల వల్ల రాబట్టవచ్చుననీ లెక్కవేశారు ఈ 2000 కోట్ల అదనపు పన్నులు వస్తాయా వచ్చినా ఎంత హాని కలిగిస్తాయని నిపుణులు అడుగుతున్నారు

ఆర్థికమంత్రి తమ బాధ్యతని నెరవేర్చుకున్నారు ఆయనని బలపరచటం మన విధి

* * *

ఈ మధ్యనే మాజీ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ బంగారు నియంత్రణ చట్టం దేశాభివృద్ధికి చాలా అవసరం అన్నారు కాని శ్రీ హనుమంతయ్య శ్రీ మొరార్జీదేశాయ్ పై చట్టాన్ని బలపరచటం లేదని చేసిన ప్రకటన గురించి తమ అభిప్రాయం ఏమిటో శ్రీ దేశాయ్ చెప్పలేదు పై ప్రకటన శ్రీ హనుమంతయ్య లోక్‌సభలో, ఏప్రిల్‌లో చేశారు ఆతర్వాత బొంబాయి శాసనసభలో ఈ విషయాన్ని చర్చించారు రెండుచోట్లా శ్రీ దేశాయ్ హాజరు అయ్యారు తమ అభిప్రాయం ఏమిటో ఆయన స్పష్టంగా చెప్పి ఉండవచ్చు ఇప్పుడు తమ అనుచరులలో ఒకాయన చెప్పినదానిని ఖండించి ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నడుచుకుంటున్నారు

రాజ్యాంగంలో హిందీ, మద్యపాన నిషేధ విధానాలు వివరించి ఉన్నాయి కనుక వాటని మార్చరాదని శ్రీ దేశాయ్ అంటారు ఇప్పటికి రాజ్యాంగాన్ని 17 సార్లు సవరించారు బొంబాయి ద్విభాషా రాష్ట్రంగానే ఉండాలని మంత్రివర్గం నిశ్చయించినా రాష్ట్రాన్ని విభజించారు ఇక బంగారు కంట్రోలు చట్టాన్ని మంత్రివర్గం ఆమోదించినంతమాత్రాన దానిని సవరించటానికి వీలులేదా?

* * *

బ్రిటిష్ పవును, అమెరికన్ డాలర్, రష్యన్ రూబిల్‌లకి ఎదురుగా రూపాయి విలువ తగ్గించారు ఢిల్లీ దుకాణదారులు రూపాయి విలువ తగ్గిందని తమ ధరలు పెంచారు

అసలు రూపాయి విలువ తగ్గటం అంటే ఏమిటో ప్రభుత్వంవారు సరిగ్గా చెప్పాలి



‘ఎల్లాటియుద్ధం’, ‘కుటుంబయ్యం దైవముం’ (తమిళం) చిత్రాలలోని నటనకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నుంచి బహుమతి అందుకుంటున్న నటి జమున

సీరియల్: మూలం: రామచంద్రఠాకూర్



4

ఆనతిదూరంలోనే రేణుకభవనంలో చాలా సందడిగా వృద్ధురాలయిన రేణుక యొక్క కోడా రేణుకకు పుట్టిన అభయుని కుమార్తెలు వైశాలిలోని యోధుల మనస్సుల్ని అపహరిస్తున్నారు. నృత్త ఆనందంలో నర్తకురాండ్ర గజ్జెలు మృదంగాల తాళం, కంఠాలనుండి వెలువడే ఆలాపానికి సంబంధించిన ఆరోహణ అవరోహణలతో పాటు యువకుల చేసే 'హాయిహోయి' ''ఆహా'' అనే ధ్వని ఊర్ధ్వగామియై చాలాదూరంవరకు వినిపిస్తోంది.

మహానాముడు తనమహలులో ప్రవేశించాడు. అతని హృదయంలో సంకుల సమరం చెలరేగుతోంది. అర్ధరాత్రి అయినా అతడు తన శయనాగారంలో నడయాడుతూనే ఉన్నాడు. మహానాముడు చిత్తస్థైర్యాన్ని ఎన్నడూ పోగొట్టుకోలేదు. ఎప్పుడూ శాంతవదనంతో ఉండేవాడు. కాని, నేడు అతడు తన పుత్రిక భవిష్యానికి వ్యాకుల పడుతున్నాడు. అతని పుత్రుడు ఆనందుడు ఎదుటే కూర్చుని తనతండ్రి ఉద్విగ్నముఖ ముద్రను తిలకిస్తున్నాడు. అతడు ఉచితరీతిగా చింతిస్తున్నాడు. వైశాలి భావిష్యం త్రండీ! కొడుకుల చేతుల్లో ఆడుతున్నట్లుంది. నిజమే దీనికి కారణం పాలి— ఒక అందకత్తెయైన స్త్రీ—మహానాముని పుత్రిక.

'కుమారా, అభయుడు పశువు,నీచుడు. అయినా శక్తిశాలియైన లిచ్ఛవీయుడు.. ప్రకటంగా అతనిమీద తిరగబడితే వైశాలి అంతటా కలకలం వ్యాపిస్తుంది'.

'వేలకొలది ప్రజల్ని నాశనంచేసే దుష్టుణ్ని ఒకణ్ని చంపడం పాపమేమీ కాదు అతణ్ని శీఘ్రంగా చంపకుండడమే అధర్మం.'

అభయుడు అజేయుడు. వైశాలి కతడింకా అవసరం. అతని రాజనీతి మనకవసరం. అతని బుద్ధి అవసరమే. తనతెలివి చేత అతడు మన నోళ్ళూ, వేలకొద్దీ తన శత్రువులనోళ్ళూ మూసి వేశాడు. లోకుల్ని అతడు వశపరచుకున్నాడు. వారివేట జంతువు అతని క్రోధాగ్ని లో పడి మండి భస్మమైనా వాళ్ళతన్ని కాదనలేరు.''

'నేనడ్డుకుంటాను. వేలకొద్దీయితరులు అడ్డువడేలాగ చేస్తాను'.

'నీచుడు ఒక్కడైనా నిర్వహించవచ్చు. ఒంటరియైన బుద్ధిమంతుడైనా నిర్వహించవచ్చు. ఒంటరి యైనబుద్ధిమంతుడైనా వోడింప బడగలడు. కాని, నీచుడూ బుద్ధిమంతుడూ కలిసిభీషణరూపం తాలుస్తారు. అభయుడు నీచుడూ, బుద్ధిమంతుడూ. సాధువై పిశాచంగాఅవడం అతడెరుగును. అతడు ఒకకంట ఏడ్వనూగలడు, ఒకకంటనవ్వనూగలడు. అతడు మహోదాంభికుడు. సత్యప్రమాణాల తెరవెనక దేశభక్తి, యువకుల శక్తి అనువిషపెట్టి వైశాలిలోని ప్రతి యువకుడ్ని పిచ్చివాణ్నిగా చేసేశక్తి అతనిలో ఉంది. వందల కొలది పెద్దలూ అతని అత్యాచారాల్ని ఎరిగి కూడా మాట్లాడలేరు.'

'ఎల?'

'అభయుని స్థానాన్ని ఆక్రమించగల యోగ్యుడు ఈసమయంలో ఇక్కడెవ్వరూలేరు. వైశాలిలోని రాజనీతిని గురించి యోచించేవాడతడు. రాజాధిరాజులకు స్పష్టంగా జవాబివ్వడం అతడు నేర్పుతాడు. మేము యుద్ధంలో ప్రాణాలి విడిచేవాళ్ళంమాత్రమే. ప్రాణాల్ని ఎక్కడ ఎలా విడవాలో మాకు నిర్దేశించేవాడు అభయుడు, ఇందువల్లనే నాకృపాణంఅభయుని యెదుట ఉద్యమించి కూడా అతన్ని చంపలేదు.'

'అభయుడు వైశాలికి ప్రభువు అవుగాక. కాని గౌరవ విషయంలో అభయుటంటే నాకు కొంచెంకూడా విలువలేదు నాయనా. మానవధర్మాన్ని రక్షించడానికే చావడం, చంపడం జరుగుతున్నాయి స్వాభిమానానికై పూర్వీకుల గౌరవార్థం వేయిసార్లు చావవలసి వచ్చినా నేను చస్తాను. ఇది నాకర్తవ్యం. నేనుపోరు సల్పుతాను ఒంటరిగా పోరాడతాను కాని అభయుణ్ణి బ్రతకనివ్వను.........'

'అభయుణ్ని బ్రతకనివ్వాలి'

'అయితే పాలి మరణిస్తుంది. ఆనీచుడైన ధీశాలిని పెండ్లాడ్డానికి ముందు ఆమె తప్పక మరణిస్తుంది నేను ఆమెను నాచేతులతో చంపుతాను.' 'మీసోదరీ సోదరుల ప్రేమచూచిఅప్పుడప్పుడు నాకు ఈర్ష్య కలుగుతుంది. కాని.. అభయుడు 'సరే' అంటే 'సరే' అనాలి.' మహానాముడు నిశ్చయించుకొన్న వాడిలా మెల్లగా అన్నాడు నిష్పాక్షికమైన న్యాయం చేసే అతని పద్ధతి ఇక్కడా అలాగే వుంది. హృదయం ముక్కముక్కలై వెలువడుతోందో అన్నట్లు కంపితమైన అతని మాటలు వెలువడుతున్నాయి—'నేను తండ్రిని కుమారా, పుత్రికకు తండ్రియైన వాని హృదయ వ్యథ నీవంటి యువకుడికర్థంకాదు. కుమార్తెకు తండ్రియైన వాని అభిమానం కరగిపోయింది. బాలిక సుఖం కోసం అతడు పరాధీనుడు అవుతాడు. మహానాముడు తన అంతిమ నిర్ణయం చెప్పివేశాడు. కాని ఆనందుని కిది మాన్యంగా లేదు. ఆనందుడు మహానాముని పుత్రుడు. సంస్కారం కలవాడు


ఆవడంవల్ల ప్రాణాలున్నంత వరకు తన విశ్వయం పట్ల సైర్యాన్ని వహించే శిక్షణము అతనికి లభించింది. అతని రక్తముడికింది తండ్రివైపు చూచి అతడు గర్జించాడు—

'లిచ్ఛవీయుడైన అభయునికే వినాకూ మధ్య మీకత్తిగాదు, నాకృపాణం వస్తుంది.'

"వైశాలికుమారా," వైశాలి వృద్ధుని కళ్ళు వూడివచ్చినట్లయింది. అతని ముఖంలో వూహాకందని ఒకభావం గోచరించింది క్రోధంతో నిండినఆనందుడు ఒక్క క్షణకాలం తన తండ్రివైపు చూస్తూ ఉండిపోయాడు. ఏదోభయంకరమైన ప్రేత మోలేక వైశాలికి సంరక్షకుడైన ఒకా ొక గొప్ప ఆత్మేశూన్యంనుండి వెలువడి మహానామునిలో ప్రకటితమయింది అతడు నిల్చున్నాడు. అతని జీర్ణదేహంలోనూ ఆత్మలోనూ కంపనం పుట్టింది.

'ఆనందా, నీకు ఒకసారి చెప్పాను. నేడు మళ్ళీనేర్చుకో, లిచ్ఛవీయుల్లో రవంత భేదభావంగాని, అశాంతిగాని కలిగినా, ఏమాత్రం వైమనసం ఉత్పన్నమైనా వైశాలి బింబికాసారుని అధీనం అయినట్లే తలంచాలి మాగధీయులూ, ఇంచుమించు జంబూద్వీపమంతా కూడా మనల్ని ధర్మ విహీనులుగానూ, క్రూరులుగానూ, జడ తుల్యులుగానూ, యోధులుగానూ గుర్తిస్తుంది వందలాది సంవత్సరాలకి ముందున్న స్వాతంత్ర్యం; నియమాలూ, ఆచారాలూ వాళ్ళకి నచ్చవు బ్రాహ్మణులు ఆత్మాభిమానం పోగొట్టి మనల్ని అమ్మి దాసులుగా చేయగోర్తారు. క్షత్రియులు మన స్వాతంత్ర్యం అసత్యమైందిగా చేయగోర్తారు. కుమారా, గుర్తెరుగు. మల్లులు, శకులు, మాగధీయులు వైశాలిపై విరుచుకొని పడ్డానికి సిద్ధంగా ఉన్నారు లక్షలకొద్దీ ప్రజల హితం ముందు కొద్ది మంది వ్యక్తుల సౌఖ్యం ఒక లెక్కా? ఒక్క పాలివల్లవేలాది రక్షింపబడినట్లయితే నాపుత్రికయైన పాలి నాకక్కరలేదు.

'కాని మనప్రతిష్ఠ?'



ఆమ్రపాలి

'మనప్రతిష్ఠకంటే ముందు వైశాలి ప్రతిష్ఠ ఉంది. ఒకరిద్దరి లిచ్ఛవీయుల నాశనం చూడవచ్చును గాని లిచ్ఛవీయు లందరూ తిరస్కరింపబడడం సహించ రాంది. ఆనందా, లిచ్ఛవీడైన అభయుణ్ణి నేను ప్రత్యేకంగా తిరస్కరింప లేను.'

'పాలినూట ఏమవుతుంది?'

'పాలి . మహానాముడాగిపోయాడు అతడు స్థిరనేత్రాలతో ఆనందుణ్ని చూడ సాగాడు అతని కంపనం తగ్గింది.

'పాలి నాపుత్రిక. మహానాముని పుత్రి కకు ధర్మ బోధన మనవసరం.'

'అభయుడు పెళ్ళాడ్డానికిముందే మరి యొక డెవడైనా వివాహమాడితే అప్పుడో?'

'అప్పుడా? చేసికోని'

'తప్పక చేసుకుంటాడు.'

'కాని అతిశీఘ్రంగా, వివాహమాడితేనో?' నావిషయం ప్రజలలో ప్రచారం చేయడా నికి అభయునికెంతో కాలం పట్టలేదు. కళ్ళల్లోదుమ్ముకొట్టే పని సాధించడంలో అభయునికి చాలా తక్కువ కాలం పడు తుంది. ఇది మరచిపోకు'.

'పాలికి వివాహం చేసి అతనికళ్ళల్లో దుమ్ముకొడతాను.'

'ఆనందా, నీమాటల్లో నాకమిత గౌరవంవుంది.' ఇలా అని మహానాముడు శయ్యాపై వ్రాలాడు. ఆనందుడాతని కాళ్ళు మెల్లగా శయ్యపై ఉంచాడు. మహానాముడొత్తిగిల్లాడు. అతని కళ్ళు చెమ్మగిల్లాయి. కాని ఆనందుడు దాన్ని గుర్తింప లేకపోయాడు. శయనా గారాన్ని వెడలినంతనే ఆనందుడాగిపోయాడు. అక్కడ భద్ర అనేదాసి నిల్చుంది ఆమెను చూడ గానే ఆనందునకున్న రవంత కోపమూ మాయమయింది ప్రేమపూరితాలైన భద్ర కన్నులే దీనికి కారణం. ఆనందుడు ద్వారాన్ని మూసేశాడు.

భద్రదాసియైనా ఆమెవెనకటి జీవితచరిత్ర చరిత్ర ఎవ్వరికీ తెలియదు. మహానాముని యింట్లో పనిమనిషింటికి ఆమెయే యజమానురాలు. ఆమె దాసి అని ఎవరూ తలంచరు. ఆమెదగ్గర ఒక్కటే వస్తు వుంది— హద్దులేని అగాధప్రేమ— అది ఆనందునిపై దాల కర్పితమైంది. మహా నాముడు వైశాలిలో ఒక పేరొందినవాయ కుడవడంవల్ల దాసిని పెళ్ళాడ్డం ఆనం దునికి కష్టమయింది క్రమంగా వాళ్ల ప్రేమ పిడరానంత వరకూ వచ్చింది. మృత్యువుకూడా వాళ్ళని వేరుచేయలేదని వాళ్ళ హృదయాలే వారికి సాక్షి, ఇలా అయినా, ఎవ్వరూ వాళ్ళ ప్రేమభాష ణాన్ని వినలేదు. కారణం, వాళ్లెన్నడూ ప్రేమపరిభాషలో మాట్లాడరు. వారి ప్రణయాన్ని కూడా ఎవరూ చూళ్లేదు. కారణం. వాళ్లెన్నడూ తమ్ముచూసే అవ కాశం ఎవ్వరికీ యివ్వలేదు. వాళ్ళప్రేమ ప్రేమే— అగాధం, అంతరిక్షమున్నూ.

కొంతసేపిలా చూస్తూవున్నవెనక భద్ర మవునాన్ని భంగపుచ్చింది.

'శ్రేష్ఠుడైన వరుణ్ణి వెదకడానికి ముందే వివాహానికి తొందరెందుకు ? పెండ్లాడే వాడు పాలికంటే చతురుడు కావాలి ఉన్నాడా?'

'నీ ఎరుకలో ఎవడైనా ఉన్నాడా

"లేడు."

"ఎవడూ లేడూ?"

"ఉన్నాడనుకో"

"ఎవడు? ఎక్కడున్నాడు? నీ కెలా తెలిసింది?"

"దేవుడు తాడితన్నే వాడి తలనుతన్నే వాణ్ణి సృష్టిస్తూనే వుంటాడు. పాలికి ప్రతిరూపం ఎక్కడైనాఉంటే మంచిదేకదా?"

ఆనందుడు నవ్వాడు. భద్ర రెప్ప వాల్చకుండా అతణ్ణి చూస్తోంది.

(సశేషం)





ఏరువిడురుమ్మోగింది

రత్న

వీధిగేటుతీసి లోపలకు ప్రవేశించాడు శంకరయ్య. తలుపులు తెరచి ఉన్నాయి. వీధి గుమ్మంలో గడ్డంక్రింద రెండు చేతులూ చేర్చి కూర్చున్న కూతురునిచూచి ఆశ్చర్యపోయాడు.

"అదేమిటమ్మా! చీకటిలో ఒక్కర్తివీ యిక్కడ కూర్చున్నావు?" ఎత్తుకుని గుండెలకు హత్తుకున్నాడు.

శశి బుగ్గలమీద కన్నీటి చారికలు చీకటిలో మెరిసాయి ఇంకా వెక్కుతూనేవుంది ఆ పసిదాని దీనమయిన చూపు శంకరయ్య హృదయాన్ని కరగించివేసింది.

"అన్నం తిన్నావమ్మా" గడ్డం పట్టుకుని తన వైపుకి త్రిప్పుకుని అడిగాడు.

"ఊహుఁ" తల అడ్డంగా వూపింది.

శంకరయ్య తనని తానే తిట్టుకున్నాడు. తను తప్ప ఎవరు పెట్టినా తినదు. అది తెలిసికూడా తను ఆ సంగతి మరచిపోయాడు.

"పోనీ వదినెని అడగలేక పోయావమ్మా?

శశి మళ్లీ తల అడ్డంగా వూపింది శంకరయ్యకి తెలుసు, శశికి వదిన దగ్గర అంతగా చనువులేదు. కొద్దో గొప్పో భయం కూడాను. శంకరయ్యకి మనసులో బాధ కలిగించే విషయు మిదే.

గదిలో లైటు వేసాడు గడియారం తొమ్మిది గంటలు కొడుతూఉంది కోడలు అప్పుడే నిద్రపోయినట్టుంది

శశిని మంచంమీద దింపి కాళ్లు కడుగుకోడానికి దొడ్లోకి వెళ్లాడు శంకరయ్య "అర్ధరాత్రివరకూ వూళ్లో తిరగకపోతేనేమో" కోడలు అపుడేలేచి నట్టుంది వంటింట్లోనుంచి తనలో తానుగా అన్నట్టుగా అన్న మాటలు శంకరయ్యకి వినపడ్డాయి. పట్టించుకునే స్వభావంకాదు శంకరయ్యది.

విస్తళ్లో శశిని ప్రక్కన కూర్చోపెట్టి తను పీటమీద కూర్చున్నాడు.

"అబ్బా యింకా యింటికి రాలేదా అమ్మా?" నీళ్లతో ఆకు తుడుస్తూ అడిగాడు. లలిత మాట్లాడకుండా అన్నం వడ్డించింది.

"ఏమిటోనమ్మా రాత్రింబగళ్లు ఆఫీసు పనితో సతమయిపోతున్నాడు." లలిత యింతవరకు కూడా యేమీ అనలేదు

శంకరయ్య కూడా యిక మాట్లాడకుండా అన్నం కలిపి కూతురికి పెట్టటం మొదలుపెట్టాడు.

"సాయంకాలం ఎంత పిలిచినా భోజనానికిరాలేదు. ఏడుస్తూ కూర్చుంది"

"నేను తప్ప ఎవరి దగ్గర దానికి అలవాటులేదు. చిన్నప్పటినుంచి అలాగే అలవాటయిపోయింది. యివాళ దాని సంగతి నేను మరచిపోయాను. బజారులో కొంచెం ఆలస్యమయింది." శంకరయ్య బాధగా అన్నాడు.

శంకరయ్య భోజనం పూర్తయింది. శశి నెత్తుకుని తన గదిలోకి వెళ్లిపోయాడు. మంచంమీది దుప్పటి దులిపి శశిని పడుకోబెట్టాడు. డ్రాయరులోంచి చుట్ట తీసి వెలిగించాడు. శశి తండ్రి డొక్కలో ఒదిగిపోయింది. శంకరయ్య కూతురు మీద చేయివేసి పడుకున్నాడు. ఆలోచనలు వెల్లువలై మనసులో బాధిస్తున్నాయి. రోజు కొకసారయినా భార్యను తలచుకుని కన్నీరు విడువకుండా ఉండలేక పోతున్నాడు. మహా సాధ్వి. ఏ లోకాన ఉన్నదో ఏ నాడూ తన మాటను కాదని ఎరుగదు. యింటికి దేవతలాగ వెలిగిపోయేది తన సంసారం జీవితం యిరవయియేళ్లు ఆనందంగా గడచిపోయాయి. ఒక్కడే కొడుకు చదువుకుని వృద్ధిలోకి వచ్చాడు పార్వతికి మనసులో యింకొక ఆడపిల్ల పుడితే బాగుండునని అనుకునేది కాని పైకి యెన్నడూ ఆ నిరుత్సాహం కనబరచేదికాదు.

పార్వతి కోరికతీర్చి భగవంతుడు ఏభయ్యవయేట తనకీ పసికూనని ప్రసాదించాడ. కాని యీ ఆనందంలో పాలు పంచుకోకుండానే పార్వతి దూరమయిపోయింది.

శంకరయ్య కళ్లలో నీళ్లు తిరిగాయి.

ఈ పసిదానికి మాటలు రాలేదు. దేవుడు చక్కని అందం యిచ్చాడుకాని వాక్కు ప్రసాదించలేదు. ఎన్నో మొక్కులు అయ్యాయి. డాక్టర్లచుట్టూ తిరిగాడు అయిదేళ్లు నిండినా శశికి మాటలురాలేదు తన బిడ్డ మూగది. శంకరయ్య బాధగా కూతురుని గుండెలకు దగ్గరగా లాక్కున్నాడు.

కోడలు కాపురానికివచ్చి నాలుగేళ్లయినా శశినెప్పుడూ ఆమె దగ్గరగా తీసుకోలేదు. ఆమె స్వభావమేమిటో శంకరయ్యకి అర్థంకాలేదు. కొడుకెపుడో ప్రొద్దున్నవెళ్లి రాత్రి ప్రొద్దుపోయికాని రాడు వాడికి చెల్లెలంటే ప్రాణం. రాత్రి మళ్లీ సత్యం వచ్చేవరకూ యీ పసిదానికి తను, తనకి అది తోడు

శంకరయ్య బాధగా నిట్టూర్పు విడిచాడు. ఎన్నాళ్లు గడుస్తాయి యిలాగ? శశి ఎలాగ పెద్దదవుతుంది? తను చచ్చిపోయిన తరువాత ఎవరు చూస్తారు? శశి కళ్ల వెలుగుతో పార్వతిని చూసు-

కుని తను బ్రతుకుతున్నాడు. అన్నగారు చూస్తే దేమో అనుకుందుకయినా నాడికి పిల్లలు పుడితే యిప్పటి ప్రేమ ఆప్యాయతలు నిలుస్తాయని నమ్మకమేముంది? ఎవరి కడుపు తీపి వారిది.

శంకరయ్య పడుకోబోయేముందు రోజూ ఆలోచించే దిదే చుట్ట ఆరిపోయింది. కిటికీలోనుంచి బయటకు విసిరేశాడు సత్యం వచ్చినట్టున్నాడు. మాటలు వినపడుతున్నాయి.

శంకరయ్య ఆలోచనలో నిద్ర పోతిగాడు.

*　　　*　　　*

ఆదివారం సత్యం యింటి దగ్గరే ఉండి యేవో ఆఫీసు కాగితాలు వ్రాసుకొంటున్నాడు. శంకరయ్య ఎదురుగా మంచంమీద కూర్చున్నాడు.

"నాన్నా సత్యం! పసిదానికి బట్టలు చిరిగి పోయాయిరా. ఈ సారెప్పుడో బజారుకి వెళ్ళినప్పుడు రెండు గౌనుగుడ్డలు తీసుకొస్తావా?"

సత్యం తలయెత్తి తండ్రి ముఖంలోకి చూడ లేకపోయాడు తండ్రి చెల్లెలిని తను అలక్ష్యం చేస్తున్నానని అనుకుంటాడేమోనని భయపడ్డాడు.

"ఈ ఆఫీసు హడావుడిలో చెల్లాయి సంగతి మరిచిపోయాను రేపు తప్పకుండా తీసుకువస్తాను. సిగ్గుపడుతూ అన్నాడు సత్యం

శంకరయ్యకి కొడుకు మనసులో బాధముఖం చూసేసరికి అర్థమయింది.

ఫర్వాలేదులేరా యింకా నీలాంటి అన్న దొరకడం దాని అదృష్టం"

శంకరయ్య శశిని చేతులలోకి తీసుకున్నాడు. శశి కిలకిల నవ్వింది

"యిలా అందమయిన నవ్వు మాత్రం ప్రసాదించాడు భగవంతుడు" శంకరయ్య హృదయంలో బాధగా అనుకున్నాడు

"నాన్నా!" సత్యం ఏదో చెప్పబోయి ఆగియాడు.

"ఏమిట్రా"

"ఏమీలేదు. నీకు త్వరలో మనవడి వియ్య బోతోంది కోడలు" ముసిముసి నవ్వులు నవ్వుతూ అన్నాడు సత్యం

"అంతకన్నా కావలసిందేముంది నాయనా, ఆ శుభ గడియకోసమే ఎదురుచూస్తున్నాను" శంకరయ్య చేతులెత్తి భగవంతుడికి నమస్కారం చేసాడు. మనసులో దాగని ఆనందం అంతా అతని కళ్ళలో బయట పడిపోతోంది శశి నెత్తుకుని బుగ్గలమీద ముద్దుల వర్షం కురిపించాడు

"పార్వతీ! నువ్వు గనక వుంటే యీ వార్త విని ఎంత ఆనందించేదానివో" శంకరయ్య తనలో తనే గొణుక్కున్నాడు.

రాత్రి కొడుకు గదిలో మాటలు ఎంత విన కూడదనుకున్నా శంకరయ్య చెవిలోపడ్డాయి.

"లలితా! పెట్టెలో ఎంత డబ్బుంది?"

"యెందుకు?"

"చెల్లాయికి బట్టలు కావాలి."

తరువాత కొంత సేపటివరకూ కోడలిమాట వినిపించలేదు.

"మాట్లాడవేం"

"తెల్లారితే. రోజులు యెలాఉంటున్నాయి? ఏమి లేదు"

"పోనీ నీ దగ్గరేమయినా...?"

ఏరు ఎదురుమళ్ళింది

"నేనేమయినా సంపాదించి పోస్తున్నానా" మధ్యలోనే కోడలికంఠం చిరాకుగా వినపడింది.

"అయితే సరే రేపు గుర్తు చెయ్యి బేంకులో నుంచి తీసుకువస్తాను."

"అంత తొందరేముంది? యింట్లో ఉండే పిల్లేగా."

"లలితా! నా కొక మూగ చెల్లెలు ఉందని తెలిసే పెళ్ళి చేసుకున్నావు"

సత్యం కంఠం కోపంగా వినపడింది

శంకరయ్య గుండె దడ దడలాడింది.

"అయితేమాత్రం నా కింక పిల్లలు పుట్టరనుకున్నారా! వాళ్ళ సంగతి యేమిటి? యిన్నాళ్ళూ యీ గుండెలమీద కుంపటి" లలిత కంఠం కూడా తీవ్రంగా వినపడింది.

తను కొడుక్కి చెప్పకపోయినా బాగుండేది శంకరయ్య విపరీతంగా బాధపడిపోయాడు.

"ఛీ! అరవకు అవతల మా నాన్నకి వినపడు తుంది" సత్యం చీదరించుకున్నాడు.

యిక శంకరయ్య వినవలసిందేమీ లేకపోయింది ఆరాత్రంతా నిద్ర పట్టక ప్రక్కమీద దొర్లుతూనే ఉన్నాడు.


*　　　*　　　*

నాలుగయిదు నెలలు గడిచాయి. శంకరయ్యకి మనశ్శాంతి పూర్తిగా కరువయిపోయింది కోడలి ప్రవర్తన పూర్తిగా మారిపోయింది ఇప్పుడు ఆమెకు ముసలి మామగారు మూగ ఆడపడుచు శత్రువులులా తన సంపదను, తన యింటి లక్ష్మిని దోచుకుని పోయే దొంగలు లాగ కనపడుతున్నారు మాట మాటకీ విరుచుక పడుతోంది

శంకరయ్య కీ వాతావరణం భయం వేసింది తను తాత కాబోతున్న ఆనందం నశించింది లలిత పూర్వం శశిని యేమనకపోయినా తనకెందుకులే అన్నట్టుగా తప్పుకుని తిరిగేది కాని యీనాడు తన ఎదురుగానే నిర్దాక్షిణ్యంగా తిడుతోంది. ఒకటి రెండుసార్లు తను యింట్లో లేనపుడు చేయి కూడా చేసుకుందేమోనని శంకరయ్యకి అనుమానం వేసింది.

ఏం చేయడం? యీ యింట్లోకి పిశాచం ప్రవేశించింది. శాంతంగా గడిచిపోయే సంసారంలో తుఫాను ప్రవేశించి నట్టుగాఉంది

సత్యం పూర్తిగా అమాయకుడు. వాడికి యింట్లో జరుగుతున్న సంగతు లేవీ తెలియవు తెలిస్తే మాత్రం వూరుకోడు. లలితకి భర్త సంగతి



తెలుసు. సత్యం ఉన్నప్పుడు యేమీ అనదు.

శంకరయ్య కేమీ పాలుపోలేదు. పోనీ సత్యంతో చెబితే. ఛీ! మళ్ళీ తనలో తాలే వద్దనుకున్నాడు. సత్యంకి కోపం ఎక్కువ. భార్యను కొట్టనూ కొట్ట వచ్చు. దానివల్ల యేమీ ప్రయోజనం ఉండక పోగా మరింత విషమిస్తుంది అయినా సచ్చని సంసారంలో తను నిప్పు పోయడమెందుకు? అందులోనూ తన కొడకు సంసారం!

శంకరయ్య తన ఆలోచనకి సిగ్గుపడ్డాడు.

ఆరోజు శంకరయ్యకి జ్వరం వచ్చింది

మంచంమీదనుంచి లేకలేకుండా ఉన్నాడు. నీరసంగా ఉంది సత్యం ప్రొద్దున్నే డాక్టరుకు చూపించి ఆఫీసుకి వెళ్ళిపోయాడు

శంకరయ్యకి క్రొత్త బాధ అవతరించింది. తను లేవ లేకుండా ఉన్నాడు శశి నెవరు చూస్తారు? దాని కేమీ తెలియదు ఎవరినీ యేదీ అడగదు. ఒక మూలగా కూర్చుంటుంది ఆకలేస్తే మాత్రం యేడుస్తుంది అంతే దానికి తెలుసు

తొమ్మిది గంటలయింది శంకరయ్య నీరసంగా కోడలిని పిలిచాడు

"కాస్త నీ చేత్తో శశికి యివాళ నీళ్ళుపొయ్య గలవమ్మా? నేను లేవలేకుండా ఉన్నాను"

లలిత మాట్లాడకుండా శశిని రెక్క పట్టుకుని దొడ్లోకి తీసుకువెళ్ళింది శంకరయ్య సంతృప్తిగా నిట్టూర్చాడు కోడలు తనమాట మన్నించినందుకు

కాని కొంచెం సేపటిలోనే శశి యేడుపు తార స్థాయిలో వినపడింది శంకరయ్య అలానే నీరసంగా లేచి కూర్చున్నాడు కోడలికంఠం కూడా హెచ్చు స్థాయిలో వినపడుతూంది శశి యేడిస్తే శంకరయ్య భరించలేడు. తన గుండెల నెవరో పిండేసట్టుగా ఉంటుంది

తూలిపోతూ దొడ్డి గుమ్మంవరకూవచ్చాడు. కళ్ళకు కనపడిన దృశ్యం హృదయంలోని బాధను రెట్టింపు చేసింది

"ఏం? వేడినీళ్ళుగాని పనికి రావా రాణీగారికి? తెల్లవారి పదిగంటలకి ఎక్కడనుంచివస్తాయి? పెంకి రాక్షసి!" లలిత శశి వీపుమీద బాదుతోంది.

"అమ్మా! లలితా!" శంకరయ్య అంత నీరసంలోనూ బాధగా అరిచాడు.

"చంటిది దానికేం తెలుసమ్మా జ్ఞానం లేనిది. నేను బుజ్జగించి పోస్తానులేమ్మా నీ పని చూసుకో" శంకరయ్య కళ్ళలో నీళ్ళు తిరుగుతూండగా మరింకేమీ అనలేకపోయాడు

"ఏం? తిండి పెట్టేవాళ్ళు ఆమాత్రం భయపెట్టకూడదా? అక్కడికి నేనేదో కొట్టి చంపేస్తున్నట్టు!"

"అది కాదమ్మా" శంకరయ్య యేదో సర్ది చెప్ప బోయాడు.


ఏమీ వినకుండా కోపంగా చేతిలో చెంబు నేలకి కొట్టి వెళ్ళిపోయింది

తండ్రిని చూసేటప్పటికి శశి యేడుపు మరింత యెక్కువయిపోయింది నిండు శీతాకాలం. చంటిపిల్ల ఎలాగ భరించగలదు?

పై గుడ్డతో వళ్ళు తుడిచి యింట్లోకి తీసుకుని వచ్చేసాడు.

(52 వ పేజీ చూడండి)

వివాహ ఖర్చు ఇప్పుడే ప్రారంభమౌతోంది. ముందుకు దాచిపెట్టుకోడానికి ఇదే అదనుకాదా?



జ్ఞాపకముంచుకోండి, నేషనల్ అండ్ గ్రిండ్లేస్ కుటుంబపు బ్యాంక్

మీ పాప పెరిగిన కొలదీ మీకు ఖర్చులు పెరుగగలవు

మీ పాప కోర్కెలు తీర్చడానికి, అతని పోషణకు, చదువుకు, దుస్తులకు, పుస్తకాలకు మీరు ఖర్చుపెట్టాలి

పైగా పుట్‌బాల్ ఖర్చుకూడా.

అతనికి ఆశాభంగం కలిగిస్తారా? నిజంగా?

నేషనల్ అండ్ గ్రిండ్లేస్‌కు వచ్చి సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ ప్రారంభించండి.

అతి చిన్న మొత్తం రు 5/-లతో కూడా మీరు ఖాతా ప్రారంభించ వచ్చు ప్రతినెలా అతనికోసం ఈ ఖాతాలో కొంత దాచుకోండి. మీ డబ్బు భద్రంగా వుండడమేగాక, ప్రతి ఏడాదికి నూటికి 4 రూపాయలు వడ్డీనికూడా అది సంపాదిస్తుంది

పైగా మీ డబ్బు ఎప్పుడు పడితే అప్పుడు, మీ కవసరమైనప్పుడు మీరు తీసుకోవచ్చు.

జ్ఞాపకముంచుకోండి, నేషనల్ అండ్ గ్రిండ్లేస్ మీ బ్యాంక్. కారణం మేము కుటుంబానికి సేవచేస్తాం కనుక.

నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్ లిమిటెడ్


యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఇన్‌కార్పొరేట్ చేయబడింది • మెంబర్ల బాధ్యత పరిమితం

అసోసియేటెడ్ బ్యాంకులు. లాయడ్స్ బ్యాంక్ లిమిటెడ్ • నేషనల్ ప్రొవిన్షియల్ బ్యాంక్ లిమిటెడ్

బ్రాంచీలు: మద్రాసు: 3, నార్త్ బీచ్‌రోడ్: 378, నేతాజి సుభాస్ చంద్రబోస్ రోడ్డు (లాయిడ్స్ బ్రాంచి): 6, అర్మీనియన్ స్ట్రీట్: 158, మౌంట్ రోడ్డు. హైదరాబాద్: అబీద్ రోడ్.

ముద్దమందార

భూపతి



జరిగిన కథ

తోటమాలి భార్య సింహాచలం తలలో నుంచి జారిపడిన ముద్దమందార పువ్వు వాసును గతంలోకి తీసికెళ్తుంది. గోపాలపురం బదిలీ అయిన వాసు యింట్లో పనిమనిషి సింహాచలం కొద్దికాలం తర్వాత అతని జీవితంలో ప్రవేశిస్తుంది రహస్యంగా జరిగిన వారి కలయికను విధి బయట పెట్ట బోతున్నదని తెల్సుకున్న సింహాచలం వాసును ఆ ఊరు వదలి వెళ్ళవలసిందిగా ప్రార్థించటమే గాకుండా అతని పేరును కూడా బయట పెట్టనని వాగ్దానం చేస్తుంది వాసుకు వివాహం అయి చాలా సంవత్సరాలు కాల వాహినిలో కొట్టుకు పోతాయి. తనకు సాయం చేస్తున్నది భాస్కరం అనుకున్న రమణ ఆయన కుటుంబన్నంతా చూడా అని ఉబలాటపడ్తాడు కట్టుకథ చెప్పి రమణను ఆ ప్రయత్నం నుంచి విరమింపజేస్తాడు భాస్కరం. సింహాచలం వృత్తాంతమంతా రాధకు చెప్తాడు వాసు. రాధని తీసికెళ్ళటానికి వస్తుంది ఆమె తల్లి.

7

నా బుర్ర దిమ్మెక్కి పోయింది.

ఆవిడ తీరుబడిగా తమలపాకులు నవుల్తూ, "ఇదా పట్నం నువ్వా ఆఫీసుకి పోతావు. అదా వంటరిగా వుండాల్సి, వుత్తరం రాయడంతోనే రెక్కలు గట్టుకు వచ్చాను. ఇంతకీ నువ్వేమంటావు? మగ పిల్లాడంటాను నేను. ఆడపిల్లంటారాయన. ఎవరికోర్కె నెగ్గుతుందో... ....." నా శరీరం ఝల్లుమంది.

రాధనాతో చెప్తానన్న విషయం ఇదో నా పాపిష్టి కథ విన్నాక చెప్పడం మానేసి వుంటుంది. రాత్రి రాధను ఆసంగతి అడిగి "రాధా, నామీద నీకు కోపం రావడం సహజమే కాదను కానీ, నన్నింత కఠినంగా శిక్షించితే నేను బ్రతగకగలనా" అన్నాను.

"ఏం చేశాను" అంది రాధ చాలా తాపీగా.

'ఆ' సంగతిచెప్పి, "నీనోటితో నువ్వు చెప్తే ఎంతానందించి వుందును? రాధా అంతపాపినా నేను. నన్నింతగా బాధపెడ్తానా" అన్నాను రాధ చైపట్టుకుంటూ.

రాధ వేదాంతిలా నవ్వి, నాచేతిలోని తనచేతిని విడిపించుకుంటూ, "అదంతామీకు కొత్తకాదుగా. అందుకని ఆనందపడరను కున్నాను" అంది. ఆమాట నాహృదయంలో శూలంలా గుచ్చుకుంది మరి మాట్లాడ లేకపోయాను. ఆరాత్రిగడిచి, తెల్లవారే సరికి నాకు పదిసంవత్సరాల వయస్సు ఎక్కువయినట్టయ్యింది రాధ ఆరోజే ప్రయాణం అయ్యింది. నేనేమీ ఆపలేదు. రైలు కదిలేముందు మాత్రం "వీలుంటే ఒక్కకార్డుమాత్రం ఎప్పుడేనా రాయండి. మనస్సు బాగుండకపోతే గోపాలపురం వెళ్ళండి. ఆవిణ్ణికూడా తీసుకు రండి మనతోపాటే వుంటారు. నిజానికి మీమీద నాకన్నా ఆవిడకే ఎక్కువ హక్కుంది" అంది. రైలుక్రింద తలపెట్టుకుందా మని పించింది.

రైలు కదిలి పోయింది

బరువెక్కిన గుండెతో యింటికి చేరాను. లంకంత యింటికి వంటరిగాణ్ణ య్యాను భాస్కరం హాయిగా వేసంగు లకు అత్తారింటికి వెళ్ళాడు.

ర్చ్—నవ్వేవాళ్లకి నవ్వేరోజులు, ఏడ్చే వాళ్లకు ఏడ్చేరోజులు—ఇదే న్యాయమేమో

రాధా.... సింహాచలం... ఇద్దరు ఆడ వాళ్లే. కానీ, మనఃప్రవృత్తుల కెక్కడా పొత్తులేదు. లేనేలేదు. తనజీవితం నాశనం చేసినవాడిని క్షమించి, వాడినే సుఖపడ మని వదిలేసింది సింహాచలం

తనసొత్తును కొన్ని వ్యక్తిలో పరులకు భాగంవుందని తెలిశాక, తనమనస్సును సమాధాన పరుచుకో లేక, ఆవ్యక్తితో యిదివరలా వ్యవహరించలేక, ప్రేమను చంపుకోలేక— రెంటిమధ్య నలిగి పోతోంది రాధ.

ఆరాత్రంతా నరకయాతన పడ్డాను —నేను.

* * *

భాస్కరం, సుమతీవాళ్లు వచ్చారు. వేసంగుల్లో వాళ్లు చూసినప్రదేశాలూ దేశాలూ వరుసగా చెప్పారు. నావంటరి తనానికి కొంత మార్పువచ్చింది.

నెలలు తిరుగుతున్నాయే గానీ నామన స్సుకు శాంతి అనేది లేకనేపోయింది సింహా చలాన్ని ఎంత మరచిపోదామనుకుంటే అంత గుర్తురాసాగింది రాధను పుట్టింటికి పంపాక, మొదటిసారి నేను చూడ్డానికి వెళ్లినపుడు. రాధ బాగా చిక్కిపోయింది. నన్ను చూసి, ఏదో పరాయివ్యక్తిలా పలక రించింది. ఆపలకరింపులో ప్రేమగానీ, అనురాగంగానీ, ఆత్మీయతగానీ, అభిమానం గానీ లేవు "ఎందుకు రాధా నన్నిలా చిత్ర వధచేస్తావు" అనడిగాను నాకళ్లవెంట నీరు నాకు తెలీకుండానే కారింది. కానీ రాధ చలించలేదు "ఏం చెయ్యను చెప్పండి ఇలా చెయ్యాలని నేను చెయ్యటంలేదు నాలో ఏదోఅసంతృప్తి బయలు దేరింది ఎన్ని విధాల సొచ్చచెప్పు కుందామనుకున్నా అది కుదరటంలేదు. నాకు జీవితంమీదే ఆశ పోయింది" అంది నిర్లిప్తంగా.

నావిధిని తల్చుకుని ఏడ్చాను రాధ మనస్సు నేను ఊహించినకన్నా విరిగి పోయింది. అది తిరిగి అతకడం బహుశా సాధ్యంకాదని పించింది. బెజవాడలో నాలు గయిదు రోజులుండి వచ్చేశాను. మరు సటి నెల మళ్లీవెళ్లాను రాధను చూసి ఆశ్చర్యపోయాను. రాధ చెక్కిళ్లు పాలి పోయాయి. కళ్లు పీక్కుపోయాయి. జానకమ్మగారూ, పరంధామయ్యగారూ అది అన్నారు.

"దానిమనస్సులో ఏముందో చెప్పదు ఎప్పుడూ ఏదో పరధ్యాన్నంగా వుంటుంది కారణం చెప్పదుబాబు" అందావిడ కారణం రాధ ఏమని చెప్పగలదు ఆరాత్రి రాధను నిలదీసి అడిగాను రాధ నాప్రశ్నకు సమా ధానం చెప్పకుండా 'పాలు తాగండి' అంది పాలగ్లాసు బల్లమీద పెడుతూ

"కాస్త విషంకూడా యివ్వు. కలుపుకు తాగుతాను నన్నిలా చిత్రవధ చేసే కన్నా అది నయం" అన్నాను రాధ చలించ లేదు నాపక్కనకూర్చుని, నాజుట్టులో తన సన్నటి వేళ్లు పోనిచ్చి పడనరి చేస్తూ, "ఎందుకంత బాధపడ్తారు? ఆనందంగా వుండాలనీ, ఆనందం అనుభవిం చాలనీ నాకుమాత్రం లేదా! కానీ ఏ చైను? మిమ్మల్ని ఆసంగతి అడక్కపోయినా బాగుణ్ణు కానీ జీవితమంతా ఆనందంగా వుండడం భగవంతునికి గిట్టదు" అంది ఆమెకళ్లల్లో నీరు జలజల నేలరాలింది

* * *

శలవు లేనందువల్ల ఆమర్నాడేవెళ్లి పోయాను ఆతరువాత ఆఫీసరు మారడం వల్ల శలవుయివ్వనందువల్ల వెళ్లలేక పోయాను నాలుగు నెలలు అలానే గడి చాయి. రావాల్సిన టెలిగ్రాం వచ్చింది ఆనందంతో నాశరీరం గగుర్పొడిచింది పై ఆఫీసరుకు ఆ టెలిగ్రాం చూపించి శలవు మంజూరు చేయించుకుని ఆరోజే భాస్కరం వాళ్లతో చెప్పి బెజవాడచేరాను.

ఇల్లు చేరేసరికి నేను వూహించు కున్న ఆనందం తల్లక్రిందు లయ్యింది రాధ తల్లి వాళ్లో పసికందు వున్నాడు నన్ను చూడడంతోనే ఆవిడ వెక్కివెక్కి ఏడ్చింది దాదివచ్చి పసికందును తీసుకు పోయింది — నాన్నగారుకూడా అక్కడే వున్నారు.

"రాధ మనని విడిచి వెళ్లిపోయింది" అన్నారు.

నన్ను చిత్రహింస చేసి, హింసించే ముక్క యావత్ ప్రపంచంలో మరోటి వుండదు. రాధ నన్ను అంతకఠినంగా శపిస్తుందని అనుకోలేదు. పసికందును నాకోసం వదిలేసి, యిష్టం లేని తన జీవితాన్ని వదిలేసింది

నాకు జీవితంమీద ఏనాడో విరక్తి కలిగింది జీవితమే నాకు విరక్తి కలిగిం చింది. పసికందును వాళ్లో పెట్టుకుని కుమిలి కుమిలి ఏడ్చాను పసికందును వాళ్లో పెట్టుకుని రాధలో ఆనందించే అదృష్టానికి నోచుకోని నాదురదృష్టానికి విలపించాను విధిరాకాసి.

మద్రాసుకు తిరిగి వెళ్లబుద్ధికాలేదు నాజీవితం తిరిగిన మలుపును గురించి భాస్కరానికి రాశాను భాస్కరం, సుమతి వాళ్లువచ్చి పరామర్శించారు ఎవరొచ్చి ఏం లాభం??

"నేనెలాగూ పెద్దవాణ్ణయి పోయాను. వ్యాపారంలో నాకు కొంచెం సహాయంచేసి నట్టుంటుంది నువ్వుకూడా మనవ్యాపారాన్నే చూడరాదూ" అన్నారు నాన్నగారు. నేను వెంటనే తలూపాను.

నాన్నగారితో తిరుగుతూ, పని నేర్చు కుంటూ యాంత్రిక జీవితానికి అలవాటు పడనారంభించాను రాధ నాకు వదిలి వెళ్లిన పసికందు "రామం". రామాన్ని రాధ తల్లిగారు వాళ్లింట్లోనే వుంచు కున్నారు. రోజూ ఏదో ఒక వేళలోవెళ్లి, రామాన్ని చూసి వచ్చేవాణ్ణి.

మానవుడొక వింతపశువు ఫలానాకష్టం వస్తుందేమోనని భయపడ్తాడు ఆ కష్టం వస్తే తను బ్రతకడం అసాధ్యమని అధైర్య పడ్తాడు తీరా ఆకష్టం కనుక వస్తే కాస్సేపు దుఃఖిస్తాడు. అంతే— ఆత్మ హత్యచేసుకోడు అతని గుండె రాయి అవు తుంది రాయిలా వుంటాడు

నావిషయమూ అంతే అయ్యింది. రాధలేని నాజీవితం తనకుతనే కొత్తరకం,

ముద్దమందార

పంధాతీసుకుంది. తనమార్గంలో కన్న పోసాగింది.

కాలగమనం రోజులను నెలలను నిర్దాక్షిణ్యంగా వెనక్కు నెట్టింది. రాధ చని పోయి ఆరునెలలకు పైగా అయిపోయింది. ఈకాలంలో నాన్నగారు మళ్లీవివాహ ప్రసక్తి తెచ్చారు కానీ నాకు వివాహం మీదకు ధ్యాస పోలేదు. అప్పటికే అమాయకురాలైన యిద్దరి స్త్రీల జీవితాలను నాశనం చేసిన నరరూప రాక్షసుణ్ణినేను హంతకుణ్ణి—వంచకుణ్ణి—

ఏవిషయాన్నికూడా అస్సలు ఆలోచించకుండా వుండడం అలవాటు చేసుకున్నాను నాదృష్టినంతా వ్యాపారం మీద కేంద్రీకరించాను. తత్ఫలితంగా అధిక లాభాలు వచ్చాయి.

ఓరోజు రామాన్ని చూడడానికి వెళ్లితే అక్కడకు వచ్చిన ఒకావిడ"మళీ పెళ్లి చేసుకో రాదుబాబూ, రాధా రాధా అంటూ విలపిస్తే ఏంలాభం చచ్చినవాళ్లు తిరిగి వస్తారా.. లేక మనం వాళ్లతోచావగలమా" అంది హితోపదేశం చేసే ధోరణిలో నేనావిడ మాటలను విననట్టుగాలోపలకు వెళ్లిపోయాను. గదిలో గోడమీద రాధ ఫోటో . . రాధా . ...

"వాసూ" అన్నపిలుపుతో వులిక్కిపడి లేచాను ఎదురుగా భాస్కరం వున్నాడనే లేచికూర్చున్నాను. "ఏమిటి కలవరించుతున్నావు" అన్నాడు అవును నాజీవితంలోని ఓభాగం కలగావచ్చి నాకు సంతృప్తిని యిచ్చింది ఆవేశాన్ని కలగ జేసింది" "కలొచ్చిందా"అన్నాడు భాస్కరం కుర్చీలో కూర్చుంటూ తలవూపుతూ, 'అవునోయ్ రాధ కల్లోకి వచ్చింది' అన్నాను

"ప్చ్. " అన్నాడు భాస్కరం.

జీవితం అనేది ఎవరిచేతా శాసింపబడేది కాదు దానిచేత శాసింపబడి వాళ్లం మన మందరమూను " అన్నాడు భాస్కరం. అతను వేదాంతికాదు నన్ను సంతృప్తిపరచడానికే అలా అన్నాడు.

అంతాఅయిపోయింది. ఇప్పుడేముందిక. జీవితానికి లొంగనివాడనయ్యాను నేను. నన్ను శాసించలేకపోయిందావిధి" అంటూ లేచాను

* * *

ఎనిమిదింటికి నేనూ, సూర్యం కలిసి పెళ్లిచూపులకు వెళ్లాము. సూర్యం నన్నాయనకు పరిచయం చేశాడు ఆయన నాకేసి వింతగా చూసి, 'మీరు మారాధ భర్త" అన్నాడాశ్చర్యంగా. అవి, నేను రాధమేనమామను. మాటకు మేనమామ గాని, పెళ్లికిరాలేదు రాధని కడసారి కూడా చూడలేదు కుటుంబాలమధ్య కలతల వల్ల ఆత్మీయుతలు కలవరాని వయ్యాయి." అంటూ చిన్నగా తనకథ చెప్పాడు. రాధమేనమామ అవడం వల్ల పనిమరీ సులభం అయ్యింది. మావని చెప్పగానే ఆయన చాలా ఆనందించారు. "అమ్మాయినిమీరుచూద్దురుగాని"అన్నారు. వాళా విడను నాకు పరిచయం చేశాడు. అంతా కలిసి రాధ గుణగణాలమీద కాస్సేపు చర్చించుకున్నాక సూర్యం ప్రేమించిన మ్మాయి వచ్చింది ఆమెపేరు శారద. పిల్ల ఫోటోలో కన్నా బాగుంది అన్నీ సంతృప్తిగా జరిగాయి

ఇంటికి వచ్చాక భాస్కరంతో, మమతితో సంగతంతా చెప్పాను. వాళ్లఆనందానికి అవధుల్లేవు. పెళ్లి చూపులు నవీన పద్ధతిలో సినిమా హాలులో జరిగేలాగ ఏర్పాటు చేశాను.

* * *

భళ్లున తెల్లారింది. బారెడు పొద్దెక్కింది.

పక్కమీంచి లేవబోయాను పక్క గదిలోంచి భాస్కరం మాటలు వినిపిస్తున్నాయి. "అతన్ని లేపక పదిగంటవరకూ అతనికి నిద్ర అలవాటు జమిందారుకదా ఆరమణని యివాళగాక పోతే రేపు చూపొస్తాడు "అంటున్నాడు నేను ముసుగు తన్నేశాను రమణను చూసేధైర్యం నాకు లేదు అతని కళ్లల్లోకి చూసే సాహసం నాకురాలేదు.. నేను పిరికివాణ్ణి.

భాస్కరం వచ్చి, రమణ వెళ్ళిపోయినట్టు చెప్పిన తరువాత నెమ్మదిగా లేచాను జీవచ్ఛవంలా పక్కమీంచి లేచాను. ఏమిటో దొంగ్రబతుకు. ఏనాటికైనా రమణకు నాముఖం చూపించి తీరాలికదా! ఆమాట తలుచుకోడంతోనే నాలో పిరికితనం ప్రవేశిస్తుంది

భాస్కరం నాపక్కన మంచంమీద కూర్చుంటూ, "నువ్వే లేనిపోని కష్టాలను కొనితెచ్చుకుంటున్నావోయ్. బాగా చిన్నవయస్సులోనే విషయాలు తెల్పిచెప్పేస్తే పోయుండేదా—ముదరపెట్టావు మనుష్యులతో పాటు మనస్సులూ ఎదిగాయి, ముదిరాయి. ప్చ్" అన్నాడు.

"అవును నాకూ అదేభయంగావుంది కాని గతం గతమేకదా! ఇప్పుడు ఆలోచించాల్సింది కర్తవ్యం. ముందు రామంతో చెప్పాలి. తరువాత రమణతో చెప్పాలి ఇవన్నీ ఎప్పటికి అవుతాయో అసలు మనచేతుల్లో ఏముంది" అన్నాను.

"మనిషి తప్పుచేసి, హాయిగా తప్పించుకు పోవాలంటే వేదాంతం అంతచక్కగా మరేదీ వుపయోగపడదు ఈరకం వేదాంతమే మనిషిని దిగజార్చి చివరికెందుకూ పనికిరాని వాణ్ణిగా చేస్తుంది" అన్నాడు.

భాస్కరం చెప్పినది నగ్నసత్యం.

"చేస్తుందేవిటి, చేసింది అను" అన్నాడు

* * *

సూర్యం పెళ్ళిచూపులు తృప్తిగా జరిగాయి "ఇక నీకు రమణను చూపించాలి కదూ" అన్నాడు భాస్కరం రమణ సూర్యం ఒకేసినిమాకు వెళుతున్నారనీ, అక్కడికి వెళ్ళి చూడవచ్చనీ చెప్పాడు ఇద్దరం కారొదిలి, టాక్సీలో హాలుకు చేరాము 'ఇంటర్వెల్‌లో నేను రమణతో మాట్లాడుతూంటాను నువ్వు బాల్కనీ మీంచి చూడు" అన్నాడు

"అలాగే" అన్నాను.

ఇంటర్వెల్‌లో బాల్కనీమీద నిలబడ్డాను క్రింద కూల్‌డ్రింక్‌షాపు దగ్గర భాస్కరం, సూర్యం, రమణ నిలబడివున్నారు నాదృష్టి రమణమీద నిలచింది. సుమతి



చెప్పినదాంట్లో అసత్యం ఏమీలేదు. రమణ అచ్చం నాపోలికే!

నామనస్సులో సింహాచలం మెదిలింది.

ఆమె మహా తపస్విని. తనకు పుట్టబోయేది మగపిల్లాడేననీ, అతను ముమ్మూర్తులా నన్ను పోలే వుంటాడని చెప్పింది. అలాగే వున్నాడు. తనజీవితంలో ఆమె కోరినఒక్కగా నొక్కకోర్కె— తనకొడుకు డాక్టరవ్వాలని—తీరుతోంది రమణ డాక్టరవబోతున్నాడు

గంట గణగణలాడింది

భాస్కరం వెనక్కి వచ్చి నా పక్కన కూర్చుంటూ, "దొరలాలేడూ జమిందారు కొడుకుగదామరి" అన్నాడు గర్వంతో

నాశరీరం బిగిసింది అవును రమణ జమిందారుకొడుకే! అతనికేం తక్కువ? వున్న పళంగా కారుకూడా కొనివ్వగలను

కానీ, తను నాకొడుకైనట్టు చెప్పగలనా!

"రామం—నీకు ఒక అన్నయ్యవున్నాడు. అతనూ నీలాగ డాక్టర్ చదివినాడు అతన్ని నువ్వు అన్నగా స్వీకరించి తీరాలి" అని జెప్పగలనా!!

ఆ ప్రశ్నకు సమాధానం ఆలోచించుకోబోయే సరికి భయం వేసింది.

ఆట విడిచిపెట్టేలోపునా బయటికి వచ్చేసి, యిల్లు చేరాను ఆరాత్రి నా నిత్యకృత్యమయిన బాధ నేననుభవించాను.


* * *

ఆమర్నాడు నూజివీడు వచ్చేశాను.

మళ్లీ నేనూ, నాయాంత్రిక జీవితం మొదలు గతం భయంకరం—భవిష్యత్తు అంతకన్నా దారుణం......ముందు నుయ్యి వెనుకగొయ్యి సామెతగా అయ్యింది నాపని.

* * *

"రాములా, సింహాచలం తోటంతా మందారవనంగా మార్చారు" ఇళ్లన్నీ శుభ్రం చేయనిస్తారుగానీ, బాబుగారు ఆమేడ మీద మూల మలుపులో రూమెందుకెప్పుడూ తాళాలైనా తీయరు" అంటోంది ఓనాడు సింహా



మేలిరకం "డస్ట్" టీలలో సాటిలేనిది

లిప్టన్స్
హిమాలయన్
గోల్డెన్ డస్ట్ టీ



ఈ టీతో మీరు కమ్మని, చిక్కని బంగారు ఛాయగల టీ కప్పుల వెంబడి కప్పులు అతి త్వరలో తయారుచేయకలుగుదురు. ఈ పానీయమును మీరే త్రాగి చూడండి. మీ అతిధులకుకూడా యివ్వండి. మీరు తప్పక సంతోషముతో వికసిస్తారు. అవును — మీ ఆనందభరితులైన అతిధులుకూడాను. లిప్టన్స్ హిమాలయన్ గోల్డెన్ డస్ట్ టీ మేలిరకం టీలలో నిజంగా అద్వితీయమైనది.

LIPTON

లిప్టన్స్
అంటే
మంచి టీ

ముద్దమందార

చలం రాములుతో. రాముడి నవ్వు నాకు వినిపించింది. ఏమి చెప్తాడోనని అక్కడే నిలబడ్డాను.

"పిచ్చిదానా! అందులో ఏదో ధనాగారం వుండుంటుంది. అయ్యగారూ, రామయ్యా తప్ప ఎవ్వరూ వెళ్ళరు చూడు" అంటున్నాడు రాములు.

నేను తిన్నగా ఆరూము తాళంతీసి లోపలకుజొరపడి, తలుపు గడియవేశాను. ఎదురుగా యింకాకొంచెం పూర్తిచేయవలసిన సింహాచలం తైలవర్ణచిత్రం వుంది. కుర్చీలో కూర్చొని బ్రష్ తీసి చేతో పట్టుకున్నాను.

* * *

ఆనాటితో ఆబొమ్మవేయడం పూర్తి చేశాను. రామయ్యను పిలిచి గోడకు పెద్దమేకు కొట్టమన్నాను. రామయ్య మేకుతెచ్చి విశ్వప్రయత్నం చేశాడు. అతని సాయంతో మేకుకొట్టడం పూర్తి చేశాను.


"రామయ్యా, యీ పటానికి సరిపోయే దండకేవలం మందార పువ్వులతోనే కట్టించి గమ్మున పట్రా" అన్నాను. "అలాగే బాబూ" అంటూ రామయ్య వెళ్ళిపోయాడు. నేను పెయింటింగ్ కేసి చూశాను.

నోట్లో గడ్డి పరక పెట్టుకుని, మిలమిలా మెరిసే కళ్లతో, కిలకిలా నవ్వుతున్నది సింహాచలం!!

• జేబులోంచి రుమాలు తీసి పెయింటింగ్ శుభ్రంగా తుడిచాను. ఆ పెయింటింగ్ లోంచి సింహాచలం నాకేసి చూసినట్టయింది. నాలో వున్నట్టుండి వుద్రేకం కలిగింది.

గమ్మున సింహాచలం పెదిమలమీద ముద్దుపెట్టుకుని, అంతలోనే సిగ్గుపడ్డాను. ఇంతలో రామయ్య దండతో వచ్చాడు. దండ దానికివేసి, పటాన్ని మేకుకు తగిలించాము. "రామయ్యా యీ బొమ్మ ఎవరిదీ అనేకదూ నీసందేహం? ఇది ఒక పవిత్రమూర్తిది. రోజూలేచి నమస్కరించదగిన మూర్తి. అంతే— అంతకుమించి సమయం వచ్చినపుడు చెప్తాను" అన్నాను.

(సశేషం)



స్కూలు జీవితానికి ప్రత్యేకంగా విధానించబడినది—

బిన్నీ వారి **D. 380**

సరసమైన వెలకు చూడ్డానికి అందంగా ఉంటుంది. ఎంత చేడవేసు కున్నా బాగా మన్నుతుంది. మెర్సిరైజ్ కావింపబడినది. ఎన్నిసార్లు ఉతికినా రంగు దిగకుండా ప్రకాశవంతంగా ఉంటాయి. వివిధ రకాలనుండి మీకు నచ్చినది తీసుకోండి. పర్నిషింగులకు కుషన్ కవర్లకు కూడా ఉపయోగకరంగా ఉంటుంది.

అనుసరించండి ఈ సైన్ బోర్డును ప్రదర్శించే బిన్నీ స్టాకిస్టు వద్ద మీకు కావలసిన బిన్నీ బట్టలను కొనండి.

బిన్నీ-బట్టలకు పెట్టినది పేరు

బెంగుళూరు ఉలెన్, కాటన్ & సిల్క్ మిల్స్ కంపెనీ లిమిటెడ్ అగ్రహారం రోడ్డు, బెంగుళూరు 23 బిన్నీ & కో లిమిటెడ్ వారి ఏజెంట్లు


మహీధర నళినీమోహన్

కవిత్వ, సంగీత రచనలు చేసే కంప్యూటర్‌లు

(గత సంచిక తరువాయి)

నూనె శుద్ధి కర్మాగారంలో బహు క్లిష్టమైన అనేక పనులు ఏకకాలంలో జరిగిపోతూ ఉంటాయి. గనిలోనుంచి వచ్చిన ద్రవ్యాలు డజనుకిపైగా వేరు వేరు వేగాలతో లోపలికి వస్తూ ఉంటాయి. వాటిని వేరువేరు పాళ్లలో కలిపి, వేరు వేరు వత్తిడులలో, వేరు వేరు ఉష్ణోగ్రతలలో ఉంచాలి. వేలూ, లక్షలూ రకాలుగా ఈపనులను చేయడానికి అవకాశాలున్నాయి. కాని ఇవి అన్నీ మంచి ఫలితాలను ఇవ్వవు. ముందుగానే లెక్కలు వేసి ఏ పరిస్థితి ఎలా ఉంచుతే ఎక్కువ ఉపయోగమో గుణించి, ఆ పరిస్థితులను స్థిరంగా ఉంచుదామంటే సాధ్యంకాదు. నిమిష నిమిషానికి పరిస్థితి స్వల్పంగా మారుతూ ఉంటుంది. మారిన పరిస్థితికి అనుగుణంగా ద్రవ్యముల మేళనం, ఉష్ణోగ్రత, వత్తిడి......మార్చాలి. తరుచు మారిపోయే ఈ పరిస్థితులను ఆకళింపు చేసుకుని, అత్యుత్తమ స్థితిని క్షణంలో సగంలో నిర్ణయించే శక్తి మానవమాత్రుడెవ్వడికీలేదు. కంప్యూటరు ఈ పనిని దివ్యంగా నెరవేరుస్తుంది. ఉష్ణోగ్రతలను, వత్తిడులను, ద్రవ్యాల వేగాలను, మేళవాలను......స్వల్పంగా మార్చి, బయటికివచ్చే ద్రవ్యాలలో ఏ విధమైన మార్పులు వచ్చాయో గమనిస్తుంది. ఏ మార్పులుచేస్తే మంచి ఫలితాలు వస్తున్నాయో పరిశీలిస్తుంది. ఆవిధంగా మార్పుచేస్తూ ఉంటుంది. ఈపని క్షణంలో జరిగిపోతుంది. అన్నట్టు ఏది మంచి ఫలితమో ఏది కాదో దాని కెల్లా తెలుస్తుందంటారా? మనం ముందుగా చెప్తేనేకాని అది తెలుసుకోలేదు. ఒకసారి చెప్పేక యాంత్రికంగా బహువేగంగా పని చేసుకుపోతుంది.

ఇంతేకాదు. ఏరకం వస్తువులు ఏ సీజనులో ఎంతెంత ఉత్పత్తిచేస్తే ఎక్కువ లాభమో ఇప్పుడు ఈ యంత్రాలే నిర్ణయిస్తున్నాయి. మామూలుగా కంపెనీ యజమానులు తమ విశాలమైన అనుభవాలదృష్ట్యా ఈ నిర్ణయాలను చేసేవారు.



పెద్ద పెద్ద పట్టణాలలో కొన్ని వీధులలో రద్దీ ఎక్కువై కదలడానికి లేకుండా పోతూ ఉంటుంది. ఏ వీధుల వెంట ఎంత ట్రాఫిక్కు ఉంటే మంచిదో, ఏ వీధులలో రద్దీ తక్కువ ఉందో తెలియజెప్పడానికి ఈ కంప్యూటర్లను ఉపయోగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

అణు బాంబులతో యుద్ధమే వస్తే గంటకు వేలకొద్దీ మైళ్ల వేగంతో వచ్చి పడిపోయే రాకెట్లను తిప్పికొట్టడం మానవమాత్రుడికి సాధ్యంకాదు. రాకెట్టు దిశను వేగాన్నీ గమనించి, ఏ దిశలో ఎంత వేగంతో దానిని పడగొట్టాలో కంప్యూటరే నిర్ణయించి, ఎదురు రాకెట్టును పంపుతుంది. రాకెట్టు దారి తప్పుతున్నట్లైతే సెకనులో లక్షవంతులో గ్రహించి, దానిని కంప్యూటరే సరిదిద్దుతుంది. అవతలి వస్తువు విమానంగాని, మరొకటిగాని తప్పించుకు పారిపోవాలని చూస్తే వదిలిపెట్టకుండా రాముడు పంపిన గడ్డి పరక కాకాకురుని వెంటపడ్డట్లు తరిమి తరిమి కొడుతుంది. నిజానికి రాకెట్లతో యుద్ధం మనుష్యులు చెయ్యలేరు. కంప్యూటర్లే ఆ యుద్ధానికి నాయకత్వం వహిస్తాయి.

అంతరిక్షయానంలో కంప్యూటర్లు లేనిదే అరక్షణం నడువదు. ఆఖరికి ప్రజాపరిపాలన కూడా కంప్యూటర్లేచేసే అవకాశం లేకపోలేదు. ప్రజాభిప్రాయం, ఆహార సమస్య, విదేశీమారకం, బంగారు కంట్రోలు వంటి వేలకొద్దీ విషయాలను వాటి పరస్పర సంబంధాలను కంప్యూటరుకి ముందుగానే తెలిపి, "ఫలానా బిల్లు పాస్ చేస్తే ఏ ఫలితాలువస్తాయో చెప్పు" అని కంప్యూటరుని అడుగవచ్చు. లేదా ఫలానా ఫలితాలు రావాలంటే ఏ మార్పులు చేయడం అవసరం అని అడగవచ్చు.

కంప్యూటరు నిజంగా ఆలోచిస్తుందా?


మనుష్యులు మాత్రమే చేయగల పనులు చాలా భాగం కంప్యూటర్లు చేస్తున్న మాట నిజమేకాని, అవి మనలాగ ఆలోచించగలవా? ఈ ప్రశ్నకు అవును కాదు అని చటుక్కున సమాధానం చెప్పడం కష్టం. ముందర మనం ఎల్లా ఆలోచిస్తామో, అసలు ఆలోచించడం అంటే ఏమిటో మనకే సరిగ్గా అవగాహనకాలేదు. ఒక వ్యక్తిని చూచి "ఇతనిని ఎక్కడ చూశాను చెప్మా!" అని ఆలోచించి, బుర్ర గోక్కుని, "ఆ తెలిసింది. కిందటేడు సుబ్బారాయుడిషష్టి తీర్థంలో గుండాటలో వోడిపోయి మతాబా కాల్చినముఖం పెట్టిన వాడు వీడే" అనుకుంటాం. జ్ఞాపకం ఎల్లా తెచ్చుకున్నాం? ఏమో, మనకే తెలియదు. చదరంగం రసగంధాయపట్టులో ఉంది. రాజుని గుడిలోకి తీసుకు వెళ్లి మన బలాన్ని పటిష్టం చేసుకుంటే మంచిదా? లేక ఎదిరి పక్షానికి గుక్క తిరగకుండా రాజా చెప్తే మంచిదా?

రకరకాల అవకాశాలలో వాటి లాభనష్టాల [illegible] బేరీజు వేసి, ఫలానా పని చేస్తే మంచిది అని నిర్ణయించాం. ఈ విధమైన ఆలోచన నిర్ణయము జరుగుతున్నప్పుడు మెదడులో ఏం జరుగుతోంది? ఈ పని ఎల్లా చెయ్యగలిగేం? ఏమో మనకే తెలియదు. కంప్యూటరు కూడా సాధ్యాసాధ్యాలను లాభనష్టాలను, మంచిచెడ్డలను నిర్ణయించగలదు చదరంగం ఆడి, ఒకపాటి ఆటగాడిని సునాయాసంగా ఓడించగలదు ఇదంతా ఆలోచన అంటావా! మన మెదడులో జరిగినట్లు జరుగుతోందో లేదో గాని, ఆలోచిస్తోంది అనడమే న్యాయమేమో "దాని మొహం దానికి ఆలోచన ఏమిటి? మనం సమాచారం అందించి, ఈ సిద్ధాంతాలు ఉపయోగించి, ఇల్లా ఇల్లా చెయ్యవే అని చెప్తే యాంత్రికంగా చేసేస్తోంది" అని తీసి పారవెయ్యకండి. మనం చేసే పని కూడా అదే. మనకీ సమాచారం అందించాలి మనకీ కొన్ని పద్ధతులూ సిద్ధాంతాలూ తెలియాలి పసిబిడ్డ చేయలేని పని మనం చేయగలుగుతున్నామంటే మనకి కాలంతో బాటు ఎక్కువ సమాచారమూ, దానిని ఉపయోగించుకునే పద్ధతులూ తెలియడమే కదా?

చదరంగంలో 20,30 రకాలుగా ఎత్తు వెయ్యవచ్చు వాటిలో ప్రతి ఒక్కఎత్తుకు ఎదిరి పక్షం వేయదగ్గ ఎత్తులు మరో ఇన్ని ఉంటాయి ఆ తరువాత మనం వేయదగ్గవి ఇంకో ఇన్ని ఉంటాయి ఈ విధంగా ప్రతి ఒక్క ఎత్తుకీ ఆట అపాంతం ఏం జరుగుతుందో ఆలోచించాలంటే కోట్లకొద్దీ ఎత్తులు ఆలోచించాలి ఇంత పని ఎవ్వరూ చెయ్యరు ముఖ్యమనిపించిన నాలగైదు ఎత్తుల మీద మనస్సు కేంద్రీకరిస్తారు. ప్రతి ఒక్కటే అయిదారు ఎత్తులు ఎదరకు ఆలోచిస్తారు ఫలానాది ముఖ్యం అని అనుభవం వల్ల తెలుసుకుంటారు ఈ పని కంప్యూటర్లు చెయ్యగలవా? ప్రస్తుతం చదరంగం ఆడే కంప్యూటర్లు బలగాన్ని అంతా పరిశీలించి, వేయదగ్గ ఎత్తులలో మంచివి ఏడు ఏరి, ప్రతి ఒక్కటే నాలుగు ఎత్తులవరకు ఆలోచించి, ఈ పని చెయ్యడానికి సుమారు [illegible] విమిషాలు పడుతుంది. ఇంతకన్న చాలా ఎత్తులను ఇంకా చాలా దూరం ఆలోచించే యంత్రాల తయారీకి కృషి జరుగుతోంది. రాజు అంటే మంచిదా? లేదా నడిమిగళ్లు వశపరుచుకోవడం మేలా? జంతువును బలిచేయడం అవసరమా? ఎదుటి శకటుకి మన గుర్రం ఇచ్చి చంపుకోవడం ప్రస్తుతం లాభమా? వంటి విషయాలను వరుసగా పరిశీలించి ఎత్తు వేసే యంత్రాలను తయారు చేయాలని యత్నిస్తున్నారు ఈ యంత్రాలు ఒక్కొక్క ఎత్తు వేయడానికి పదేసి గంటలు ఆలోచిస్తాయిట!

ఇది అంతా నిజంగా ఆలోచనేనా? ఒకవిధంగా అవుననే చెప్పాలి మంచిచెడ్డల నిర్ణయం చేస్తోంది కాని ఆ చేయడం మనలాగ కాదు మనుష్యులకు హఠాత్తుగా మెరుపులా మంచి ఎత్తు తడుతుంది ఈ యంత్రాలలో అటువంటిది ఉండదు ప్రోగాములో ఉన్నట్లు ఒక వరుసలో వేలకొద్దీ అవకాశాలను పరీక్షిస్తుంది వాటి లాభనష్టాల విలువలు కడుతుంది చిట్టచివరకు ఉన్నవాటిలో మంచి ఎత్తు వేస్తోంది ఆఖరికి బంటు ఎదరకు తొయ్యాలన్న ఇంత పని చేస్తుంది

క్షేత్రగణితంలో సమస్యలను సాధించే కంప్యూటరు ఒకటి ఉంది దీనికి వరుసగా యూక్లిడ్ సిద్ధాంతాలన్నీ నేర్పేరు తార్కికంగా ఒకదాని వెనుక ఒకటి ఆలోచిస్తూ సమస్యలను సాధిస్తుంది అవసరమైతే నిర్మాణాలు కూడా (ఒక కోణాన్ని విభజిస్తూ [illegible] గీసే సరళరేఖలు, ఒక [illegible] భుజానికి గీసే సరళరేఖలు, లంబరేఖలు వగైరా...) ఊహిస్తుంది. కొన్ని సమయాలలో ఇది మనకు తెలియని కొత్త పుంతలు పట్టి కొత్తకొత్త ఋజువులు చూపించింది!



కవిత్వం వ్రాయటం, సంగీత రచన చేయడం వంటి అద్భుతాలను కొన్ని యంత్రాలు చేస్తున్నాయి వేలకొద్దీ మాటలు, కొన్ని వ్యాకరణ సూత్రాలు, లయ, తదనుగుణంగా మాటలను ఎన్నుకోవలసిన పద్ధతులు, యంత్రానికి ముందుగానే తెలియజేస్తారు అప్పుడవి పసిపిల్లవాడు చెప్పిన కవిత్వంలా చిత్రంగా కవిత్వం చెప్పేయి అల్లాగే శబ్దాలు, ధ్వనులు, వాటిని కూర్చే పద్ధతులు, ఏ ధ్వనుల కూర్పు మనిషి చెవికి ఇంపుగా ఉంటుందో తెలిపే పద్ధతులు వగైరాలన్నీ నేర్పితే, ఒకపాటి వినదగ్గ సంగీతాన్నే తయారు చేస్తున్నాయి.

ఈ కంప్యూటర్లు ఇంకా శైశవావస్థలో ఉన్నాయి ఇవి ఈ క్రింద చెప్పిన నాలుగు విధాలుగా అభివృద్ధి చెందాలి అప్పుడే వాటిని తెలివైన యంత్రాలు అనడం సాధ్యం

1 అనుభవం వల్ల కొత్త విషయాలు తెలుసుకోగలగడం ఇదివరలో చేసిన తప్పును గుర్తుంచుకుని మరోసారి అటువంటి తప్పు చేయకుండా తప్పుకోవడం. ఈ ధర్మాన్ని అప్పుడే కొన్ని కంప్యూటర్లు అలవరుచుకుంటున్నాయి! ప్రోగ్రాములో ఇంజనీరు వ్రాయని కొత్త దారులు వాటి అంతట అవే వెతుక్కోగలగాలి. మన ఊహకు అందని జవాబులు అప్పుడే అవి అందించగలుగుతాయి.

2 మన మెదడుకి పంచేంద్రియాలూ సమాచారాన్ని అందిస్తున్నాయి ఈ యంత్రాలకు ఇంకా అంతటి పరిణితి చెందిన పరిగ్రహణ శక్తి లేదు చిల్లుల టేపు వంటి కొన్ని నిర్దిష్టమైన పద్ధతులు మాత్రమే అమలులో ఉన్నాయి కాని ఇది అసాధ్యమేమీ కాదు అప్పుడే కొన్ని యంత్రాలకు అచ్చు అక్షరాలను "చూచి" అర్థం గ్రహించడం నేర్పుతున్నారు ఒక్క అచ్చే కాదు, చేతితో వ్రాసిన వంకర అక్షరాలను

ఆలోచించే యంత్రాలు

కూడా అవి త్వరలో గుర్తు పట్టగలవు. కాగితం మీద వ్రాసి, దాని "ఎలక్ట్రానిక్ కళ్ల" ముందు ఉంచితే, దాని అంతట అదే చదివి అర్థం చేసుకుని, ఆ ప్రకారం చేసెయ్యగల తరుణం త్వరలోనే రాబోతోంది అల్లాగే వ్రాయనక్కర లేకుండా నోటితో ఆజ్ఞాపిస్తే చాలు అవి అర్థం చేసుకుని పని చెయ్యగలగడం కూడా ఎంతో దూరంలో లేదు జవాబులను కాగితం మీద టైపు చేయడానికి బదులు చక్కని (చుక్క) గొంతుకతో సమాధానం ఇచ్చే యంత్రాలను నిర్మించడం కూడా అసాధ్యం కాదు

3 ప్రస్తుతం ఈ యంత్రాలన్నీ అందులో వ్రాసిన పద్ధతుల ప్రకారం తు.చ. తప్పకుండా నడుస్తున్నాయి ఈ యాంత్రిక పద్ధతి పోవాలి తమకు ఇచ్చిన సమాచారాన్ని ఏవిధంగా ఉపయోగిస్తే ఎక్కువ లాభకరమో వాటి అంతట అవే గ్రహించి, దానికి తగ్గ దారులు స్వయంగా కనుక్కోగలగాలి.

4 ఈ యంత్రాలు కవిత్వం వ్రాయవచ్చు ఎప్పుడో న్యాటికీ కోటికీ కాళిదాసును పోటీకి పిలిచే చక్కని కవిత్వం ఏర్పడవచ్చు అది చాలదు తాను మంచి కవిత్వం వ్రాసినప్పుడు, అది ఇదివరకు వ్రాసిన వాటి కన్నా మంచిదనే గుర్తింపు దానికి కలగాలి. ఐన్‌స్టీన్ సిద్ధాంతానికి పైమెట్టును ఏదో ప్రమాదవశాత్తూ ఆ యంత్రం కనుక్కోవచ్చు కాని ఆ విషయం మిగిలిన సవాలక్ష విషయాలన్నింటి కన్న అధికోపయోగకరమైనదన్న పరిజ్ఞానం దానికి ఉండాలి. లేకపోతే అత్యద్భుతమైన కొత్త సిద్ధాంతం ఒకటి తట్టినా దాని ప్రత్యేకతను గుర్తించలేని యంత్రం "త్రిభుజములోని మూడు కోణముల మొత్తము 180° డిగ్రీలు" అని కొత్తగా కనిపెట్టినట్లు దానికి అధిక ప్రాధాన్యత నిస్తే ప్రయోజనం లేదు అర్థవంతమైన విషయాన్ని చెప్పగలిగితే చాలదు. దేనికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్న పరిజ్ఞానం చాలా అవసరం

ఈ నాలుగు శక్తులనూ కంప్యూటర్లకు ఆపాదించగలిగిన వాడు ఇవి మానవ


తలనొప్పి
పంటినొప్పి
ఒంటినొప్పి
బహిష్టునొప్పి

మేధస్సుతో పోటీకి దిగడమే కాదు, వాటిని చిత్తుగా ఓడించెయ్యగలవు కూడా.

కంప్యూటర్ ఎంత పెద్దది?

మానవ మేధస్సుతో తులతూగగల

ఆలోచించే యంత్రాలు

కంప్యూటరును తయారుచేస్తే గీస్తే అది పది అంతస్తుల బ్రహ్మాండమైన భవనం అంత ఉంటుందనీ, దానిని నడిపించడానికి "నయాగరా" జలపాతం నుంచి వచ్చే విద్యుచ్ఛక్తి అంతా అవసరం అవుతుందనీ, అందులో పుట్టే వేడిని చల్లార్చడానికి నయాగరాలోని నీళ్ళు అన్నీ అవసరమనీ ఒక శాస్త్రజ్ఞుడు చమత్కరించాడు రేడియోలలో వాడే గాజు బుడ్లు (ఎలక్ట్రానిక్‌వాల్వులు) లక్షల కోట్ల సంఖ్యలో ఉపయోగించి, ఈ కంప్యూటర్లను తయారు చేసేవారు పూర్వం. ప్రస్తుతం ట్రాన్సిస్టరు వచ్చాక, వీటి సైజు, వీటికి కావలసిన విద్యుచ్ఛక్తి పదో వంతుకి తగ్గిపోయాయి. ఇంతటితో సంతృప్తిపడక సైజు మరో పదిరెట్లు, తగ్గించే "మైక్రోమాడ్యూల్సు" అనే సాధనాలను తయారు చేస్తున్నారు. బల్ల మీద పెట్టుకునే రేడియో అంతా ఒక్క ఘనపు సెంటీ మీటరులో ఇమిడిపోతుంది ఈ సాధనం ఉపయోగిస్తే. ఈనాడు ఒక ఘనపు టడుగు పరిమాణంగల ప్రదేశంలో 3 లక్షల ఎలక్ట్రానిక్ వస్తువులను దగ్గర దగ్గరగా పేర్చగలుగుతున్నారు. అది చాలదు. మానవ మస్తిష్కంలో 1000 కోట్ల వస్తువులు (న్యూరోనులు అనబడే జీవ కణాలు) ఉన్నాయి! ఇంత దగ్గర దగ్గరగా పేర్చి మెదడు సైజులో మెదడు అంత సామర్థ్యంగల కంప్యూటర్లను తయారు చేయడం ఎప్పటికైనా సాధ్యమా? అనుమానమే. కాని అయితే కొన్ని రంగాలలో మెదడును మించిపోయిన కంప్యూటర్లు ఇప్పటికే తయారయాయి. మన మెదడులోని స్మృతి విభాగం సుమారు 200 మైళ్ల పొడుగున్న అయస్కాంతపు టేపుకి సమానమని అంచనా. ఈపాటి స్మృతిని (ఇంతకంటే ఎక్కువ స్మృతి) కంప్యూటర్లలో ప్రవేశపెట్టడం కష్టమేమీకాదు. కాని ఆ స్మృతి విభాగంలో అంతరాంతరాలలో ఎక్కడో మారుమూల నమోదు అయి ఉన్న ఒక చిన్న విషయాన్ని వెలికి తీయాలంటే (గుర్తుకు తెచ్చుకోవాలంటే) మన మెదడు క్షణాలలో ఆ పని చేస్తుంది. కంప్యూటరు ఇంత వేగంగా గుర్తుకు తెచ్చుకోలేదు స్మృతి పరిమాణం పెరిగిన కొద్దీ వాటిని వెలికి తీసే వ్యవధి కూడా పెరుగుతుంది. మన మెదడులో కోటానుకోట్ల సంఖ్యలో ఉన్న న్యూరోనులలో ప్రతి ఒక్కటీ మరో కోటి ఇతర న్యూరోనులతో నాడుల ద్వార కలుపబడి సంబంధం కలిగి ఉంది. ఇదిగో ఈ సంబంధమే అత్యంత ముఖ్యమైనదీ అత్యంత జటిలమైనదీనూ. ఈ విషయంలో మెదడుకి కంప్యూటరుకి హస్తిమశకాంతం ఉంది కోట్ల కొద్దీ నాడులతో మెదడులోని కణాల మధ్య అంతస్సంబంధం పుష్కలంగా ఉండమే స్మృతివేగానికి కారణం అని వూహించబడుతోంది.

మైక్రో మాడ్యూల్సు కన్న వందరెట్లు చిన్న సైజులో ఎలక్ట్రానిక్ వస్తువులను తయారు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొంతవరకూ కృతకృత్యులయారు కూడా పీటితో చేసిన రేడియో అంతా సూది బెజ్జంలో నుంచి దూరిపోతుంది! ఇదికూడా చాలదు మైక్రోస్కోపుకు కూడా అందని అణువు లనే వాల్వులుగా ఉపయోగించి పని చేయించే దశవస్తే తప్ప, మెదడు సైజుకి కంప్యూటరును కుదించడం సాధ్యంకాదు.

21 వ శతాబ్దం కంప్యూటర్ల యుగమే కావచ్చు. (అణుబాంబు యుద్ధాలు గండం గడిచి బయటపడితే). అప్పుడు కంప్యూటరు చెయ్యని పని ఉండదు పుట్టబోయే పిల్లలలో మనం కోరుకునే లక్షణాలు పొదగడానికి కూడా ఈ కంప్యూటర్లు ఉపయోగపడవచ్చునని కొందరు చమత్కరిస్తున్నారు. ఈ తెలివైన యంత్రాలు మనిషికి లొంగి ఉండడానికి బదులు, మనిషి మీదనే అధికారం చెలాయిస్తామోనన్న భయం కొందరు వెలిబుచ్చుతున్నారు. మనకన్న తెలివైన పనులు కొన్ని చేయగలిగినా యంత్రాలు యంత్రాలే. వాటికి జీవంలేదు. మనకి అంతగా భయమనిపిస్తే వాటి "పవర్ ప్లగ్" లాగేసే పోతుంది! (అయిపోయింది)



పడగనీడ

డి. కామేశ్వరి

అప్పుడేవచ్చి ఆగిన రైలులో మూడో తరగతి పెట్టెచుట్టూ ముసిరారు ప్రయాణీకులు. అవధానిగారు అతిప్రయాసతో గుంపును తోసుకుంటూ గుంపులోంచి జొరపడి యెక్కి చేతిసంచితో కిటికీ వార కూలబడ్డారు. పైపంచతో చెమట వత్తుకుంటూ, యింకా పెట్టెలో కెక్కడానికి సఫలీకృతులు కాలేని వారి అవస్థ చూస్తూ ప్లాట్‌ఫారం మీద తిరిగే జనాన్ని చూస్తూ, యింకా యీ వరకంతో ఆరేడుగంటలు ఎలాగడపాలా అన్న చింతతో ఉన్న అవధానిగారికి 'మాష్టారు' అన్న పిలుపు వినిపించి అటుతిరిగారు ఎవరినూటూ, బూటులో ఉన్న యువకుని వంక ఒక్కక్షణం చూసి తనని గాద న్నట్టు చూపు మరల్చు కున్నాడు.

"మాష్టారూ!" మళ్ళీపిల్చాడతను.

"నన్నా, బాబూ!"

"అవును. నన్ను గుర్తు పట్టలేదా అండి!"

"ఎక్కడో చూసినట్టుంది కాని, గుర్తు రావడం లేదు నాయనా!" కళ్ళజోడు సవరించుకుని నిశితంగా చూస్తూ యిబ్బందిగా అన్నారు.

"నేనండి, మీశిష్యుణ్ణి కామేశాన్ని. గుర్తురాలేదా!"

"నువ్వా, కామేశానివా? కాకినాడలో చదువుకున్నావుకదూ!" ఆశ్చర్యానందాలతో మాష్టరి కళ్ళు మెరిశాయి.

"అవునండి ఆకామేశాన్నే. మరచిపోయారనుకున్నాను. ఎన్నాళ్ళయిందో చూసి! నేనుమారిపోయుండవచ్చుగాని, మీరేం మారలేదు. ... యిలా యెక్కడికి వెడుతున్నారో?" ప్రశ్నలు కురిపించాడు కామేశం.

"మాఅమ్మాయియింటికి వచ్చాను మళ్ళీ విజయనగరం వెడుతున్నాను. అయితే నీవెక్కడ ఉన్నావు? ఏం చేస్తున్నావు?ఏం ఉద్యోగం?"

కామేశం అతని ఉద్యోగం చెప్పినపుడు మాష్టారికి దిగ్భ్రమకలిగినట్టయింది. చెప్పలేని భావాలు ఎన్నో ఒక్కసారిగా కలిగి తత్తరపాటు కలిగింది. మొదట నమ్మలేక

గించినా తర్వాతతడబాటు అణచుకుంటూ "అలాగా! చాలసంతోషం బాబూ,ఇంత డివయినందుకు! నిన్నింత ఉచ్ఛస్థితిలో చూసినందుకు చాలసంతోషం, నాయనా!"

మాష్టారి తడబాటు చూసి కామేశం చిన్నగా నవ్వుకున్నాడు.

"రండి,మేష్టారూ, ఇక్కడ మరీ రద్దీగా వున్నట్టుంది. మా కంపార్టుమెంటులోకి రండి. అక్కడ విశ్రాంతిగా కూర్చుందురు గాని!"

"వద్దులే బాబూ, ఇది నాకలవాటే, క్రొత్తేం లేదు. టికెట్ అదీ కొనుక్కున్నాను. మళ్ళామార్చడం ఇబ్బంది. ఎంతసేపు! సాకాస్తసేపు కళ్ళుమూసుకుంటే సరిపోతుంది.!" మొహమాటపడుతూ అన్నారు.

"అసంగతంతా నాకు వదిలి పెట్టండి, ముందుమీరు దిగిరండి, ఇక్కడ మీరు కూర్చోలేరు. పదండి, పైగా ఇన్నాళ్ళకి కల్సుకున్నాం, కాసేపు మాట్లాడుకోవచ్చు" అంటూ బలవంత పెట్టి దింపి ప్రక్కనున్న డవాలా బంట్రోతుతో ఏదో చెప్పి పంపించాడుకామేశం. మొకమాటపడుతూనే దిగి అతన్ననుసరించారు అవధానిగారు.

ఎన్నడూ ఫస్ట్‌క్లాస్ కంపార్టుమెంట ఎక్కని మేష్టారు ఆసుఖాన్ని తనివితీరా అనుభవించారు. కొన్నినిమిషాలు. అంతకన్నా ఆయన ఆలోచనల్లోఎక్కువగా నిండింది కామేశం అదృష్టం. ఇంకా ఇంకా నమ్మలేనట్టు ఆశ్చరం ఆయన మొగంమీదనే స్పష్టంగా కనబడ్తోంది. అది గమనించినట్లు కామేశం అన్నాడు.

"అయితే,మాష్టారూ! ఇంకా మీకను మానంగానే వుందా!నాలాంటి మొద్దబ్బాయి బళ్ళో ఏపరిక్షా మొదటిసారి పాస్ కాని వాడు, ఈరోజు ఇంత ఉన్నత పదవి యెలాపొందాడా అని"

పట్టుపడ్డ దొంగలా తడబడ్తూ "అదేమిటోయి, ఏదోచిన్నప్పుడు కొంచెం అజాగ్రత్తగా వుండేవాడివని ఎప్పుడూ అలాగే వుంటావా? నువ్వింత వాడవయినందుకు చాలగర్వంగాఉందోయ్. నాశిష్యులు మీరు పెద్దచదువులు చదివి పెద్ద హోదాల్లో వుండడం, నన్నింకా ఇలా గుర్తుంచుకుని అప్పటి మన సంభంధాన్ని మన్నించడం, ఇదంతా నాకెంత సంతోష కారణం చూడు.....అది సరేగాని పెళ్ళయిందా, పిల్లలా?" మాట మార్చారు అవధానిగారు.

"పెళ్ళయి అప్పుడే ఒకబ్బాయి అమాయి! అయితే మీ అబ్బాయి రామం ఎక్కడున్నాడు? ఏంచేస్తున్నాడు?"

అవధానిగారి మొహం వివర్ణమయింది.

"రామం! ఇంకెక్కడి రామం నాయనా! అప్పుడేపోయి అయిదేళ్ళు అవుతూంది. రామమేవుంటే ఈ నాడు ఇలా దిక్కులేకుండా ఒంటరిగా ఇలా ఈ ముసలితనంలో అవస్థ పడతాను?"

"అదేమిటి రామంపోయాడా?".

"అవును నాయనా! మహమ్మారి కలరా నానుంచి తీసుకుపోయింది. చేతికందిన కొడుకుని, ఒక్కగానొక్కణ్ణి! నాతలకొరివి పెట్టవలసిన వాడిని తీసుకు పోయింది. వాడికి నేనే కొరివి పెట్టవలసి రావడం నాదౌర్భాగ్యం. ఆవిడ అదృష్టవంతురాలు. ఈబాధలన్నీ నన్ను పడమని నాఖర్మానికి నన్నొదిలి ముందే దాటిపోయింది. ఒక్క కూతురు వున్న పరాయిదే కదా! పాపం అక్కడికీఅది 'కూతురుగూడ చచ్చిపోయిందనుకున్నారా, నాదగ్గిరవచ్చి వుండకూడదా?' అని బలవంతం చేస్తుందిగాని ఎలావుండలను? ఎన్నాళ్ళ కూతురింట్లోగ కూర్చోడం? ఇంకాకాలు చేయి ఆడుతూండగాఒకరిపంచని ఎందుకుజేరడం అని ఏదో పదిరోజులుండి వచ్చేస్తుంటాను..... ఏదో, ఆ ఉన్న స్వంత కొంపలో, ఓపికవున్న రోజున వండుకుంటూ లేనిరోజున పస్తుంటూ, ఆపెన్షన్ రాళ్ళతో జీవితంవెళ్ళదీస్తూ, ఆరోజు ఎప్పుడు వస్తుందా అని చూస్తున్నాను!"

"పాపం, మీకీపెద్ద వయస్సులో రాకూడని కష్టమే వచ్చింది" "ఏం చేస్తాం, ఎలాంటివాడికైనా ఖర్మ అనుభవించక తప్పదు!"

"మేష్టారూ, మీరువైజాగ్‌తో దిగి నాదగ్గర నాలుగురోజులుండాలి. కాదనకండి మీరు తప్పకుండా వచ్చి నా ఆతిథ్యం స్వీకరించి, మమ్మల్ని దీవించి మరీ వెళ్ళాలి!"

"అబ్బే, అంత మాటనకు, ఇంత పెద్ద హోదావుండి, చిన్న నాటిగురువుపట్ల ఇంత ఆదరాభిమానాలు చూపుతున్నావు, అంతే చాలు. మీరంతా పదికాలాలపాటు చల్లగా వుండడమే నాకు కావాలి ఏమనుకోకు, మరోసారి ఎప్పుడైనా వస్తాన్లే"

"మొగమాటపడకండి మేష్టారూ! మీకే ఇబ్బంది జరుగదు. మీరయితే అనుకోండి. ఇన్నాళ్ళకి కనబడ్డారు, మిమ్మల్నెలా వదలను? మీకోసంకాదు, ఇది నా ఆనందంకోసం. మీరు రాక తప్పదు"

అవధానిగారిమొహం ఆనందంతో వెలిగింది. కామేశం ఆదరం అభిమానం ఆయన్ని వశం చేసుకున్నాయి.

పోర్టికోలో కారు దిగగానే "రండ మేష్టారూ!" అంటూ ఆదరంగా లోపలికి పిల్చుకెళ్ళాడు కామేశం. పెద్ద ఆధునాతనమైన బంగళా. చూట్టూ విశాలమైన ఆవరణ గేటుకి బంగళాకి మధ్య రోడ్డుకి రెండువైపులా చక్కని పూలతోట. ఆవైభవాన్నంతనీ చూస్తూ లోపలికి అడుగు పెట్టారు. పెద్దహాలు. ఖరీదయిన తివాచి నిగనిగలాడే సోఫాసెట్టు, గుమ్మాలకి అందమైన తెరలు, గోడల్ని చక్కని దృశ్యాలు, పూలవాజీలు, అన్నీ పొందికగా అమర్చి ఉన్నాయి.

"లీలా! ఈయన అవధానిగారని నా చిన్ననాటి గురువుగారు. రైల్లో కనిపిస్తే మనింటికి ఆహ్వానించాను" అంటూ భార్యని పరిచయం చేశాడు కామేశం.

లీల వినయంగా నమస్కరించింది.

"లీలా ముందు కాఫీ పంపించు...ఆ చేత్తో ఏదయినా ఫలహారం కూడ చేయించు ఉదయం అనగా ఎప్పుడో భోంచేశారు మేష్టారు.. .... మాష్టారు గారికి గెస్టురూము సర్దించు"... కామేశం భార్యకి పురమాయించాడు.

అవధానిగారికోసం ఓగది కేటాయించారు. ఆయన సదుపాయాలు భార్యాభర్తలిద్దరూ స్వయంగా చూశారు. అయనకేలోటురాకుండా చూడాల్సిన బాధ్యత భార్యకే అప్పగించాడు కామేశం.

పడగనీడ

రాత్రి భోజనాల దగ్గిర కామేశం దంపతులు బలవంతంచేసి అవధానిగారి మొహమాటాన్ని వెనక్కి నెట్టించారు. అయింటినీ, అయింటి పొందికనీ, అదంపతులనీ, వాళ్లపిల్లల్నీ, వాళ్ల భోగభాగ్యాల్నీ వారు తనపట్ల చూపుతున్న ఆదరాభిమానాలని చూసి అవధానిగారు తబ్బిబ్బు అయిపోయారు.

భోజనం చేస్తూ మాటలసందర్భంలో కామేశం అన్నాడు.—

"మాష్టారూ, మీ సూర్యం యిక్కడే వున్నాడు తెలుసా?"

"సూర్యం!....సూర్యం అంటే నీక్లాస్‌మేట్ అతనే కాదూ!"

"ఆ.. ఆ .. అతనే, మీ అనుంగు శిష్యుడే!" అదోలా నవ్వాడు.

"యిక్కడే వున్నాడా? ఏం చేస్తున్నాడు?

"నా ఆఫీసులోనే గుమాస్తా"

"గుమాస్తానా? ! ...... అంత బ్రిలియంట్ స్టూడెంట్!" అప్రయత్నంగా మాష్టారి నోటివెంట అపనమ్మకం, నిరాశ లాంటి అనుభూతులు మిళితమయి వినిపించాయి.

కామేశం నుదురు చిట్లించాడు.

"అదేమిటోయి కామేశం, సూర్యం యెందుకలా అయ్యాడు? పైకి చదవలేదా? ఎంతవరకు చదివాడు?" ఆత్రుతగా ప్రశ్నించారు.

"ఏమో. అవన్నీనాకు తెలియవండి, యింటర్‌లోనేచదువుమానేసినట్టున్నాడు .." ముభావంగా అన్నాడు కామేశం.

"అయ్యో,పాపం! ఎంతో తెలివైనవాడు పైకివస్తాడనుకునే వాడిని, యిలా అయ్యాడా చివరికి!" మేష్టారు ఆవేదనగా నిస్పృహగా అన్నారు. "అయితే, ఎప్పుడైన యిక్కడికి వస్తుంటాడా? అతని యిల్లెక్కడో నీకు తెలుసా?" కుతూహలంగా ప్రశ్నించారు.

'అతనియిల్లు నాకెందుకు తెలుస్తుంది చెప్పండి! ఎప్పుడయినా, ఆఫీసుపనిమీద అతనే యిక్కడికి వస్తుంటాడు" ముభావంగా అన్నాడు కామేశం.


కామేశం ముభావత చూశాక చటక్కున గుర్తువచ్చింది మాష్టారికి. కామేశం ఉన్నతోద్యోగి అని, సూర్యం అతనికి చాల క్రిందగుమస్తా అని! యింక అవిషయమేం అడక్కుండా మాట మార్చేశారు.

ఆరాత్రి మెత్తని పరుపు మీద చల్లని గాలివిచే ఫేన్‌క్రింద పడుకుని ఏనాడూ అంతటి అదృష్టానికి నోచుకోని మాష్టారు అదమర్చి నిద్రపోవలసింది పోయి, కంటికి కునుకురాక, మెదడంతా ఆలోచనలతో గజిబిజి అయి మదన పడ్డాడు.

కామేశం పెద్ద ఉన్నతోద్యోగి! సూర్యం అతనిక్రింద గుమాస్తా! ఆయన అంచనాలు యెంత ఘోరంగా తారుమారయ్యాయి? కామేశం యెంత అల్లరి చిల్లరగా తిరిగేవాడు! ఎప్పుడూ చదువులో అందరికంటే వెనకే! అల్లరిలో మొట్టమొదటు! తనచేత ఛీవాట్లు తినని రోజువుందా? ఏపేపర్లోనూ పదిమార్కులు రాకపోయినా ఏదో పేరుమోసిన జడ్జిగారబ్బాయని చూసి చూడనట్టు పైకినెట్టేవారు కాని స్వతహాగా ఏ పరిక్షా ప్యాసైనలేదు ఆడపిల్లలను ఏడిపించడం, పేర్లుపెట్టడం, గోడల మీదరాయడం, మేష్టర్లని ఎగతాళి చెయ్యడం, ఎవరన్నా ఏమయినా అంటే రౌడిమూకని వెనకేసుకొని అల్లరి-యింకే ధ్యాసతప్పించి చదువులేదు. మిగతా మేష్టర్లంతా విసుగుపుట్టి అతనికర్మానికి అతన్నీ వొదిలి ఊరుకున్నారు. ఆయనమాత్రం ఒకవిద్యార్థి అలా పాడవడం చూస్తూ ఊరుకోలేక కామేశాన్ని సంస్కరించ పూనుకున్నారు. కొన్నాళ్లు. "చూడు కామేశం, సూర్యాన్ని చూసి నేర్చుకో, బొగు పడేలక్షణాలువి, 'మీనాన్నగారి పేరుప్రతిష్ఠలు చూడు, ఆయనపేరు చెడకుండా వుండాలన్నైనా కొంచెం చదువు. రోజుకో డ్రస్, నిగనిగలాడే బూట్లుకట్టుకుని స్టైలుగా తయారవడమేగాని, పొట్ట చించినా అక్షరం ముక్క లేదు. నీలాంటి వాడు నాక్లాసులో వుండడం నాకే

సంధ్య వెలుగు ప్రకారం, సాగరమున సూర్యుడస్తమించు చుండగా ఇసుక తిన్నెల తిలకమాడించుచూ ఆకాశమును అరుణ కాంతి సదా-మగువ మేనిపై నిలిచి యుండును. ఆ స్వచ్ఛంద సొంపుగల ఆమె సౌందర్యానికి కారణం సౌందర్య పోషణ కోసం ఆమె రోజూ వాడే గోద్రెజ్ సాండల్, యిరోపా, అమెరికాలకు ఎగుమతి నిమిత్తం ప్రత్యేకంగా నిర్మింప బడిన సౌఖ్యానందకరమైన సబ్బు. ఇపుడు ఎన్నికగా భారత దేశంలో లభించుచున్నది.

ఇట్టి వాటిలో చాలా కాలం-నిలవుండే, చాలా పెద్ద సౌఖ్యానందకరమైన సబ్బు. సాగర కెరటముల వలె నురగ నిచ్చును కూడా, ప్రశస్తమైన చందన నూనె యొక్క సదా నిలిచియుండే పరిమళంతో మిమ్ములను చల్లగా, హాయిగా, సువాసనగా వుంచుతుంది.



అందరూ ఆనందించగల సౌఖ్యదాయకం.

ప్రకాశమానంగా మీదే...



GDL. 2-TEL

Godrej గోద్రెజ్ — సబ్బులలో ఉత్తమ నామము.

పడగనీడ

సిగ్గుచేటు, అవమానం !, యిలా అనేకవిధాల అతన్ని మంచిగా ఒకప్పుడు, రెచ్చగొట్టి పౌరుషం తెప్పించి మరొకప్పుడు, ప్రయత్నించారాయన కాని. ఫలితం శూన్యం. 'ఆ సూర్యం గాడికి నాకూ పోలికా! వాడొక పుస్తకాల పురుగు, నాకలా యిరవై నాలుగు గంటలూ బుర్ర పుస్తకాల్లో దూర్చి కూర్చోడం చేతకాదు. వాడికంటే గతిలేదు కాబట్టి చచ్చినట్లు రుబ్బుతాడు. నాకా అవసరం లేదు వాడిలా చదివితే వాడికంటే బాగానే వస్తాయి మార్కులు!" 'స్కూలికి కుళ్లుబట్టలు కంపు బట లు వేసుకు రావాలి గాబోలు. ఆ సూర్యం గాడిలాగ! కుళ్లు బట్టలు కటు కుంటే చదువొచ్చినట్లే గాబోలు! కాస్త బాగుంటే చూడలేక ఏడుస్తారు కుళ్లు వెధవలు' అలా నోటికొచ్చినట్లు మేష్టారికి వినిపించేటట్లు పరుషవాక్యాలు మాట్లాడేవాడు కామేశం యిక ఆతర్వాత మాష్టారుకూడ ఆశవదులుకుని అతన్ని గురించి పట్టించుకోడం మానేశారు ఒకవిధమైన ఏహ్యం, ఇద్దర్లోనూ ఒకరియెడ ఒకరికి పెరిగి గోడలా నిల్చింది కామేశాన్ని బాగుపరచ దల్చుకున్న అవధానిగారికి కలిగిన నిరాశ అప్పట్లో అతన్ని ద్వేషించేటట్టు చేసింది. తండ్రి ఆర్జించాడు గాబట్టి యెలాగో పొట్ట పోసుకుంటాడని అతని జోలికిపోవడం మానేసి అతని ఉనికే పట్టనట్లుండి పోయేవారు.

సూర్యం మొదటినుంచీ అతివినయ విధేయతలుగల, అతిచురుకైన విద్యార్థిగా మంచిపేరుతెచ్చుకున్నాడు తెలివి తేటలకి తోడు, కష్టపడి చదువుతాడు అందుకే అన్నిక్లాసుల్లోను అన్నిసబ్జక్టుల్లోనూ అతనే ఫస్టు. సూర్యం అంటే అవధాని గారికి ప్రత్యేకాభిమానం. ఆయన పాతికేళ్ల సర్వీసులోనూ అంతటి ఉత్తమ విద్యార్థిని ఎన్నడూ చూడలేదని అంటుండే వారు అతను చాలపైకివెళ్లి తనకి మంచిపేరు తెస్తాడని, లోకంచెప్పినా వ్యర్థంపోదని.

యింటికి పిల్చుకుని శ్రద్ధగా పాఠాలు వేరే ప్రత్యేకంగా చెప్పేవారు సూర్యం స్కూలు ఫైనలు రాష్ట్రం మొత్తంమీద మొదటి వాడిగా పాసయినపుడు ఆయన ఆనందం వర్ణనాతీతం. అతను కాలేజి చదువుకి వెళ్తుంటే తనకి దూరమై పోతున్నాడని అలాంటి విద్యార్థి తనకింక దొరకడని ఏదో తెలియదని, ఆవేదనపడ్డాడు సూర్యం ఇంటర్ చదవడానికి వెళ్ళిన మరుసటి యేడే మాష్టారు రిటైరై స్వంత వూరు విజయనగరం చేరుకున్నారు

తర్వాత వచ్చి యిన్నాళ్ళకి యిద్దర్ని యిలా తన అంచనాలు తారుమారు అవగా చూసిన మేష్టారు ఆరాత్రి సరిగా నిద్ర పోలేక పోయారు సూర్యం యెందుకిలా అయ్యాడు? ఆయనకొడుకు, ఒక్కగా నొక్క కొడుకు ఆయన్ని దగాచేసివెళ్ళి పోయి నప్పటి లాగ ఆయన మనసు ఆందోళన చెందింది

మూడురోజులు కామేశం దంపతుల బల వంతంమీద వుండిపోక తప్పలేదు మాష్టా రికి ఆయన అంత చిన్నచూపుచూసి, నిర్లక్ష్యం చేసిన కామేశం, ఆయనని ఎంతమాత్రం లెక్కచేయకుండా అమర్యాద చేసిన కామేశం యీ రోజు యింతలా మారిపోయి, గతం మరచి ఆయనని మర్యాదలతో ముంచెత్తుతూంటే అవధాని గారికి బిడియంగా వుంది.

వచ్చిన రెండురోజులకి, కామేశానికి ఆ ప్రసక్తి యిష్టముండదని తెలిసీ "కామేశం సూర్యం యిల్లెక్కడో ఎవర్నైనా చూపించ మందూ!, ఎలాగో యిక్కడికి వచ్చాను. వున్నాడని తెలిసీ చూడకుండా వెళ్ళలేను. అతని ఇల్లు తెల్సిన బంట్రోతుని ఎవరి నైనా పంపిస్తే వెళ్ళొస్తాను" అన్నారు మేష్టారు కి సూర్యాన్ని చూడాలన్న కాంక్ష ఆయనలో మరీ ప్రబలింది

"మీరు వెళ్ళడేమిటి మాష్టారు కబురు పెడ్తే వాడే వస్తాడు!" నిర్లక్ష్యంగా అన్నాడు కామేశం

కబురువెళ్ళిన అరగంటకి రెక్కలు గట్టుకు నిలబడ్డ కామేశాన్ని చూస్తూనే మాష్టారు ఆనందంతో ఎదురెళ్ళి "సూర్యం గుర్తున్నానా? ఎన్నాళ్ళకి చూశాను!!" అంటూ ఆప్యాయంగా కౌగలించు కున్నంత పని చేశారు.

"మేష్టారు, మీరా! యిక్కడికెలా వచ్చారు"? ఆశ్చర్యపోయాడు సూర్యం. "మనకామేశం రైల్లో కనిపించి బల వంతంపెట్టి తీసుకువచ్చాడు ఏదో యీ విధంగా నిన్ను చూడ్డం జరిగింది ఎంత మారిపోయావు? యిదివరకటిపోలికలేలేవు!.. ఏమిటి ఈఉద్యోగంలో చేరావు? పైకి చదవలేదా?" ప్రశ్నలు కురిపిస్తూ అప్యా యంగా అతని చేయి వదలకుండా పట్టు కున్నారు.

ఏదో చెప్పబోతున్న సూర్యం కామేశం రాకతో బెదిరిపోతూ నిల్చున్నాడు

"చూశారా మాష్టారూ, మీ ముద్దుల శిష్యుణ్ణి!"

"చూశాన్నాయనా నీధర్మమా అని! యిన్నా ళ్ళకి కల్సుకున్నాం సూర్యం చాలా మారి పోయాడుగదోయ్! గుర్తుపట్టలేనంత మారి పోయాడు! ముఫ్ఫైఏళ్ళవాడు ఏభయ్యేళ్ళ వాడిలాగ కనబడుతున్నాడు గదూ!"

కామేశం మొగం చిట్లించి సూర్యాన్ని ఉద్దే శిస్తూ "ఆ. నిన్నటి డ్రాఫ్టు పూర్తి అయిందా? యివాళ తప్పకుండా వెళ్ళాలి"

సూర్యం మొగం పాలిపోయింది

"లేదుసార్, యింకా డాటా పూర్తిగా నాకందలేదు" నసుగుతూ భయం భయంగా అన్నాడు.

"అందలేదు! ఎందుకందుతుంది! చేతులు కాళ్ళు ముడుచుకు కూర్చుంటే అన్నీ వాటంతట అవి మీ వళ్ళోకివస్తాయా? నిన్ననగా చెప్పాను నాయెదట తలాడించి అవతల నిద్రపోతేసరి! యిదేం ఆఫీసు వనా, మఠమా, మీ యిష్టం వచ్చినట్టు ఆడుతూ పాడుతూ చేయడానికి!" కఠినంగా అన్నాడు కామేశం

"యింకోగంటలో పూర్తి చేస్తానండి! రాత్రి పదిగంటలదాకా అక్కడేవున్నాను, యీ ఉదయం ఎనిమిదిగంటలకే అక్కడికి వెళ్ళి ఆరంభించాను అయినా చాల వుందండి. అవలేదు." వినయంగా ఏదో చెప్పకోబోయాడు సూర్యం.

"మీరెన్ని గంటలు పనిచేశారో, ఎప్పుడు పడుకున్నారో అదంతా నాకనవసరం, నాక్కా క్కావలసిందిదని. ఇంకో గంటలో ఆ కాగి తాలు నాటేబిలు మీద వుండాలి." ఆజ్ఞా పించాడు కామేశం

అతనిమాటలింకా పూర్తికాకముందే కామేశానికి నమస్కారంపెట్టి మాష్టారివైపు బింకగా చూచి తలవంచుకు గబగబ వెళ్ళి పోయాడు సూర్యం

"స్నానం ఫలహారం అయిందా మేష్టారూ" మర్యాదగా నవ్వుతూ అడిగాడు కామేశం

కళ్ళెదుట జరుగుతున్నదంతా ఏదోకలలో వున్నట్లు ఖిన్నుడై చూస్తున్న అవధాని గారు ఎలాగో తేరుకొని ముక్తసరంగా తల ఊపారు మాష్టారి మొహం చూసి కామేశం కళ్ళలో ఒకచిన్న నవ్వు తొంగిచూసింది.

'ఏమిటి మాష్టారు అలా చూస్తు న్నారు ఒకనాడంత తెలివైనవాడు, కష్ట పడి చదివేసూర్యం యీ రోజిలా పని చెయ్యడం లేదని చివాట్లు తింటున్నాడని ఆశ్చర్యపోతూన్నారా? వాడిప్పుడు ఉత్త పనిదొంగ ఏదోచిన్నప్పుడు నూటికి నూరు మార్కులు కొట్టాడన్న గొప్పతప్పిస్తే యిప్పుడసలు కాగితంముట్టడు నాలుగులైన్లు రాస్తే నూరుతప్పులు ఏదన్నా అంటే తొంబై వంకలుచెప్తాడు!"

విషణ్ణుడై చూశారు మాష్టారు.

* * *

"శీలా, మేష్టారిని మనదగ్గరే వుంచేసు కుందాం పాపం, ఆయన యీ వృద్ధా ప్యంలో, చెయ్యికాల్చుకుని వంటరిగా నానా అవస్థలు పడుతున్నారు యిక్కడే మనతో పాటు ఉండిపోతే ఆయనికి ఈవయస్సులో కాస్త సుఖంగావుంటుంది." ఆరోజు మధ్యాహ్నం భోజనాలదగ్గరఅన్నాడు కామేశం.

"అలాగే, దానికేముంది! ఆయనకి వేరే చేసేదేముంది? ఆయన మనకేం బరువు? తప్పకుండా వుండిపొండి మేష్టారు!" లీల మనస్ఫూర్తిగా అంది.

పడగనీడ

ఆ ప్రసంగం అర్థమే కానట్టు అయో మయంగా యిద్దరివంకా చూసి ఖంగారుగా "అదేమిటోయ్! అదేమిటి నేనెలా వుండి పోతాను కామేశం! ఏదోనాలుగురోజు లుంటే బాగుంటుందికాని, ఎప్పుడూ యిక్కడే వుండమంటారేమిటి? నన్ను అనవసరంగా మొహమాటంలో పెట్టకు. నేను రేపొద్దున వెళ్లిపోవడానికి నిశ్చయిం చాను నాకింక అడ్డు చెప్పకు" అన్నారు అవధానిగారు.

"మేష్టారు, నామాటవినండి మిమ్మల్ని యింట్లో వుంచుకొనే యోగ్యతనాకులేదా! మీరుండడంవల్ల మాకెంతమాత్రం కష్టం లేదు. బరువుకాదు యింతలో మాసిరి సంపదలు ఏమీ తరిగిపోవు ... మీరేం సంకోచించవద్దు............"

"అదికాదు కామేశం! నువ్వు నాలాంట వాళ్లని పదిమందిని పోషించ గలవాడివి గావచ్చు అయితే మాత్రం నేనెలా వుండి పోయను శాశ్వతంగా యిక్కడ! నువ్వు ఏదో అభిమానంకొద్దీ వుండమంటే మాత్రం వుండడం నాకేమన్నా బాగుంటుందా?"

"ఏం ఎందుకు బాగుండదు? మీకొడుకు యింట్లో వుండరా? అలాగే నన్నుమీ రామం అనుకోండి"

మేష్టారికళ్లు చెమర్చాయి "అంతమాట న్నావు, చాలు నాయనా! కాని మరి బలవంత పెట్టకు ఏదీ దేముడి కృపవల్ల యింకా కాళ్లూచేయి ఆడుతూంది, యింకొకరిమీద ఆధారపడడం నాకిష్టంలేదు ఏదో యీ చివరిరోజులు స్వంత ఇంట్లోనే వెళ్ల దీస్తాను."

"మీరు మామీద ఆధారపడ్డానికి ఏముంది? మేము మీకు ప్రత్యేకంగా చేసేదేముంది, అన్నింటికి నౌకర్లువున్నారు. మీరు వెళ్లి పోతానంటే నాకు చాల కష్టం కలుగుతుంది. ఆమాత్రం నాలాంటి వాడు మీకు చెయ్యగూడదా?"

"ఉండిపొండి మేష్టారు! పిల్లలుకూడా

(46 వ పేజీ చూడండి,



వారఫలం

24-6-1966 శుక్రవారం మొదలు
30-6-1966 గురువారం వరకు.

మేషం : పూర్తిగా నెరవేరేవరకు యేవ్యవహారాన్ని నమ్మడానికి అవకాశంలేదు వృత్తిరీత్యా చేసే ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి ఆర్థిక వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి వారాంతంలో సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టంవస్తుంది కుటుంబసంతోషం లభిస్తుంది స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణించగలదు

వృషభం కొన్ని వ్యవహారాలు సులువుగా నెరవేరినా, మరికొన్నింటిలో శ్రమ పొందవలసివస్తుంది వృత్తిలో అకారణంగా సాటివారితో మాట పట్టింపులు రావచ్చును నూతన వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది ఆడంబరంకోసం వ్యయం చేస్తారు స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

మిథునం : వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది అవసరానికి ఏదో ఒకవిధంగా డబ్బు చేతికి వస్తుంది సాంఘిక కార్యక్రమాల్లో ప్రయోజనంగల వ్యక్తులను కలుసుకొంటారు ప్రయాణాలు శ్రమ మీద ఫలిస్తాయి కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి స్త్రీలకు—ఆరోగ్యం యిదివరకటికంటే బాగాఉంటుంది బంధువులకు సహాయం చేస్తారు

కర్కాటకం : వృత్తివ్యాపారాల్లో శ్రమకలిగినా, ప్రతిఫలం లభించగలదు సాహసముతో కూడిన వ్యవహారాలు వారం ప్రారంభంలో లాభించగలవు ఉద్యోగంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా నిర్లక్ష్యం చేయడం తగదు స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలకుమార్పులు వస్తాయి సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి

సింహం : ఆర్థిక వ్యవహారాల్లో ఇదివరకు ఏర్పడిన చికాకులు తొలగిపోతాయి వ్యాపారంలో మీకు నష్టం కలిగించడానికి యితరులుచేసే ప్రయత్నాలే మీకు లాభదాయకంగా మారగలవు రాజకీయ వ్యవహారాల్లో నూతనోద్యమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి కుటుంబ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరుతాయి స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉన్నా, కొంచెం బలహీనత కన్పిస్తుంది సంతోషకరమైన వార్తలను వింటారు

కన్య: గ్రహబలం అనుకూలంగా వుంది వృత్తి వ్యాపారాల్లో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు యిప్పుడు ఫలించగలవు సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది ఇదివరకు మీ ఎడల ముభావంగా ఉన్నవారు కూడా యిప్పుడు మీ అభిప్రాయాలను గౌరవిస్తారు. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. వినోద కాలక్షేపాలో పాల్గొంటారు

తుల : వారం ప్రారంభంలో వృత్తి వ్యాపారాల్లో చికాకులు ఏర్పడతాయి. గాని తరువాత క్రమంగా అనుకూలతలభిస్తుంది ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగిపోవడం తగదు ఉద్యోగంలో మెప్పుకుదరని కార్యభారాన్ని వహించవలసివస్తుంది. బంధువుల వ్యవహారాల్లో కొత్త సమస్యలు ఏర్పడతాయి కుటుంబ వ్యవహారాల్లో అధికవ్యయం జరుగుతుంది స్త్రీలకు—స్వల్ప అనారోగ్యం చేయవచ్చును. విలాసవస్తువులు కొంటారు పుణ్యకార్యాలు చేస్తారు.

వృశ్చికం : ఈవారం శుభాశుభ మిశ్రమంగా ఉంటుంది ప్రయత్నించిన పనులకు ఆటంకాలు రావడం, అనుకోని వ్యవహారాలు నెరవేరడంవంటి సంఘటనలు జరుగుతాయి కొన్ని వ్యవహారాల్లో అధిక వ్యయం జరగడంవలన ఆర్థికంగా ఒత్తిడివస్తుంది. ఉద్యోగంలో ముఖ్యమైన వ్యవహారాలు మీరు స్వయంగా చూడడం మంచిది ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో స్వల్ప భేదాభిప్రాయాలు వస్తాయి వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు : వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగానే ఉంటాయిగాని వారాంతంలో ఆకస్మికంగా చికాకులు ఏర్పడతాయి అధికారులవలన జరగవలసిన పనులు కొంచెం శ్రమమీద నెరవేరుతాయి రావలసిన డబ్బుమీద ఆధారపడి ఇతరులకు వాగ్దానాలుచేయడం తగదు కుటుంబవ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి స్త్రీలకు— ఆరోగ్యం బాగానే ఉంటుంది ప్రయాణాలోచనలు చేస్తారు.

మకరం : వృత్తి వ్యాపారల్లో మీ అంచనాలు సరియైనవని రుజువు కావడంవలన ఆదాయంతో పాటు ఆత్మ విశ్వాసం కూడా పెరుగుతుంది ఉద్యోగంలో మిత్రులకు సహాయం చేయగలరు ఆర్థిక వ్యవహారాలుబాగా ఉంటాయి విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది ఆరోగ్యం బాగా ఉంటుంది. మిత్రులకు సహాయం చేస్తారు. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

కుంభం : వారం ప్రారంభంలో వృత్తి వ్యాపారాల్లో ఆందోళన కలిగించే పరిస్థితులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. ఉద్యోగంలో మీ ఎదుట పొగడుతూ, చాటున దూషించే వ్యక్తులతో వ్యవహరించవలసివస్తుంది దూర ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది సాంఘిక కార్యక్రమాలకు అనుకోని మార్పులు వస్తాయి పుణ్యకార్యాలు చేస్తారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగానే ఉంటుంది శుభకార్యాల విషయంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి.

మీనం : వృత్తి వ్యాపారాల్లో మీరు అనుకొనేది ఒకటి, జరిగేది మరొకటి కావచ్చును నూతన వ్యాపారాలు ప్రారంభించడానికి యిది సమయం కాదు రావలసిన డబ్బు సమయానికి అందకపోవడం వలన యిబ్బంది కలుగుతుంది ఉద్యోగంలో ఎవరినీ విశేషంగా నమ్మి వ్యవహరించడం మంచిదికాదు. ఆరోగ్యం బాగా ఉంటుంది స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాలు బాగా ఉంటాయి బంధువులకు సహాయం చేస్తారు.

—మహేష్

ఎక్కువ పాలు

ఆవులలో నేను అదృష్టవంతురాలిని. మా యజమాని బహు మంచివాడు ఆయన నాకు ఓకె పశుగ్రాసం పెడతాడు. అది భలే రుచిగా వుంటుంది. ఆరోగ్యవంతమైనది. ఎ, డి విటమిన్‌లు చేరివున్నది. ప్రోటీన్‌లు, మినరల్స్ కలిగివున్నందున పుష్టికరమైనది.


నిజంగా మా యజమానికూడా అదృష్టవంతుడే. ఓకెను అలాగే పెట్టవచ్చు. రుబ్బటంతోగాని లేదా కలపడంతోగాని పనిలేదు ఇప్పుడు నేను మా యజమానికి ఎక్కువ పాలు ఇస్తున్నాను నీకు కూడా ఓకె పెట్టమని మీ యజమానికి కూడా చెప్పు ఇది చౌకకూడా. ఓకె పెట్టితే నీవు ఆనందంతో నెమరవేస్తావు మీ యజమానికూడా ఆనందిస్తాడు .అంటే మీ యజమానికి ఎక్కువ పాలు లభ్యం కాగలవన్నమాట.


OK విటమిన్‌లు చేరివున్న పశుగ్రాసం

ఉత్పత్తిదారులు.

ది ఈస్ట్ ఏషియాటిక్ కం (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు-1

మీ సమీపంలోగల డీలర్‌నుగాని లేదా డిస్ట్రిబ్యూటర్‌నుగాని కలుసుకొని మీకు కావలసిన సరుకు తీసుకోండి.





EP-EAC 19



జ రి గి న క థ

తన్నాదరించేవారులేక ఆత్మహత్య చేసికో బోతున్న రాధను డాక్టరు వేణు రక్షిస్తాడు. తమ పరిచయం విషయం స్నేహితురాలు పార్వతికి చెప్తూ, తమ వివాహం జరుగుతుందని నమ్మకంలేదని, తన జీవనోపాధికి తనకేదైనా మార్గం చూపించమని కోరుతుంది పార్వతి సరేనంటుంది. ఒక సందర్భంలో క్షణికోద్రేకానికి లోనై హద్దుల నతిక్రమిస్తారు వేణు, రాధ తను పెళ్లికై తల్లిదండ్రులను వొప్పిస్తానని వెళ్లిన వేణువద్దనుంచి ఉత్తరం రాలేదని రాధ కలవరపడి, నిరాశచెంది, ఉద్యోగాన్వేషణకై పార్వతి వద్దకు వెళ్ళిపోతుంది పార్వతి సాయంవల్ల ఉద్యోగం లభిస్తుంది రాధకు. అనుకోకుండా రఘు తల్లిదండ్రులు రావటంతో రాధగుట్టు బట్టబయలవుతుంది పశ్చాత్తాపంతో అంజనేయులు తన బావగారికి రాసిన వుత్తరాన్ని వేణు చూడటం సంభవిస్తుంది.

14

ఆనాటినుండి తరుచు రాధ ఎక్కడికో వెళ్తూండేది. తన స్నేహితురాలు పార్వతి దగ్గరకని చెప్తూండేది. అసలామె ఎక్కడికి వెళ్తూందో కనిపెడదామని చాలాసార్లు అనుకునేవాడిని. కాని ఏమిటో ఆచరణలో పెట్టలేదు. తన అహంభావానికి తగినశాస్తి జేశానుకదా, ఇంక నాకెందుకు అని వూరుకున్నాను.

తరువాత కొద్దిరోజులకే మనం అందరం కలసి వ్యవహారాలు పరిష్కరించుకోడానికి మావూరు వెళ్లి వచ్చాం. మనం తిరిగివచ్చిన కొద్దిరోజులకే రాధపేర ఒక వుత్తరం వచ్చింది. పార్వతీ, రాధ ఎప్పుడూ వుత్తరాలు వ్రాసుకుంటూంటారని అది వరకు అక్కయ్య చెప్పింది. పార్వతివుత్తరమే అనుకొని రాధకిచ్చేయబోయి, అంతలోనే అందులో ఏముందో చదివి చూడాలనే దుర్బుద్ధి తలెత్తడంతో ఆవుత్తరం విప్పి చూశాను. ఆశ్చర్యం. అదిపార్వతి వ్రాసిందికాదు. ఎవరో వేణుగోపాలరావుట. మా వూళ్లోనే డాక్టరుట. వాళ్లఅమ్మగారు పోయారనీ పదిరోజులలో వచ్చి అన్నిసంగతులు మాట్లాడుతానని రాధని వివాహం చేసుకుంటానని వ్రాశాడతను. అంతటి హోదాగల వ్యక్తితో రాధకు వివాహం అయి ఆమె జీవితంలో స్థిరపడి పోవడం నేనసలు సహించలేని విషయం అయిందప్పుడు. అందుకే వుత్తరం రాధకివ్వకుండా చించిపారేశాను.

నేనానాడు ఆవుత్తరం రాధ కిచ్చేసుంటే ఈసరికామె సర్వ సౌఖ్యాలలో తేలిపోతూండేది. నాకూ ఈగుండెలు పిండేసే బాధ లేకపోను. కాని ఒకనాడు నేనిలా బాధపడతానని ఆనాడు ఊహించలేకపోయాను. కేవలం రాధని ఏడిపించడమే ధ్యేయంగా వుండేదప్పుడు.

సరే ఆనాటినుండే ప్రతిక్షణం రాధ చర్యల్ని గమనిస్తూండే వాడిని. ఆమె ఎందుకో తన నీడచూసి తానే బెదురుతూనట్లు కనిపించేది. ఒక్కక్షణంకూడా ఒకదగ్గర కుదురుగా కూర్చునేదికాదు, ఏదో ఆందోళనతో సతమతమవుతోందని గ్రహించుకున్నాను. బహుశః వేణుగోపాలరావు దగ్గరనుండి వుత్తరం రాలేదనే ఆమె ఖంగారు పడుతోందనుకున్నాను.

వారంరోజులు గడిచి పోయాయి. ఓరాత్రి పదకొండు గంటల వేళ వీధి తలుపు నెమ్మదిగాతీసిన చప్పుడయింది. మీరంతా మంచి నిద్దర్లలో వున్నారు. నాకూ అప్పుడేనిద్ర పడుతోంది. కాని చప్పుడికి మెళుకువ వచ్చింది. పిల్లిలా అడుగులు వేసుకుంటూ వెళ్లి చూశాను, రాధనెమ్మదిగా వీధిలోకి వెళ్లింది. బయటికి వెళ్లి పోతుందేమో నేను కూడ వెంబడిద్దామనిరెండడుగులు ముందుకి వేశాను. కాని రాధ అటూ యిటూ చూసుకుంటూ వెనుదిరిగి లోపలికి వస్తోంది. నేను మళ్లీ గదిలోకివెళ్లిపోయి తలుపు సందులోనుంచి ఆమెచర్యలు కనిపెట్టడం మొదలు పెట్టాను. రాధ యింట్లోకి వచ్చి చిన్న సంచితీసుకుని మళ్లీ బయలు దేరింది. ఒక్కక్షణం గేటు దగ్గర ఆగి ఇంటివేపు తిరిగి కళ్లుతుడుచుకొని గబగబఅడుగులు వేసుకుంటూ నడిచిపోయింది. నేనుచప్పుడు కాకుండా గేటుదగ్గరికి పరుగెత్తాను. ఆమెని అనుసరిద్దామని

మళ్లీ అంతలో ఇంకోబుద్ధిపుట్టింది. రాధదగ్గరేముంటుంది? ఆసంచిలో మహా అయితే నాలుగు చీరలు పెట్టుకుని వుండొచ్చు. కాని బ్రతకడానికి డబ్బుండాలిగా. కష్టంచేసి పొట్టపోసుకుందామనుకున్నా ఏదైనా పనిదొరికేదాకా తినడానికైనా డబ్బుకావాలిగా. అమధ్యాహ్నమే మీరు బ్యాంకిలోనుండి తీసి ఇంట్లోపెట్టిన నాలుగువేలరూపాయలు నాకళ్లలో మెదిలాయి.

రాధ ఇప్పుడు దిక్కులేనిది. ఏకాకిగా ఈవిశాల ప్రపంచంలో తిరుగుతున్న అనాథ. నాకు లొంగకేంచేస్తుంది? అయినా నేనామెని పోషించలేనేమోనని నన్ను నిరాకరించవచ్చు. నాలుగువేలరూపాయలు చూపిస్తే ఇంక అలాంటి అనుమానం ఏమీ వుండదు. అనుకొని మళ్లీ వెంటనేయింట్లోకి వచ్చాను.

నాపెట్టికున్న తాళం గట్టిదని చెప్పి డబ్బు నాపెట్టిలోనే పెట్టింది అక్కయ్య ఆపెట్టిమీద ఇంకోరెండు బరువైన పెట్టెలుకూడా పెట్టింది. ఎలాగో ఆ ఒక్కరాత్రి కాస్త జాగ్రత్తగా చూసుకోమని నాకుచెప్పింది. నెమ్మదిగా పైపెట్టెలు

రెండూదింపి, వాపెట్టె తాళం తీసి డబ్బు,నాలుగుజతల బట్టలు తీసుకుని ఒకసంచిలో సర్దుకుని తలుపులన్నీదగ్గరగా వేసినేను బయలుదేరాను.

నేనిపనులన్నీ చక్కబెట్టు కోడానికి ఎంతలేదన్నా ఒపదిహేను ఇరవై నిముషాలు పట్టింది దార్లో రాధ నాకెక్కడా కనిపించలేదు. 'స్టేషనుకే వెళ్ళివుంటుందన కుంటూ నేనూ అక్కడికే వెళ్ళాను. ఆవేళప్పుడు ఆ ఊరికొచ్చే రైళ్ళేమీ లేవుమరిలేటయితే తప్ప నేనునేనువెళ్ళే వరికి ప్లాటుఫారంమీద రైలు ఆగివుంది. మళ్ళీబయలుదేరడానికి గంటకూడా కొట్టే శారు ఇకవాకు రాధని వెతకడానికి టైము లేక పోయింది అట్రైనులోనే ఎక్కి వుంటుందని తరువాతెక్కడైనా దిగి వెతక వచ్చుననుకుంటూ, టిక్కట్టయినా తీసుకో కుండా పరుగుపరుగున వెళ్ళి ఆకదుల్తున్న రైలందుకుని ఎలాగో వోపెట్టెలో కూల బడ్డాను.

"ఏంభాయి! ప్రాణాలక్కూడా తెగించి పరుగెడుతున్న రైలందుకున్నావు? ఏమిటి విశేషం?" అంటూ బుజంతట్టిన వ్యక్తిని తేరిపారచూచాను గుర్తుపట్టాను. వాడు మోహన్. చదువుకునే రోజులలో నా స్నేహితుడు.

"అబ్బే, ఏం లేదు." అంటూనవ్వేశాను.

కొంతసేపయాక, 'ఎక్కడిదాకా," అని అడిగాడు వాడు

నేనసలు టిక్కట్టయినా కొనుక్కో లేదు. అయినా వాడికేదో చెప్పకపోతేబాగుం డదని "బెజవాడ" అనేశా.

"చూశావా? మనగమ్యం ఎప్పుడు ఒక్కటే అన్నమాట నేనూ అక్కడికే" అన్నాడు నాచెయ్యి నొక్కుతూ.

తెలతెలవారు తూండగా ట్రైను బెజ వాడచేరింది. నేను సంచి తీసుకుని ఆత్రంగా దిగిపోతూంటే,

"ఉండరాబాబూ. ఏమిటాకంగారు" అంటూ వాడూ ఓసంచి తీసుకొనినా వెంట బడ్డాడు.

నేను ప్లాటుఫారంమీద ట్రైనుకిటూ చివరినుండి ఆచివరదాకా రెండుమూడు సార్లు తిరిగాను ప్రతిపెట్టెలోకి పరీక్షగా చూస్తూ. రాధ నాకెక్కడా కనిపించలేదు నాముఖంలోని నిరాశని గుర్తించినవాడు,

"పిట్టఎగిరిపోయిందా?" అన్నాడు

నేనేమీ సమాధానం చెప్పలేదు

"అయినా అంతతెలివితక్కువగాదాన్నింకో పెట్టెలో ఎందుకు కూర్చోపెట్టావు? ఎవరైనా చూస్తారని భయపడ్డావా? ఇలాంటి



సాహసకార్యాలు చేసేధైర్యం లేదన్నమాట' అనాడు హేళన చేస్తున్నట్లు

"సాహసంకాదు ఏంకాదు జరిగింది.' అంటూ క్లుప్తంగాఅంతా చెప్పాను అక్క డక్కడ కొన్ని విషయాలు మరుగుపరుస్తూ "ఒకవేళదిగి ఊల్లోకి వెళ్ళిపోయిం దేమో" అన్నామళ్ళీ.

"అదాసంగతి. అయితే ఆఅమ్మాయి కోసం ఇప్పుడెక్కడని వెతుకుతాం. తరువాత నెమ్మదిగాచూద్దాంలే. ముందలా బయటికి పోయి కాఫీఫలహారం తీసుకుందాం. కడుపు కాలిపోతుంది" అన్నాడు నాచెయ్యిపట్టుకు నడుస్తూ.

సరే ఆరోజంతా బెజవాడలోనే గడిపాం మాటల సందర్భంలో వాడగ్గర నాలుగు వేలరూపాయలున్నట్టు వాడికి తెలిసింది.

"ఇప్పుడేంచేస్తావు?" అన్నాడు.'

నిజానికి ఏంచెయ్యాలోనేనూ నిర్ణ యించుకోలేదు. ఆసంగతే వాడితో చెప్పాను.

"చూడు, నేనాసలహా యిస్తాను నీకిష్ట మైతే ఆచరించవచ్చు లేకపోతే మానుకో వచ్చు" అన్నాడు వాడు

"సరే అదేమిటో చెప్పు" అన్నాడు.

• "తెల్లవారేసరికి రాధా నువ్వూ ఇంట్లో కనిపించకపోవడంతో, మీరిద్దరూకలిసి

అవాతుగువేల రూపాయలూ వట్టుకు పారిపోయూరని మీవాళ్ళు నిర్ధారణ చేసు కుంటారు.

"ఇప్పుడు నువ్వొక్కడివి ఏగోబుద్ధి ధుంతుడిలా 'రాధనాకు దొరకలేదు,కాబట్టి వెనక్కివచ్చేశాను' అంటూ అంటూ డబ్బు తీసుకెళ్ళివాళ్ళ చేతులలో పెట్టినా నీమీాద వాళ్ళకి కలిగిన దురభిప్రాయం మాసిపోదు. వాళ్ళ అభిప్రాయంతోటి నీకు సంబంధం ఏమిటనీఅలాగేవుం డావనుకో, మీాబావగారు ఏఅరవై డబ్బై రూపాయలవుద్యోగమోచూపి స్తారు. అదిచేసుకుంటూ ఎదుగూ బొదు గూలేని బ్రతుకు బ్రతుకుతూ పడివుం డాలి. అదీకాకుండా నీవు ఒకప్పుడుడబ్బు తీసుకుని పరారీ అయిపోయూవనీ, వీలయితే చెల్లెలిని నాశనంచేయడానికి ప్రయ త్నించిన దుర్మార్గుడవనీ, మీబావగారిలో కలిగిన ద్వేషం నిన్ను కళ్ళెదురుగాచూ స్తుంటే మరీ విజృంభించవచ్చు. హాయిగా ఈడబ్బు పట్టుకుని మద్రాసుపోదాం. అక్కడమనశంకరం ఏదో బిజినెస్‌కంపె నీలో పనిచేస్తున్నాడు నన్నుకూడా రమ్మన మని చాలాసార్లు వ్రాశాడు. ఇప్పుడేడబ్బు పట్టుకవెళ్ళి వాడిసహాయంతోనువ్వే ఏదైనా బిజినెస్ చేసుకుని, బాగా రెండు చేతులా గడించాక మీఅక్కయ్య దగ్గరకివెళ్ళినా అవిడనిన్ను అగౌరవపరచదు డబ్బులో మునిగి తేలుతున్న నిన్ను చూసి మీవాళ్ళు గతంలో జరిగింది మరచి పోతారు ప్రయో జకుడవైన నిన్ను గౌరవించి అభిమానించ వచ్చును కూడా

"ఆలోచించుకో ఇందులో నాస్వార్థం ఏమీ లేదు. రమ్మంటేనీతో కూడ మద్రాసు వచ్చిశంకరంతో అన్నివిషయాలూ మాట్లా డుతాను నాకూ అక్కడకొంత పనివుంది ఎప్పటికప్పుడే వెళ్దాం వెళ్దాం అనుకుం టూనే అశ్రద్ధ చేస్తున్నాను.

"అయినా ఏ చిన్న వుద్యోగమోచేసు కుంటూ గానుగెద్దు బ్రతుకు బ్రతికేజీవితం కంటే ఎదురయిన అవకాశాలని వినియోగించుకొనిజీవితం అందించే ఆనందా లన్నీ అనుభవించాలని నీకుమాత్రం లేదా, ఏమంటావు?" అన్నాడు.

నేనూ చిన్నప్పటినుండి ఆస్నేహితు లతో అన్నిరకాలుగా తిరిగినవాడినే. అందుకే వాడిమాటలు నాకు నచ్చాయి ఏదో వ్యాపారంచేసి లక్షలుగడిద్దామని కాక పోయినా ఆమహాపట్నంకూడా చూసి అక్కడిఅందాలన్నీ అనుభవిద్దా నిశ్చ యించుకున్నాను చేతిలో డబ్బులయిపో తేఏదో ఓ వుద్యోగం అక్కడే దొరక్క పోతుందా అనుకున్నాను అదే వాడికిచెప్పాను. ఆరాత్రేమెయిలెక్కి ఇద్దరం మద్రాసు చేరుకున్నాం.

ఇక్కడమా శంకరం ఒంటరిగానే వుంటు న్నాడు వాడిగదిలోనే మేమూ మకాం పెట్టేశాం

నాచేతఏదో బిజినెస్‌పెట్టిస్తానని కొంత డబ్బుఖర్చుచేయించాడు శంకరం.అందుకోసం ఎవరెవరికో పరిచయం చేశాడు. వాళ్ళతో విందులు వినోదాలు కాలక్షేపం బాగానే అయ్యేది క్రమంగా నేనువచ్చిన పని మరిచిపోయి ఆవినోదాలలో నేమునిగి పోయూను దాదాపు నాలుగైదు నెలలు నాకు కలిగిన కోర్కె లన్నీ తీర్చుకున్నాను నాతోపాటు నాస్నేహితులూను హరించి క్రమంగా చేతిలో డబ్బు అయి పోయింది స్నేహితులు కూడ మును పటిలాగా చుట్టూ మూగడం మానేశారు. డబ్బు అయిపోయిందనీ, ఏదైనా వుద్యో గం చూపించమనీ శంకరాన్ని వాళ్ళని బతిమాలుకున్నాను. 'అలాగేరా ప్రయ త్నాలుచేస్తున్నాం మరి ఉద్యోగాలు అంత తేలికగాదొరుకుతాయూ' అంటూ విసుక్కునే వారు క్రమంగా తిండికికూడ ఇబ్బం పడవలసిన రోజులొచ్చాయి దగ్గరున్న చిన్నచిన్న వస్తువులన్నీ అమ్మేశాను, అవీ అయిపోగానే స్నేహితులు పూర్తిగా విడిచి పెట్టేశారు విచ్చలవిడి జీవితానికి ఫలి తంగా వంటినిండా జబ్బులూ నేనూ మిగిలాం

నాలుగురోజుల క్రిందట ఓనాడు రాత్రి వళ్ళుతెలియని జ్వరం వచ్చింది. డాక్టరు దగ్గరి కెళ్ళి మందు తెచ్చుకోడానికి కూడా చేతిలో డబ్బులేకపోయింది. నా దౌర్భాగ్య స్థితికి నేనే కుళ్ళి కుళ్ళి ఏడ్చాను.

ఇన్నాళ్ళూ నాడబ్బు తిని వుండడం చేతనేమో, శంకరానికి జాలేసిందిలావుంది. నన్ను తీసుకొచ్చి ఈ అస్పత్రిలో పడేశాడు.

ఇప్పుడు నా పరిస్థితి నాకే జాలికలిగి స్తుంది శరీరంలో భరించలేని బాధ చచ్చి పోతానేమో ననే భయం అయినవాళ్ళెవరూ దగ్గరలేకుండా ఇలాదిక్కుమాలిన చావు నాకు వ్రాసిపెట్టి వుంది కాబోలుననేబాధ. నాకీదురవస్థ కలగడానికి కారణం ఏమిటా అని ఆత్మవిమర్శ చేసుకుంటే, ఆనాడు రాధని వెంబడించడమే ననిపిస్తుంది. అందు చేతనే కదా నేను మోహన్‌ని కలుసుకోడం మద్రాసు రావడం జరిగింది.

రాధని తలుచుకుంటూంటే, ఆది లోనేనామెకి చేసినఅన్యాయాలు ఒక్కొ క్కటే నా కళ్ళ ముందు నిలబడి వికృతంగా నన్ను పలకరిస్తున్నట్లనిపి స్తుంది. అడుగడుగునా ఆమె జీతం కష్టాల పాలు చేసిన నాకు ఈబాధలు శిక్ష తగినదే అని పిస్తుంది. అయినా నేనెంత శిక్ష అనుభవించినా దానివల్ల రాధకి జరిగే మేలేమీా వుండదు. ఆమె కష్టాలకి కారణ మైననేను, మీా అందరికీ ఆమె ఎడ దురభిప్రాయం అసహ్యం కలిగించిన నేను ఎలాగైనా ప్రయత్నించి మీారంతా తిరిగి కలుసుకొని, రాధ హృదయమర్పించిన ఆ వేణుగోపాల రావుతో ఆమె వివాహం జరి గేలా చూసిందాకా, నాకు శాంతి వుండదు నా ఈ రెండవకోరిక ఎంతవరకు నెరవేర్చ తుందో నేనే వూహించలేక పోతున్నాను. అసలు అవుత్తరంలో వ్రాసినట్లు అతను మీాదగ్గరకి వచ్చాడా? అతను వచ్చే సరికి జరిగిన ఘోరం తెలుసకొని మనస్సు విరిచేసుకున్నాడేమోనని తలుచుకుంటూం టేనే భయం వేస్తుంది. రాధకి సర్వ సుఖాలు కలిగేలా అనుగ్రహించమని నేను ఆ సర్వేశ్వరుని ప్రార్థించని క్షణంలేదు.

రాధకి పార్వతిని మించిన స్నేహితులెవరూ లేరనుకుంటాను. ఒకవేళ ఆమె దగ్గరికే వెళ్ళిందేమో. అక్కడలేకపోయినా పార్వతికి అన్ని విషయాలూ తెలుస్తాయని ఆమెను కలుసుకుంటే రాధ జాడతెలియ వచ్చునని నాకనిపిస్తుంది మీరు వెంటనే బయలుదేరి వెళ్ళి ఆమెని కల్సుకోండి

ఈ దారుణమైన వ్యాధినుండి బయట పడి బ్రతికుంటే నేను స్వయంగా వచ్చి మీ అందరినీ క్షమార్పణ కోరుకుంటాను. మీకు, అక్కయ్యకు నా నమస్కారములు

ఇట్లు,
అంజనేయులు

ఉత్తరం చదువుతున్నంతసేపూ వేణు అంతరంగంలో అలలుగా లేస్తున్న ఆగ్రహం, బాధావీచికలు వదనంలో ప్రతిబింబిస్తూంటే, తనో మహత్కార్యం సాధించగలిగినట్లు తృప్తిగా నిట్టూర్పాడు శ్రీరామ్.

ఉత్తరం తిరిగి మడతలు పెడుతూ,

"నేనివాళే బయలుదేరి హైదరాబాద్ వెళ్తాను ఇంత ఆలస్యంగా వెడుతున్నాను.

నిరీక్షణ

రాధ అక్కడుంటుందంటావా? ఏ అఘాయిత్యం చెయ్యలేదు కదా అని తలుచుకుంటూంటేనే వళ్ళు జలదరిస్తోంది" అన్నాడు బాధగా కళ్ళు మూసుకుంటూ.

"నువ్వలా అధైర్యపడకు. ఆమె అక్కడే క్షేమంగా వుంటుంది. వారం రోజులనాటికి ఆమెతో కలిసి సంతోషంగా తిరిగివస్తావు" అన్నాడు అభిమానంగా స్నేహితుని భుజం చుట్టూ చేయివేసి.

"సరే నేనీవుత్తరం పోస్టు చేయిస్తా". అన్నాడు శ్రీరామ్, వేణు బట్టలు సర్దుకుంటూంటే

"ఉండు. నేనూ ఓ నాలుగుముక్కలు వ్రాసియిస్తాను. ఆ వుత్తరం కూడా అందులోనే పెట్టేసి పోస్టు చేయించేయి". అంటూ ప్రకాశరావుకి వుత్తరం వ్రాస్తూంటే,

"ఆ చేత్తోనే నర్సింగ్ హోంకి కూడా వారం రోజుల లీవుకి అప్లై చేస్తూ వ్రాయి. నేను రేపు వెళ్ళి ఇస్తాను." అన్నాడు శ్రీరామ్.

రాత్రి రైలు వేళదాకా శ్రీరామ్ స్నేహితుడికూడానే తిరుగుతూ, ఉండివుండీ నిరాశా పథంవైపు పరుగులు తీస్తున్న అతని మనస్సుని మళ్ళించి, ఉత్సాహాన్ని సంతోషాన్ని కలిగించడానికి ప్రయత్నించాడు. ట్రైను కదలబోతుండగా "విష్ యూ ది బెస్ట్ లక్". అంటూ మృదువుగా వేణు చేయి వదిలేశాడు

"థ్యాంక్స్" అన్నాడు వేణు నవ్వడానికి ప్రయత్నిస్తూ.

* * *

గేటు తీసుకుని లోపలికి వస్తున్న పరిచిత వ్యక్తి ఎవరా అని ఆలోచిస్తూ వీధివరండాలోకి వెళ్ళిన రఘుకి అతన్ని ఎప్పుడో ఎక్కడో చూసినట్లనిపించింది. కాని సరిగ్గా జ్ఞాపకం రావడంలేదు. అసలతను ఎవరింటికోసం వెతుక్కుంటున్నాడో కనుక్కుందామనుకునేంతలో అవతలివ్యక్తే ముందు పలకరించాడు.

"మీరేనా రఘునాథరావుగారు". అంటూ.

"ఔనండి. రండి కూర్చోండి" అంటూ సాదరంగా ఆహ్వానించి, అతను చెప్పబోయేది వినడానికి సిద్ధంగావున్నట్లు కూర్చున్నాడు. ఇంతసేపు ఆ వ్యక్తితో తనకిగల పూర్వ పరిచయాన్ని గురించి

In a

man's


world



SOLE DISTRIBUTORS: SPENCER & Co., LTD.

జ్ఞాపకం తెచ్చుకో డానికి తీవ్ర ప్రయత్నం జరిపిన మీదట అతని మస్తిష్కంలో ఒక్క మెరుపు మెరిసినట్లయింది. అయినా ఔనోకాదో అతనేం చేస్తాడో విందామని కుతూహలంగా చూశాడు.

''మనంయిద్దరికీ పూర్వపరిచయం ఏమీ లేదు. కాని నేను అన్వేషిస్తున్న వ్యక్తిని గురించిన సమాచారం మీవల్ల ఏమైనా తెలుస్తుందేమోనని వచ్చాను. నాపేరు వేణుగోపాలరావు''. అని అతనంటూంటే



''ఉండండి మా ఆవిడను కూడా పిలుస్తాను. తనకింకా ఎక్కువ సంగతులు తెలుస్తాయి.'' అంటూ ముప్పిరి గొనిన ఆనంద ఆశ్చర్యాలు మిళితమైన స్వరంతో, ''పార్వతీ పార్వతీ,'' అంటూ భార్యని పిలుస్తూ పరుగు లాంటి నడకతో వంటింటి వైపు వెళ్లాడు రఘు.

''పార్వతి, రఘునాధరావు. .. .. నేను సరిఅయిన దగ్గరికే వచ్చాను. కానివీళ్ల వల్ల ఎలాంటి కబురువినవలసి వస్తుందో. తనుచెప్పలేక భార్యను పిలుస్తున్నాడేమో అతను అసలు రాధ ఇక్కడికి వచ్చిందో లేక ఏఅఘాయిత్యానికైనా . ...''ఇంక ఆపైన ఆలోచించలేక దీర్ఘంగా విశ్వసించి అదురుతున్న గుండెలతో వారి రాకకై ఎదురు చూస్తూ కూర్చున్నాడు వేణు

భర్త చెప్పినది విని ఇది కలానిజమాఅనె భావం మనసులో మెదలగా, నిజమే కావాలని వేయిదేవుళ్లకు మొక్కుకుంటూ చేతిలో పని ఎక్కడిదక్కడ వదిలేసి పరుగు పరుగున సావిట్లోకి వచ్చింది పార్వతి భర్త వెంట

పార్వతి వచ్చి కుర్చీలో కూర్చోగానే.

''మీకు రాధ అనే ఒక స్నేహితురాలుంది కదూ.'' అన్నాడు వేణు

''ఔను ఏం '' అంది సూటిగా అతని కళ్లలోకి చూస్తూ.

''తనిప్పుడెక్కడుందో చెప్ప గలరా?'' అన్నాడు వేణు దోషిలా తలవంచుకుంటూ.

''ఏం ఇంతత్వరగా జ్ఞాపకం వచ్చింది'' ఆమె ఎంతమామూలుగా ఉందామనుకొన్నాకున్నా ఆస్వరం కొంచెం కటువుగానేవుంది.

''జరిగిందంతా వింటే మీరే అర్థం చేసుకో గలరు అసలు మొదటిది చెప్పండి రాధ వునికి మీకు తెలుసా? తను క్షేమంగానే వుందికదూ''. అన్నాడు ఆత్రంగా. ఆమెనుండి ఎలాంటి సమాధానం వినవలసి వస్తుందోనని భయపడుతూనే.

(సశేషం)

తాతగారూ, తాతగారు అంటూ మీచేత కథలు అవి చెప్పించుకుంటున్నారు. మాకు మాత్రం పెద్దదిక్కు ఎవరున్నారు, మా కిబ్బంది అని ఎంతమాత్రం సందేహించ కండి" లీలకూడ బలవంతంపెట్టింది.

"ఏమిటి కామేశం, ఏదో ఒకరోజు వుండిపోదామని వచ్చినవాణ్ణి యిలాబలవంతం పెట్టడం ఏమన్నా బాగుందా?"

"తప్పేముంది మేష్టారు! యీ వృద్ధాప్యంతో చీకు,చింతా లేకుండా రోజులు గడపండి, యింకమీరు నామాటకాదనడానికి వీలు లేదు."

ఏదో యింకా అనబోతున్న మేష్టారికి మాట్లాడ్డానికి అవకాశ మివ్వకుండా వెళ్ళిపోయాడు కామేశం.

* * *

ఉదయమేలేచి కాలకృత్యాలు పూర్తి చేసుకుని. జపం ముగించి, కాఫీ ఫలహారాలు చేస్తారు అవధానిగారు. కాసేపు కామేశం పిల్లల్తో ఆడుకుని, తోటలోతిరిగి తోట వాలికి సలహాలిస్తూ, చదువుకుంటూ, పన్నెండు గంటలవరకు కాలక్షేపంచేసి, భోజనంచేసి, విశ్రాంతి తీసుకునిలేచి, కాఫీ త్రాగి, సాయంకాలం పిల్లలు స్కూలి వించి తిరిగిరాగానే వాళ్ళ కబుర్లువింటూ, వాళ్ళకి కథలు చెప్తూ కాసేపుగడిపి, ఓఅరగంట అలా షికారువెళ్ళి, ఆఫీసునించి

పడగనీడ

(34వ పేజీ తరువాయి)

యింటికి వచ్చిన కామేశంతో కాసేపు మాట్లాడి, భోంచేసి, ఏదో పుస్తకం చదువుతూ నిద్రపోవడం — అవధానిగారి దినచర్య.

ఆయనకి ఆవయసుతో వేళపట్టున శుభ్రమైన తిండితినడం, మనుషులు లేని కొరత, ఆ ముద్దుముచ్చట్లు కామేశం పిల్లల ద్వార తీరడం, రామంలేనిలోటు కామేశం తీర్చడం అంతా బాగానేవుంది. చీకు చింతా లేకుండా వెళ్ళిపోగసాగాయి రోజులు. లీల, కామేశం కురిపిస్తున్న ఆదరాభిమానాలతో దీనికి లోటులేకుండా సుఖంగాఉన్నా, మేష్టారి మనసు అప్పుడప్పుడు ఎంతో బాధపడేది. దానికి కారణం సూర్యం!

సూర్యాన్ని చూసినప్పుడల్లా అవధానిగారి హృదయం ఆవేదనతో కుమిలిపోయేది. దైన్యంగా, నీరసంగా, అలసటతోకూడిన ఆ మొహం చూసినప్పుడల్లా ఆయన హృదయం ద్రవించేది ఎలాంటివాడు యెలా అయిపోయాడు? సూర్యంతో మాట్లాడడానికే అవకాశం చిక్కలేదు మేష్టారికి. వచ్చిన నెలరోజులలోనూ ఎంతలేదన్నా అయిదారుసార్లు సూర్యం యింటికి వచ్చాడు. కామేశం యింకా లోపలఉండగా అతను చూసి అవధానిగారు గబగబ గదిలోంచివచ్చి ఆరాటంగా ఏవో ప్రశ్నలు వేసేలోపలే, కామేశం వచ్చేసేవాడు. చెప్పినపని చేయ లేదనో, తప్పులు చేశాడనో, దేనికోదానికి తలవాచేట్లు చివాట్లుపెట్టి పంపేవాడు. ఖిన్నుడై తలవంచుకువెళ్ళే సూర్యాన్ని చూసి అవధానిగారి మనసు క్షోభించేది.

నిజంగా సూర్యం పనిచెయ్యకా, చేతగాదా లేక కామేశం ఊరికినే కేకలు వేస్తున్నాడా? ఏది తెలిసేదికాదు. ఏమయినా అంత కఠినంగా, నిర్దయగా, అతనూ మనిషే, అవమానిస్తే బాధపడే హృదయం అతనికీ వుంటుందన్నమాట మరచి, తన క్రింద గుమస్తా అయినంతమాత్రాన అంత అధికారం చెలాయించడం, అంత కఠినంగా మందలించడం అవసరమేమో అనిపించి కామేశంమీద ఏహ్యం కలిగేదీ ఆక్షణంలో.


కాని, ఆయనమీద, తోటవాళ్ళమీద, ఆఖరికి నౌకర్లమీద కనపరే మంచి, మర్యాదచూసే, సూర్యంమీద ఆదాకుడంతటికీ కారణం సూర్యంలో లోపమేమోవో, ఆఫీసరుగా తబాధ్యత అతను నెరవేరుస్తుండన్నాడేమో, కామేశాన్ని అనుమానించడం సరిగాదేమో అనిపించేది మరిక్షణం.

ఏమైనా చిన్ననాటి సహపాఠం గదా, అంత మరీ కఠినంగా మందలించకుండా, చనువుగా, అభిమానంగా చెప్పకూడదా అనిపించేది. యింతకి తనిక్కడికి రాకపోయుంటే, కామేశం ఇంట్లో మకాం పెట్టకుండా వుంటే, సూర్యం అనుభవిస్తున్నపాట్లు చూడక్కరలేక పోయేదేమో! సూర్యం గురించిన బెంగ ఆయనలో రోజురోజుకి యెక్కువ కాసాగింది!

"నమస్కారం మేష్టారు!" బీచిలో వంటరిగా పరధ్యానంగా కూర్చున్న అవధానిగారు సూర్యం పలకరింపు విని సంతోషంతో పొంగిపోయారు.

"రా, రా, సూర్యం! యిలా వంటరిగా కలుసుకు మాట్లాడాలని ఎన్నాళ్ళనించో అనుకుంటున్నాను! వీలే కుదరడంలేదు కూర్చో!" అప్యాయంగా చెయ్యిపట్టుకుని ప్రక్కన కూర్చీ పెట్టుకున్నారు.

"ఏమిటి సూర్యం! యిలా అం



పడగనీడ

పోయావు? నువ్వెంతో పైకి వెళ్తావను కునేవాడిని యిలా కామేశం క్రింద గుమస్తాగా చూస్తానని ఎన్నడూ అనుకోలేదు." బాధనంతటి వెళ్ళగక్కారు అవధానిగారు.

"ఏమిటీ మేష్టారు, మనం అనుకున్నవి అనుకున్నట్లుగా జరిగితే యీ ప్రపంచం యిలా ఎందుకుంటుంది? నోట్లో అక్షరం ముక్కలేని కామేశం కలక్టరవగాలేనిది, నేను గుమస్తానవడంలో ఆశ్చర్యమేముంది?" జీవంలేని నవ్వు నవ్వాడు సూర్యం.

"అదే నన్ను బాధిస్తున్నది! యింతకీ నువ్వు చదువెందుకు మానావు?"

"ఏం చెయ్యడం మాష్టారూ? మా యింటి సంగతి మీకు తెలుసుగదా! మా నాన్నగారి జీతంమీదనే ఆధారం, అలాగే పదీ రోజులు నెట్టుకొచ్చేవాళ్ళం. నాన్న గారు ఎన్నికష్టాలు పడయినా నన్ను పెద్ద చదువులు చదివించి, పెద్ద ఉద్యోగస్తుని చెయ్యాలని ఆరాటపడేవారు బ్రతికివుంటే సాధించేవారేమో! నా దురదృష్టం కొద్ది నేను యింటర్ రెండో సంవత్సరం చదువు తుండగానే గుండెపోటువచ్చి సంసారభారం నామీద మోపి వెళ్ళిపోయారు. యిద్దరు చెల్లెళ్ళు, తమ్ముడు, తల్లి, విధవక్క గారు యింతమందిని పోషించాలి ఏం చెయ్యను? చదువుదామని అభిలాషవున్నా రోజులు గడిచే దెలాగా? యింటర్ పాస్ కాగానే అతికష్టంమీద, అతిప్రయాసతో యీ ఉద్యోగం సంపాదించుకున్నాను. ఇంటిలో ఒక భాగం అద్దెకిచ్చి ఆ డబ్బుతో నా జీతంతో, మా అక్కయ్య చుట్టు ప్రక్కల చిన్నపిల్లలకి ట్యూషన్‌చెప్పి సంపాదించే ఆ కొద్దిపాటి డబ్బుతో యెలాగో రోజులు వెళ్ళదీస్తున్నాను. యిప్పుడు చదువుకుంటున్న తమ్ముడు, పెళ్ళికావల్సిన చెల్లెలేగాక, నా భార్య, ఒక అబ్బాయి, రేపో మాపో యింకో పసికందు...యిదీ నా సంసార పరిస్థితి మేష్టారూ!...ఏం చెయ్యమంటారు? ఒక్క తెలివితేటలుంటేసరా అదృష్టముండాలి....అదృష్టం దేనికయినా న్యాయాలు ఫైనలు ఒక్కసారి ఫేలయ్యి యింటర్, బి. ఏ పార్టులవారీగా ప్యాసై అయిన కామేశాన్ని అదృష్టం వరించింది గాబట్టి అతను అలా పైకెళ్ళాడు!"

"అంతే అదృష్టం బాగుండబట్టే ఐ. ఎ. ఎస్. కి కట్టి సెలక్టయి నాలుగేళ్ళలో కలక్టరయి కూర్చున్నాడు"

"అయితే సూర్యం నేనొకటి అడుగుతాను ఏమనుకోకుండా చెప్పు నిన్నెందుకు కామేశం అస్తమానం అలా కేకలువేస్తాడు! నీకు నిజంగా యీపని చేతగాదనా! చెయ్యలేక పోతున్నావా!"

విషాదంగా నవ్వాడు సూర్యం. 'ఏం చెప్పమంటారు మేష్టారూ! ఏణ్ణర్థం క్రితం వరకు చేసేది గుమస్తాపని అయినా సుఖంగా వుండేవాడిని. కనీసం ఆఫీసుగొడవలు నన్ను బాధించేదిగావు. యీ కామేశం వచ్చిన దగ్గర నించి నా బ్రతుకు దుర్భరమై పోయింది. వచ్చినవెంటనే చిన్ననాటి సహపాఠి గదా ఏదైన సహాయం పొందవచ్చని ఆశించి ఆనందంగా, అభిమానంగా చూడడానికి వెళ్ళాను. నన్నుచూసి మొహం చిట్లించి ముభావంగా 'ఆహా. అలాగా' అంటూ ముభావంగా మాట్లాడాడు యిహ ఆ తర్వాత నన్ను ఎలాగే అలాగ ప్రతిదానికినా తప్పుపట్టి ఏదోవంక ఎంచి అందర్లోనూ చిన్నపుచ్చావిలి చూస్తాడు. ఏ ఆఫీసర్నూ, ఏ గుమస్తానీ కనీసం బంట్రోతునైన ఈవిధంగా కించపర్చరేమో! అసలేనైనా ఒక్కనాడేతప్పు మిగతా అందరితోనూ మామూలుగానే వుంటాడు. నన్నుమాత్రం ప్రత్యేకించి ఎన్నివిధాల బాధలు పెట్టాలో అన్నివిధాల పెడుతున్నాడు ఒక పూట శలవకోసం నానా అగచాట్లు పడాలి. ఒకసారి మా అబ్బాయికి ప్రాణంమీదకివస్తే డాక్టర్ దగ్గరకి తీసుకెళ్ళడానికి ఒకరోజు శలవు తీసుకుంటే ముందు పర్మిషన్ లేకుండా శలవు తీసికున్నానని నానాకంగారు చేసి ఆరోజుజీతం కోసేసాడు క్రితం ఏడు నా భార్య ప్రసవించేరోజు ఆస్పత్రికి తీసుకెళ్ళడానికి శలవు కావాలంటే వీల్లేదన్నాడు. నాకు శలవు వుందిగాబట్టి తప్పనిసరిగా కాగితం మీద శలవుకోరి యిచ్చి వెళ్ళిపోయాను

మిగతా 66

అనుమతి లేకుండా, వద్దాన్నా శలవు పేసుకున్నందుకు వార్నింగ్ యిస్తూ నా పర్సనల్ ఫైల్లో కెక్కించాడు. యిలా ఎన్నని చెప్పడం! యితర సెక్షన్ల పనులు కూడ నాకు చెప్పి చేయులేదని తిడ్తాడు. కామేశంచేత చివాట్లు తినడం ఇష్టలేక అక్కడికి అందరి కంటె ఎక్కువగా శ్రమిస్తాను అయినా తిట్లు తప్పవు. యీ భాధలన్నీ భరించలేక, వున్న స్వంత ఊరు, స్వంత యిల్లు కూడ వదలుకోడానికి యిష్టపడి బదిలీకోసం రెండుసార్లు బుట్టదాఖలు చేశాడు. ఇంక యీ ఉద్యోగం మానడం ఒక్కటే గతి! యిది కా[illegible]కుని యీ సంసారం యీదడం యెలా? అందుకే అన్నీ భరిస్తూ, పౌరుషం చంపుకుని బ్రతుకెలాగో యీడుస న్నాను. కామేశం తిట్లు మొదట్లో భాధపెట్టడం లేదు. నాలో చీము, నెత్తురు ఏనాడో హరించిపోయాయి అందుకే కామేశం నీడని యింకా యిలాగ బ్రతక గల్గుతున్నాను."

విషాదంగా, దైన్యంగా, నిరింకినట్లున్న [illegible]తో సూర్యం చెప్పిన మాటలకి అవధాని గారి హృదయం కుమిలిపోయింది.

"ఎందుకంత కక్ష కామేశానికి? ఏం చేశావని నువ్వు?"

"ఎప్పుడో చిన్నప్పుడు పెంచుకున్న పగ, కక్ష యిలాతీర్చుకుంటున్నాడేమో! అంతకన్న కారణమేం కనపడదు నాకు, మీరు వచ్చిందగ్గరనుంచి, ఈ రెండునెలలనించి నాపట్ల మరీ క్రూరంగా ప్రవర్తిస్తున్నాడు, మేష్టారు!"

"నిజంగానా!" జాలిగా, ఆశ్చర్యంగా అడిగారు అవధానిగారు.

"అవును మేష్టారూ, యిదివరకటి కంటే యిప్పుడు మరీ తిట్లెక్కువయాయి.... పోనిండి, రోజూవుండే గొడవే యిదంతా. భాధపడి ప్రయోజనం లేదుగాని పదండి. ఒక్కసారి మాయింటికి రండి. యిక్కడే దగ్గరే మహారాణిపేటలో"

"పద, ఎన్నాళ్లనించో వద్దామనుకుంటున్నాను, వీలుపడిందికాదు. ఎప్పుడూ ఏదోసాకుతో కామేశం పంపకుండావున్నాడు'

అవధానిగారు లేచినిలబడ్డారు.

"అయితే మేష్టారు, మీరేమిటి కామేశం దగ్గర యిన్నాళ్లుండి పోయారు? కామేశానికి మీమీద యింత గౌరవాభిమానాలు యెలా వచ్చాయి? మిమ్మల్ని గౌరవంగా చూస్తున్నాడా?" త్రోవలో అడిగాడు సూర్యం.

"అదేనోయి సూర్యం; యీ కామేశం



సంగతి నాకేం అర్థంకాకుండావుంది. నన్ను చూసింది మొదలు యెంతో అభిమానం కురిపించి వదలకుండా యింటికి తీసుకు వచ్చాడు. యెంత చెప్పినా వినకుండా నన్ను వుండమని పదేపదే ప్రాధేయపడుతూ వుంచ కున్నాడు. భార్యాభర్త లిద్దరూ యెంతో గౌరవాభిమానాలు చూపుతున్నారు. స్వంతు కొడుకుకంటే యెక్కువ అభిమానిస్తు న్నాడు. చిన్నప్పుడు యెన్నడూ గురువుగా నన్ను గౌరవించనివాడు యీనాడు నన్నలా అందలం యెక్కించి యింత ఆప్యాయత యెందుకు కనబరుస్తున్నాడో అర్థంకాకుండా వుంది. మళ్లానానుంచి ఏ ప్రయోజనమూ ఆశించినట్టు కనబడదు నావల్ల తనకే ఉపకారం లేదు. ఆఖరికి యింట్లోవుంటు న్నానని పిల్లలకి చదువైనా చెప్పబోతే 'మీకెందుకు శ్రమమేష్టారూ, వాళ్లకి వారే ట్యూటరే వున్నాడని' అదికూడవద్ద న్నాడు. నేనెంత పట్టుదలగా వెళ్లబోతా నన్నా వదలడం లేదు. యీనడిమంత్రపు సిరి మరినాకెన్నాళ్లుంటుందో!'.

''పోనిండి మేష్టారు, మీకీవృద్ధాప్యంలో ఆసరాకల్పించడానికే దేవుడు కామేశానికి యీ బుద్ధిపుట్టించాడేమో! . రండి,మేష్టారూ యిదే మాయిల్లు.'' అంటూ దారితీశాడు సూర్యం.

చిన్న డాబాయింట్లో, ఒకప్రక్క సందు లోంచి వెనక భాగంలోకి నడిచారిద్దరూ. యింట్లో అడుగుపెట్టిన మేష్టారికి సూర్యం యింటి పరిస్థితి ఎంత హీనంగావుందో యెవరూ చెప్పనక్కరలేకుండానే బోధపడింది. ఇంట్లో అందరిని పిలిచి పరిచయం చేశాడు సూర్యం.

''రాకరాక వచ్చారు మేష్టారు! యివాళ మా ఆతిథ్యం స్వీకరించి వెళ్లండి. కామేశం లాగ పంచభక్ష్య పరమాన్నాలు పెట్టలేను గాని, యేదో మాకు కలిగినదానితో మేం తినేదే యింత అభిమానం కలిపిపెట్టడమే నేను చేయగలిగింది!'' శుష్కహాసం చేసి సూర్యం అన్నమాటలకి అవధానిగారు నొచ్చుకున్నారు.

''అదేమిటి, సూర్యం! నేనేమైనా మొదటి నించి రాజభోగాలకి అలవాటు పడ్డవాడినా నువ్విలా మాట్లాడితే నాకుచాలా కష్టంగా ఉంటుంది!''

ఆరాత్రికి సూర్యం యింట్లో భోంచేసి, అతనితో తనివితీరా కబుర్లు చెప్పి ఆల స్యంగా యిల్లుచేరారు అవధానిగారు.

''ఏం మేష్టారూ, యివాళ యెక్కడికి వెళ్లారు? యింత ఆలస్యమైంది'' గుమ్మం లోనే పలకరించాడు కామేశం.

''ఏంలేదు, త్రోవలో సూర్యం కనిపించి యింటికి తీసికెళ్లి,వదలకుండా భోజనంతిని పించాడు. అంచేత ఈ ఆలస్యం అయింది.''

కామేశం మొహంలో రంగులు మారాయి. 'సూర్యమా' మొత్తానికి ముద్దుల శిష్యుడింటికి వెళ్లారన్నమాట, విందు చేశాడా? ఏమంటాడు! కన్నీటిగాథయే కరువు పెట్టాడా?''

''విందులు చేయడానికి అతనేమన్నా నీలా భాగ్యవంతుడా, పాపం చాల దీనంగాఉంది అతని పరిస్థితి. వినలేకపోయాను''


''ఏమంటాడు ? నా గురించేమన్నా దుమ్మెత్తిపోశాడా?''

''చూడు నాయనా, పేదవాడికోపం పెదవికి చేటన్నారు! ఆసంగతి అతనికి బాగా తెలుసు ఏమనగలడు? అందులోనూ నీమీద! నేనే భరించలేక పోతున్నాను, అతని స్థితిచూసి! అతను నాప్రియశిష్యుడని నువ్వే అంటున్నావు? అందరికీ తెలుసు ఆ సంగతి అందుకే, యీ రాత్రిబండికి నేను వెళ్లి పోదామనుకుంటున్నాను''

కామేశం మొహం వివర్ణమయింది. కొద్ది క్షణాలువుండి అదోలాగ నవ్వాడు.

''అయితే సూర్యం కోసం, మీరు బాధ పడ్డానికే నిశ్చయించుకున్నారన్నమాట !''


''చూడు కామేశం! నువ్వు పెద్ద అధి కారివి అందరూ నిన్ను ఆకాశానికి ఎత్తుతారు కాని నీ, నా సంబంధం వేరు. ఆచనువు పురస్కరించుకుని రెండు మాటలు చెప్పి వెళ్లిపోతాను అధికారం, ధనం యివాళ వుండి రేపుపోవచ్చు కాని మమత, అభిమానం అలా క్షణికాలు కావు. అందుకే సూర్యం కష్టాల్ని నేను చూడలేక పోతున్నాను. అందులోనూ, వాటికి నేను కారణం గావడం అసలు సహించలేను! అన్నిటా అదృష్టదేవత నిన్ను వరించింది. ఏదీ దక్కని నిర్భాగ్యుడు సూర్యం! అతన్నిచూసి జాలి పడడం మినహా ఏంచేయలేని అసమర్థుడిని! ఏకారణంతోచేసినా ఈ రెండునెలలు నన్ను ఎంతో ఆదరించావు, అందుకు నీ ఋణం ఎలా తీర్చుకోవాలో తెలియదు. గురువుగా నన్ను గౌరవించగలిగితే ఒక్క చిన్న మాట. సూర్యాన్ని తోటి మనిషిగా గౌరవించు, సానుభూతి చూపు .... వస్తా, నీకు, నీపిల్లలకి నా ఆశీస్సులు!', అంటూనే సంచి చేతపట్టుకుని బయటికి నడిచారు అవధానిగారు, ఎర్రబడిన మొహంతోచూస్తున్న కామేశాన్ని వదిలి.



మీ జుత్తును ఆరోగ్యంగా నిగనిగ లాడేలాగు వుంచుతుంది

బ్రిల్‌క్రీమ్

సర్వోత్తమ హేర్-డ్రెస్సింగ్





కేవలం బ్రిల్‌క్రీమ్ మాత్రమే

- చక్కగా జుత్తు దువ్వుకొనడానికి సాయపడుతుంది. జుత్తు జిడ్డు కాదు, చెదరి పోదు.
- చాలా పొదుపు అయినది, ఒక్కసారి రాస్తే చాలు రోజంతా జుత్తు రేగదు.
- దీనిలో చేర్చిన అద్వితీయమైన మిశ్రమము మాడును పోషించి, జుత్తును బాగా పెంచుతుంది.
- మీ జుత్తు యొక్క సహజ రంగును బయలు పరచును.

మీరు కూడా బ్రిల్‌క్రీమ్ ఉపయోగించడం మొదలు పెట్టండి

ప్రపంచమంతటా లక్షలాది మంది సొగసుకారులు ఉపయోగించేది.

వంటయింట్లో శశికి అన్నం పెడుతూఉండగా సత్యం యింటికి వచ్చేసాడు.

"ఆదేమిట్రా. అప్పుడే వచ్చేసావు?" శంకరయ్య అడిగాడు.

ఇంట్లో జరిగిన గొడవ తెలిసిపోతుందేమో నని మనసులో భయంగా ఉంది

"నీకు జ్వరమని యివాళ సెలవు పెట్టేసాను. ఆదేమిటి? శశికి యీ నీరసంతో నువ్వు పెట్టడం దేనికి? లలిత పెడుతుందిగా? నువ్వు జ్వరంతో లేవడం ఎందుకు? లలితా!" సత్యం కేక వేసాడు శంకరయ్య కంగారుపడిపోయాడు

"కోడలు పెట్టకేం కాని యీ ముద్దు తింటేగా. ఎవరు పెట్టినా తినదు."

"పోనీ నే పెడతాగాని నువ్వు వెళ్ళి ముందు పడుకో. చలిగాలి వేస్తోంది."

"పరవా లేదురా. నా ఒంట్లో నీరసంగాలేదు"

సత్యం మాట్లాడకుండా తండ్రిని లేవదీసాడు అక్కడినుంచి.

శంకరయ్యకి కొడుకుమీద వాత్సల్యంతో కళ్ళు చెమర్చాయి

ఏమయినాసరే ఎట్టి పరిస్థితులలోనూ శశిని కోడలు సరిగా చూడటం లేదన్న విషయం కొడుక్కి తెలియనీయకూడదు. తనకి వాడు చేసిన లోటే ముంది? కోడలు చిన్న పిల్ల. తను పట్టించుకో కూడదు.

కాని నేడో రేపో కోడలికి కాన్పవుతోంది. అప్పుడు శశి సంగతి యేమిటి? శశికి నిశ్చయంగా యింట్లోస్థానం ఉండదు.

శంకరయ్య ఆలోచనలకి పరిష్కారం లేక పోయింది.

* * *

పురిటికని లలితని హాస్పిటల్‌లో చేర్చాడు సత్యం. యింట్లో వంట అదీ శంకరయ్య చూస్తున్నాడు. సత్యం యింటికీ హాస్పిటల్‌కీ మధ్య తిరగ లేక సతమతమయిపోతున్నాడు. శంకరయ్యకి రోజులు భారంగా గడచిపోతున్నాయి. ఒక ప్రక్క తాత కాబో తున్నాననే ఆనందం! కాని మరొక ప్రక్క శశి స్థితి యేమవుతుందోనని బెంగ.

ఉన్నట్లుండి ఒకరోజు సత్యం తండ్రికి పిడుగు లాంటి వార్తలు వినిపించాడు.

"కోడలికి ఆపరేషను చేసారు. కాన్పు కష్టమయి పోయింది. పిల్ల బ్రతకలేదు తల్లి ప్రాణానికి భయంలేదుకాని యిక సంతానం కలిగే అవకాశం లేదుట"

శంకరయ్యకి మతిపోయింది. ఒక క్షణం అలాగే కొడుకు వంకలోకి చూస్తూ వుండిపోయాడు.

యేమిటిదంతా? తన శాపంకాని తగులలేదు కదా? శంకరయ్య తనని తాను క్షమించుకోలేక పోయాడు. తన వెర్రి ఆలోచనల ఫలితమే యిది! అనిపించింది తనని తనే నాశనం చేసుకున్నాడు. తన పాపమే యిది! శంకరయ్య గుండె పగిలేలా యేడ్చాడు.

పదిహేను రోజుల తరువాత లలితను యింటికి తీసుకొని వచ్చారు సన్నగా చీపురుపుల్లలా అయి పోయింది ఆమె కళ్ళు నిరాశకు నెలవులయిపోయాయి. అందరితో మాట్లాడటం తగ్గిపోయింది, యేదో

ఏరు ఎదురు వచ్చింది

(12వ పేజీ తరువాయి)

ఆలోచిస్తున్నట్టుగా చూపులు దైన్యమయిన కోడలి ముఖం చూస్తూ ఉంటే శంకరయ్య బాధ పట్ట లేకుండా ఉన్నాడు. ధైర్యంచేసి నోరు తెరచి మాట్లాడ లేకపోయాడు. మనసులో సిగ్గు! దీని కంతటికీ నీవే కారణం అని ఆమె అంటుందేమోనని భయం వేస్తోంది.

లలిత నిర్లిప్తత వెలాపోగొట్టాలో సత్యంకి అర్థంకాలేదు. శంకరయ్య కోడలితో మాట్లాడా లంటేనే భయపడుతున్నాడు. లలిత తల్లితండ్రి తీసుకుని వెళతామని వచ్చారు. కాని లలిత వెళ్లనంది.

'పోనీ నువ్వే యే ఊరయినా త్రిప్పరాదుట్రా' శంకరయ్య కొడుకుతో అన్నాడు.

"రాదునాన్నా అంతకంతకు మరీ నీరసించి పోతోంది. ఏం చేయడానికీ తోచటంలేదు." సత్యం బాధగా అన్నాడు.

"పాపం! పిచ్చిపిల్ల! హృదయానికి తగిలిన దెబ్బ తట్టుకోలేకపోయింది" శంకరయ్య నోటమ్మట అప్రయత్నంగా వచ్చాయి మాటలు.

ఒకనెల రోజులు గడచిపోయాయి. ఆ రోజు యెక్కడికో వెళ్ళి తిరిగివచ్చిన శంకరయ్య యింట్లో నుండి వినపడుతున్న మాటలు విని తన చెవులను తానే నమ్మలేకపోయాడు.

సందేహంగా వంటయింటి గుమ్మంలో అడుగ పెట్టి నిలచిపోయాడు.

"బంగారుతల్లివి కాదూ. ఈ ఒక్కముద్ద తినమ్మా. నా మాట విను." లలిత ఒడిలో శశి!

"వూహూ" శశి తల అడ్డంగా వూపింది.

"నీకు మంచి బొమ్మలు కొనిపెడతాను సరేనా. యీ ఒక్కముద్ద అంతే అయిపోయింది"

శశి కిలకిలలాడుతూ నోరు తెరచింది.

లలిత, శశికి గోరుముద్దలు తినిపిస్తోంది. ఆమె చెంపల మీదుగా కన్నీరు జాలువారుతోంది.

అదాటున మామగారిని చూసి కళ్ళప్పగించి చూస్తూ ఉండిపోయింది లలిత. మరుక్షణంలో శశిని ఒడిలోనుంచి దింపి గబగబా దొడ్లోకి వెళ్ళి పోయింది.

శంకరయ్య పైపంచతో కళ్ళొత్తుకుంటూఅక్కడి నుంచి వెళ్ళిపోయాడు. మనసు ఆనందంతో తేలికయి పోయింది. యిక తన జీవితంలో సాధించవలసింది యేమీ లేదనిపించింది భగవంతుడు కృపామయుడు లలిత మనసులో కరడు కట్టుకుపోయిన మాతృప్రేమ శశి మీదకు ప్రవహించింది. యింక శశి భవిష్యత్తు గురించి తను ఆలోచించ నక్కరలేదు.

శంకరయ్య మనస్ఫూర్తిగా భగవంతుడికి నమ స్కారం చేసాడు.

క్రమంగా లలిత మామూలు మనిషి అయింది. మునుపటి విచారం, దైన్యం నశించాయి. కనులలో నూతన వికాసం, సంతోషం పొంగిపోతున్నాయి కానీ శంకరయ్యకి క్రొత్తసమస్య మొలకెత్తింది. లలిత ప్రవర్తన జాగ్రత్తగా పరిశీలించాడు తను యింట్లో ఉన్నంత సేపూ శశిని దగ్గరకు చేరనీయటంలేదామె.

పూర్వంలాగే శశిని తిడుతోంది. కాని చాటుగా శశి మీద అమృత సదృశమయిన ప్రేమ కురిపిస్తోంది. శంకరయ్య కేమీ అర్థంకాలేదు. ఆమె యిప్పుడు కూడా శశి మీద కోపం కనబరుస్తోంది కానీ అంతా కృత్రిమమయినదనీ, సృష్టించుకున్నదనీ బయటపడి పోతోంది. ఈ విభిన్నప్రవర్తనలకి కారణం ఏమిటి? తనను చూసేటప్పటికి ఆమె మారిపోతుంది ఏదో తప్పు చేసిన దానిలా శశిని విడిచిపెట్టి వెళ్ళిపోతుంది. ఆనందం నాట్యం చేసే ముఖంలో కోపం చోటు చేసు కుంటోంది

రాత్రి లలిత భర్తతో అంటోంది

"శశిని అదేదో స్కూలు మూగవాళ్ళకి ఆటా పాటా అదీ నేర్పుతారట అందులో కొన్నిరోజులు ఉంచితే"

"ఆదేమిటి! అయినా పిల్ల దూరమయిపోదూ. అయినా అటువంటి వాటికి చాలా డబ్బు తీసుకుం టారు."

"పర్వాలేదు. యీ వూళ్ళోనేగా. నేను రోజూ మధ్యాహ్నం వెళ్ళి చూసి వస్తూ ఉంటాను. డబ్బు దేముంది? పిల్లకి కాస్త జ్ఞానం వస్తే అంతే చాలు"

కోడలి కంఠంలో యెంత ప్రేమ! ఆమె యెంతగా ద్వేషించగలదో. అంతగానూ ప్రేమించగలదు. శంకరయ్యకి ఆ నిముషంలో కోడలి మనసు అర్థమయిపోయింది.

కోడలు తన మనసులో వచ్చిన మార్పు తనకి తెలిసిపోతుందేమో నని సిగ్గుపడుతోంది. ఆ కారణం గానే ఆమె ప్రవర్తన అలాగ మారిపోయింది. శంక రయ్య నవ్వుకున్నాడు.

తను ఆమె ప్రేమకు అడ్డు వస్తున్నాడు. తన ఎదురుగా ఆమె ప్రవర్తన విచిత్రంగా మారి పోతుంది. అదంతా తన మనసులోని ప్రేమ తెలియ కూడదనే తాపత్రయం! సిగ్గు!

శంకరయ్య ఆలోచనలకి ఒకరూపం వచ్చేసింది.

తెల్లవారేసరికి సత్యం తండ్రి మంచంమీద ఒక చిన్న ఉత్తరం మాత్రం చూడగలిగాడు.

"నాన్న సత్యం!

నీకు చెప్పకుండా వెళ్తున్నందుకు నాకు బాధగానే ఉంది. నీకు తెలుస్తే నన్ను యిల్లు కదలనియ్యవు. నేను తీర్థయాత్రలకి వెళ్తున్నాను. దేశంఅంతా చూడాలని అనిపించింది భూమి నస్తూళ్ళతాలూకు డబ్బు నా దగ్గరే వుంది. తీసుకుని వెళ్తున్నాను. కంగారు పడకు ఇంకా అవసరమయితే నీకు వ్రాస్తాను. ఈ వయసులో నాకు మనశ్శాంతి కలిగించుకోనేం దుకు యింతకుమించి అవకాశంలేదు. నేను యీపని యేనాడో చేసి ఉండవలసింది కాని శశి భవిష్యత్తు ఆలోచించి ఉండిపోయాను. కాని యీనాడు నాకు ఆ బెంగ తీరిపోయింది ఉత్తరాలు వ్రాస్తూఉంటాను. కంగారు పడకు. కోడలికి నా ఆశీస్సులు. శశికి నా ముద్దులు.

ప్రేమతో నీ తండ్రి,
శంకరయ్య.

సత్యం కేమీ అర్థంకాలేదు.

లలితకి యేదో అర్థమయినట్లే అనిపించింది కానీ యేమీ మాట్లాడలేకపోయింది.


పుష్పం వంటి తాజాగా
సువాసనగా...
for natural freshness
Himalaya
Bouquet
Talcum Powder
వుండుటకు హిమాలయా బుకే
టాల్కమ్
పుష్ప పరిమళం, గంటల కొలదీ, అలాగే మీరు వుండగోరుదురు. సహజం! కాబట్టి? మీకు అత్యుత్తమ టాల్కమ్ పౌడర్ కావలెను. పట్టు వంటి మృదువైనది, మరి ఎన్నుకొనుటకు 5 ఆకర్షణీయమైన సువాసనలలో వున్నది. ప్రతిదీ మనోహరమైన రంగుల డబ్బీలో గలదు. కాబట్టి? హిమాలయా బుకే టాల్కమ్ అడగండి. సహజమే!
5 వివిధ సువాసనలలోగల టాల్కమ్ ఇది ఒక్కటే
...ప్రతిదీ వేర్వేరు ప్రత్యేక డబ్బీలో గలదు
హిందుస్తాన్ లీవర్ లిమిటెడ్ వారి శ్రేష్ఠమైన ఉత్పత్తి

సినిమా

వసంతసేన

విక్రమ్ ప్రొడక్షన్స్‌వారు రంగులలో నిర్మిస్తున్న 'వసంతసేన' చిత్రం 8 రీళ్లు పూర్తిఅయినది ఈ నెలలో 10 రోజులు ఔట్‌డోర్‌లో చిత్రీకరణ జరపటానికి బయలుదేరనున్నారు.

ఈ చిత్రంలో అక్కినేని నాగేశ్వరరావు, ఎస్. వి. రంగారావు, సత్యనారాయణ, బాలకృష్ణ, రేలంగి, పద్మిని, అంజలీదేవి, కృష్ణకుమారి, సబితా దేవి, గిరిజ మొదలగు వారు నటిస్తున్నారు

రచన : శ్రీ సదాశివబ్రహ్మం. పాటలు దాశరథి, కొసరాజు సంగీతం శ్రీ ఎస్ రాజేశ్వరరావు. కళాదర్శకుడు శ్రీ మజీంద్ర రామ్. దుస్తులు వాలి నిర్మాత—దర్శకుడు శ్రీ బి. ఎస్. రంగా ఈ చిత్రాన్ని జనవరిలో విడుదల చేయాలని అనుకుంటు న్నారు.

ఆస్తిపరులు

జగపతివారు నిర్మిస్తున్న 'ఆస్తిపరులు ఇంతవరకూ పన్నెండు రీళ్లు పూర్తయింది. ఈ చిత్రంలో మొత్తం ఎనిమిది పాటలున్నాయి. నీలగిరి, ఊటీలలో ఔట్ డోర్ చిత్రీకరణ జరిపారు

ఈ చిత్రానికి మాటలు: ఆచార్య ఆత్రేయ. పాటలు : శ్రీ కొసరాజు, ఆచార్య ఆత్రేయ, సంగీతం: శ్రీ కె వి. మహాదేవన్. కెమేరా: శ్రీ సి. నాగేశ్వరరావు. కళ శ్రీ జి వి. సుబ్బారావు నృత్యదర్శకత్వం శ్రీ హీరాలాల్. కూర్పు : సంజీవి. దర్శకత్వం : వి. మధుసూదనరావు. నిర్మాత- శ్రీ రాజేంద్రప్రసాద్ వాణీఫిలింస్ ద్వారా ఈ చిత్రం ఆంధ్రదేశంలో విడుదలవుతుంది.

కన్నెమనసులు

బాబూమూవీస్‌వారు నిర్మిస్తున్న నూతన చిత్రం కన్నెమనసులు ఈనెలాఖరుకు పూర్తవుతుంది. ఊటీ, మైసూర్,



'భక్తపోతన'లో కె ఆర్. విజయ

హార్స్లీలలో ఔట్‌డోర్ షూటింగ్ జరిపారు.

ఈ చిత్రంలో రామ్మోహన్, కృష్ణ, కె వి చలం, వెంకటేశ్వరరావు, చలపతి రావు, సి హెచ్ కృష్ణమూర్తి, సారథి, సంధ్య, సుకన్య, పుష్పకుమారి, జూనియర్ భానుమతి మొదలగువారు నటిస్తున్నారు.

కథ శ్రీ ముళ్లపూడి వెంకట రమణ మాటలు: శ్రీ ఎస్ ఆర్ నంది, పాటలు, ఆచార్యఆత్రేయ, ఆరుద్ర, దాశరథి, కొసరాజు, సంగీతం శ్రీ కె వి మహాదేవన్ సమకూర్చారు ఛాయాగ్రహణం శ్రీ పి. ఎల్. రాయ్ నిర్వహించారు కళ తోట కూర్పు శ్రీ టి. కృష్ణ దర్శకుడు శ్రీ అదుర్తి సుబ్బారావు, నిర్మాత సి సుందరం. శ్రీ ఫిలింస్ వారిద్వారా ఈచిత్రం ఆంధ్రలో విడుదలవుతుంది.

భక్తపోతన

భారత్ ఫిలింస్ వారు నిర్మిస్తున్న పౌరాణిక చిత్రం 'భక్తపోతన' పూర్తి కావచ్చింది. ఈ చిత్రంలో పోతనగా గుమ్మడి, శ్రీనాథుడుగా ఎస్ వి రంగారావు, నటిస్తున్నారు అంజలీదేవి, పద్మిని వాసంతి, బేబీరోహిణి మొదలగు వారు ప్రధాన భూమికలలో ఉన్నారు.

ఈచిత్రానికి రచన శ్రీ సముద్రాల రాఘవాచారి, శ్రీ దాసం గోపాలకృష్ణ చేశారు. సంగీతం శ్రీఎస్ రాజేశ్వరరావు. దర్శకత్వం శ్రీ రామినీడు, నిర్మాత శ్రీ టి. విశ్వేశ్వరరావు

ఇందిరారమణా పిక్చర్స్ వారి తొలి జానపదచిత్రం

ఇందిరారమణ పిక్చర్స్‌వారు తొలిసారిగా జానపదచిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రంలో ముఖ్యభూమికలలో గుమ్మడి, శోభన్‌బాబు రామకృష్ణ, రమణారెడ్డి, ముక్కామల, సత్యనారాయణ, జి వరలక్ష్మి, రాజశ్రీ,రత్న, వాణిశ్రీ మొదలగువారు ఉన్నారు

మాటలు శ్రీ జి కె మూర్తి, పాటలు: శ్రీ సి నారాయణరెడ్డి, శ్రీ జి.కె మూర్తి. సంగీతం. శ్రీ కోదండపాణి, ఛాయాగ్రహణం: శ్రీ కన్నప్ప, నృత్యం ఎ. కె. చోప్రా. కళ: శ్రీ నాగరాజన్, దర్శకత్వం , —కూర్పు: జి. విశ్వనాథం. నిర్మాత. శ్రీ టి. శ్రీ. సుబ్బన్న.

రహస్యం

లలితా శివజ్యోతి ఫిలింస్‌వారు ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న జానపదచిత్రం పదిహేను రీళ్లు చిత్రీకరణ జరిగింది. లక్షల వ్యయంతో భారీ ఎత్తున ఈ చిత్ర నిర్మాణం జరుగుతున్నది

నృత్య సాంప్రదాయంలో పదిహేను నిమిషాలపాటు ప్రదర్శింపబడే భాగవతం ఈచిత్రంలోని ప్రత్యేక ఆకర్షణ

ఈచిత్రంలో అక్కినేని నాగేశ్వరరావు, పద్మశ్రీ నాగయ్య, ఎస్. వి. రంగారావు, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, కాంతారావు, సరోజాదేవి, కృష్ణకుమారి, జి. వరలక్ష్మి, సూర్యకాంతం మొదలగు వారు నటిస్తున్నారు.

కథ,మాటలు—సదాశివబ్రహ్మం; పాటలు: కే. శి. మల్లాది రామకృష్ణ శాస్త్రి, శ్రీ పి

రాయణరెడ్డి. ఛాయాగ్రహణం శ్రీ పి. ఎల్. రాయ్, సంగీతం శ్రీ ఘంటసాల. కళ: శ్రీ టి. వి. యస్. శర్మ. దర్శకత్వం: శ్రీ వేదాంతం రాఘవయ్య, నిర్మాత శ్రీ శంకరరెడ్డి.

నవయుగచిత్ర

నవయుగచిత్ర అనే నూతన చిత్రనిర్మాణ సంస వారు ఒక చక్కనికథను ఆధారంగా తీసుకుని ఆంధ్ర ప్రదేశ్‌లోని ప్రకృతి సౌందర్యసీమల్లో చిత్రీకరణ జరపటానికి సన్నాహాలు జరుపుతున్నారు

ఈసంస్థ మరో నవ నాయికా నాయకులను తెలుగు తెరకు పరిచయం చేయబోతున్నది. యమున, యం. వి. నారాయణరావు, పేరుమాళ్ళు, సి. హెచ్. కృష్ణమూర్తి ప్రధాన పాత్రలలో ఉన్నారు.

ఈ చిత్రానికి కథ మండవ,మాటలు: రాశి పాటలు: శ్రీరంగా, మైత్రిశ్రీ. సంగీతం: రాజారావ్, ఛాయాగ్రహణం: బి. సంజవ్. స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: రాజాశివానంద్, నిర్మాత: జి వెంకటేశ్వరరావు.

అంబికా ఫిలింస్

అంబికా ఫిలింస్ వారి ప్రొడక్షన్ నెంబర్ 2 యిప్పటి వరకూ 3 రీళ్ళు పూర్తి అయింది. జూన్ నాలుగవ తేదీనుంచి ఆరవ తేదీవరకూ జరిపిన షెడ్యూలులో గీతాంజలి, సూర్యకాంతం, కొత్త నటుడు శ్రీధర్ పనిచేశారు. తరువాతి షెడ్యూల్ జూన్ 20వతేదీనుంచి ప్రారంభిస్తారు. దానిలో కాంతారావు, జగయ్య, ధూళిపాళ ఉంటారు.

ఇంకా ఈచిత్రంలో కృష్ణకుమారి, వాణిశ్రీ, పవిత్రాదేవి, సత్యనారాయణ, రేలంగి (గెస్ట్)ఉన్నారు. ఈచిత్రానికి మాటలు: రాజశ్రీ, కళ: శ్రీ వెంకటేశ్వరరావు, నృత్యం: శ్రీయుతులు రాజా, జయరాం, ఛాయాగ్రహణం: శ్రీమాధూర్, సంగీతం: ఎస్. హనుమంతరావు, నిర్మాత, దర్శకుడు: పి. ఆర్. కౌండిన్య.

మర్యాద రామన్న

హాస్యనటుడు శ్రీ పద్మనాభం రేఖా మురళీ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ బేనర్‌మీద యీసారి "మర్యాద రామన్న" అనే హాస్యజానపద చిత్రాన్ని నిర్మించ నున్నట్లు తెలియజేశారు. కథ, సంభాషణలు:పి టూరి రూపొందించారు. నటీనటుల ఎన్నిక పూర్తిచేసుకొని ఆగస్టునుంచి సెట్సు మీదకు వెళ్ళనున్నారు.

రూపాయి విలువ—చిత్ర పరిశ్రమ

ఫిలింపరిశ్రమపై రూపాయి విలువ తగ్గింపు చూపిన ప్రభావాన్ని గురించి ఫిలిం ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు శ్రీ ఎ. ఎల్. శ్రీనివాసన్ యిటీవల ఒక పత్రికా గోష్ఠిలో వివరించారు.

సౌత్‌ఇండియన్ ఫిలించేంబర్స్ ఆఫ్‌కామర్స్‌లో జరిగిన ఈపత్రికావిలేఖరుల గోష్ఠిలో వారిట్లా అన్నారు: రూపాయి విలువ తగ్గటం మూలంగా కొన్ని ప్రాంతీయ సంస్థలకు పెద్దదెబ్బతగిలిమూసి వేయాల్సినటువంటి పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వం ఏదో ఒకమార్గం ఆలోచిస్తేగాని చలనచిత్ర పరిశ్రమ ఈదెబ్బనుంచి కోలుకో లేదని ఆయన అన్నారు. దీన్నుంచి పరిశ్రమ తట్టుకోడానికి పన్నులను కొంత తగ్గిస్తే ఉపయోగం ఉంటుందని చెప్పారు. చలనచిత్రపరిశ్రమ నటన, సాంకేతిక విజ్ఞానం తప్ప తతిమ్మావన్నీ విదేశాలనుంచి దిగుమతి చేసుకోడం జరుగుతుందని, అలాంటిఈసమయంలో రూపాయి విలువ తగ్గింపు దిగుమతుల ఖర్చును 60 శతం ఎక్కువ చేసిందని ఆయన అన్నారు. బ్లాక్ అండ్‌వైట్ ఫిలిం 80,000నుంచి 90,000 రూపాయలకు పెరిగిందని, కలర్ ఫిలిం 3లక్షల రూపాయలనుంచి 5 లక్షల రూపాయలకు పెరిగిందని ఆయన చెప్పారు. ప్రస్తుతం నిర్మాణంలో వున్న 60 రంగుల చిత్రాలకు 15 కోట్లు అంచనా, కాని ఇప్పుడది మరో మూడుకోట్ల రూపాయలకు పెరిగింది. పన్నుల భారాన్ని కొంతతగ్గించి సర్ ఛార్జిని, ఎంటర్‌టైన్‌మెంట్ లెవీని ఫిలిం ఎంక్వయిరీ కమిటీ సూచించిన విధంగా తీసివేయాలని శ్రీ ఎ ఎల్ శ్రీనివాసన్ ప్రభుత్వాన్ని కోరారు ఎక్సైజ్ డ్యూటీని తీసివేయటం, పన్నులను తగ్గించడం మొదలైనవి ప్రభుత్వం చేయకపోతే చాలా సంస్థలు మూతపడాల్సి వస్తుందని ఫెడరేషన్ కేంద్రప్రభుత్వానికి సూచించింది. ప్రభుత్వానికి ఏటా 70 కోట్లరూపాయల ధనం పన్నుల రూపేణా ఫిలిం పరిశ్రమ చెల్లిస్తున్నదని కూడా ఆయన అన్నారు


—మాధవ్



శివాన్ ఫిలిమ్స్‌వారి "ప్రేమకానుక"లో దేవిక.



'చిలకా—గోరింకా'లో వాసంతి.



Edited Printed and Published by S. Radhakrishna at the AndhraPatrika Press, 6&7 Thambu chetty Street Madras-1. Phones Editorial, 21747. Other depts; 29766. Chief Editor: S Sambhu Prasad.